THE ANDHRA PATRIKA_MADRAS.

6 పేజీలు వెల 1 అణా హాలీ 0-12

బందరు పురపాలకసంఘం రోడ్ల అభివృద్ధికి శ్రద్ధ చూపాలని కలెక్టర్ సలహా
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

అనంతపురం పట్టణ మున్సిపల్ కౌన్సిలు బడ్జెట్‌లో లక్షన్నర రూపాయల మిగులు
—6 వ పేజీ

Regd. No. M 1118 సంపుటం 39 సంచిక 302 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO. బుధవారము 4-2-1953

హైదరాబాద్ సంస్థాన మంత్రివర్గ సభ్యులందరి రాజీనామా

అవసరమైన మార్పులు చేయడానికి పార్టీకి అధికారం: ముఖ్యమంత్రి ప్రకటన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైదరాబాద్, ఫిబ్రవరి 3 హైదరాబాదు మంత్రివర్గం, ఇటీవలి ఒక సమావేశంలో, మంత్రులంతా రాజీనామాలిచ్చి, ఆ రాజీనామా లేఖలను శాసనసభ కాంగ్రెస్ పార్టీకి అందచేయాలని ఏకగ్రీవంగా నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు నేడు పత్రికా విలేఖరులకు తెలియచేశారు

తదనుసారం తోటిమంత్రులు వారివారి రాజీనామాలను తమకు అందచేశారనీ, తాము వాటినీ తమ్మ రాజీనామాను కూడా పార్టీకి అంద చేస్తామనీ వారు చెప్పారు

గత రాత్రి జరిగిన మంత్రివర్గ సమావేశంలో 7 గురు మంత్రులు తమ పదవులకు రాజీనామాలను ముఖ్యమంత్రికి అందచేశారు అంతకుముందుగా 5 గురు రాజీనామా ఇవ్వడం జరిగింది

రామకృష్ణారావుగారి ప్రకటన

ఈవిషయమై అధికారపూర్వకంగా జరిగినవొలి ప్రకటన ఇదే ఈ మంత్రివర్గంవల్ల సంవత్సరం అయింది ఈ సంవత్సరంలో ఇది చేసిన పనిని పర్యాలోచించి, అవసరమైతే మంత్రివర్గంలో మార్పులు చేయటానికి పార్టీకి స్వేచ్ఛావకాశం ఇచ్చేందుకు గాను ఇట్లా రాజీనామా ఇవ్వడానికి మంత్రివర్గం ఏకగ్రీవంగా నిశ్చయించింది అని ఆయన అన్నారు.

గృహ విషయమే

మంత్రివర్గ ప్రతిపత్తిగల అనేది ఏమీ లేదనీ, తాము అధికారంలో నేవున్నామనీ, ఇది కేవలం తమకూ తమ పార్టీకి సంబంధించిన గృహ విషయమనీ అన్నారు ఇక్కడ జరుగుతున్నదంతా ఎప్పటికప్పుడు ప్రధాన మంత్రికి తెలియచేస్తునే వున్నామన్నారు

శాసనసభ గత సమావేశానంతరం పార్టీలోని లోటుపాట్లు పరిశీలించి, కట్టు దిట్టమైనవిధానాలకు మార్పులు చేసేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించారు వారు తమని వేదికను సమర్పించారు. పార్టీ యిప్పుడు గత సంవత్సరంలో జరిగినపనిని మదింపు చేసుకొని, లాభనష్టాలు చేరీజా చేసుకొని పార్టీనీ, మంత్రివర్గాన్ని, పరిమాలనను పటిష్టం చేసేందుకు బలమైన నిర్ణయాలు చేయవలసివస్తిరుణం వచ్చిందని మంత్రివర్గ సభ్యులంతా ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ వ్యవహారంలో మంత్రివర్గం పూర్తిగా మారిపోవచ్చు ఆ పని తేలిగ్గా జరగేందుకు వీలు కలిగించడ్డా వి శ్రీ మంత్రులంతా రాజీనామా లివ్వడానికీ వాటి నన్నిటినీ పార్టీతో పాటు పార్టీకి నేను అందచేయడానికీ నిర్ణయించుకొన్నాము. భూసంస్కరణల బిల్లు విషయంలో మాలోమాటు భేదాభిప్రాయాలున్నాయన్నమాట నిజం కాదు దానిని మంత్రివర్గం ఆమోదించింది నేడుదయమే దానిని పార్టీ ముందు పెట్టాము రామానందతీర్థకీ కూడా ఇదే విధేదాలులేవు ముఖ్యమైన అన్ని విషయాల గురించి నేను ఆయనతో సంప్రతిస్తూనే వున్నాను అని రామకృష్ణారావుగారన్నారు

ఈ రాజీనామాల పరిస్థితి ఏర్పడడానికి పెక్కు కారణాలు కలవంటున్నారు. అందులో ముఖ్యమైనవి మంత్రివర్గ వ్యవహార నిర్వహణాధోరణి పరిశీలన నిమిత్తం పార్టీ ఏర్పాటుచేసిన సంఘం కొందరు మంత్రులకు సంబంధించిన శాఖలపై చేసిన విమర్శలూ, వివిధశాఖల పంపకంలో మంత్రుల అసంతృప్తీ, మంత్రులసంఖ్య తగ్గించాలనే ఆలోచనలు

(2 వ పేజీ చూడుడు)

యుద్ధనిషేధ ప్రతిపాదన

నజీముద్దీన్ నిరాకరణ

కరాచీ ఫిబ్రవరి 2: యుద్ధబహిష్కరణ ప్రకటనలో పండిత నెహ్రూతోటాటు సంతకం చేయడానికి నిరాకరించినట్లు నేడు పాకిస్థాన్ ప్రధాని ఖ్వాజా నజీముద్దీన్ ప్రకటించాడు భారతప్రధాని యుద్ధబహిష్కరణ విషయమై పూర్వం చేసిన సూచననే మళ్లీ చేశాడు కాని నేను దాన్ని అంగీకరించడానికి పోయాను ఇట్టి ప్రకటనవల్ల ప్రయోజనమేమీలేదు అని నజీముద్దీన్ అన్నారు

భారతదేశం పాకిస్థానుకు కాల్వనీటి సప్లయి ఆపే ప్రమాదం ప్రస్తుతం లేదని ప్రధాని అన్నారు



5-న ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి వాంచూ తిరుగు ప్రయాణం

మద్రాసు ఫిబ్రవరి 3 న్యాయమూర్తి కైలాసనాథ్ వాంచూగారు ఫిబ్రవరి 5 వ తేదీ ఉదయం గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి ఢిల్లీ వెళ్ళగలరని శ్రీ యస్ వెంకటేశ్వరన్‌గారు పత్రికా ప్రతినిధులతో అన్నారు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన విచారణ సందర్భంగా మొదటనే అవసరమైన సమాచారాన్నంతా వాంచూగారికి సమర్పించామని తిరిగి వారు యేమీ కోరలేదనిగూడ వారు చెప్పారు

నిరుద్యోగ నివారణ

గ్రామపరిశ్రమల ప్రాధాన్యతపై అగ్రనాయకుల వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: ఖాదీ, గ్రామ పరిశ్రమల అభివృద్ధి అన్నది కేవలం నిరుద్యోగ సమస్యా నివారణకే కాక జాతి మొత్తం అభివృద్ధికి కూడా ఎంతో అవసరమయినందువల్ల దానికి అత్యంతప్రాధాన్యతఉన్నదని ప్రధాన మంత్రి నెహ్రూ నేడిక్కడ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు తొలి సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు సమావేశానికి వి ఎన్ మెహతా అధ్యక్షత వహించారు

"ఖాదీ పరిశ్రమలను ఎంత అభివృద్ధి చేసినప్పటికీ, ఇండియాలాంటి దేశంలో గ్రామ పరిశ్రమల వ్యాప్తికి ఎంతో అవకాశం ఉన్నది ప్రతి పౌరుడూ జాతీయ నిర్మాణ కార్యక్రమంలో భాగం తీసుకోలేకపోతే శ్రేయోరాజ్యత అన్నది అర్థంలేకుండా పోతుంది ఈనాడు నిరుద్యోగం చాలా పెద్ద సమస్యగా ఉన్నది దానిని నివారించటంలో గ్రామ పరిశ్రమల చాలా ఉపయోగిస్తవి ఈ ఖాదీఅవసరంలో భారీ పరిశ్రమలకూ, గ్రామ పరిశ్రమలకూ తేగాబా ఉండదు దేశంలో ఖాదీ పరిశ్రమనూ, గ్రామ పరిశ్రమలనూ అభివృద్ధి చేయటంలో బోర్డుకు ప్రభుత్వం పూర్తిగా తోడ్పడుతుంది" అని ఆయన హామీ యిచ్చారు

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రత్యేక సందేశాన్ని పంపుతూ ఎన్నో వందల సంవత్సరాలనుంచీ దేశంలోని ధనప్రవాహాన్ని తీసుకుని వచ్చివని చేతివడుకు, చేనేత పరిశ్రమలేనీ, గ్రామాల పట్టణాల ప్రజల హృదయాలను ఒకటిగా కట్టివేసి, స్వాతంత్ర్యోద్యమంలో ఉత్సాహం కలిగించినవి ఖద్దరేనని అన్నారు ఆర్థిక, రాజకీయ బలాలు కేంద్రీకరించ బడినప్పుడే ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని విశ్వసించిన గాంధీజీ ఖాదీని ప్రజాస్వామ్య చిహ్నంగా పరిగణించారని ఆయన ఉదహరించారు

కేంద్ర వాణిజ్య, పరిశ్రమలమంత్రి టి టి కృష్ణమాచారిగారు మాట్లాడుతూ గ్రామపరిశ్రమలను సాంఘిక పునరుజ్జీవనానికి ఉపయోగించాలని ప్రభుత్వం తలపెట్టిందనీ దారిద్ర్యం మహాదారుణంగా ఉన్న ఈ దేశంలో ప్రజల బాధలను ఏకాస్త తగ్గించగల పాధనలనే కనిపించినా విడిచిపెట్టకూడదనీ ఆయన అన్నారు.

దక్షిణ కొరియాకు బొగ్గు ఎగుమతి

సింగరేణి బొగ్గుగని కార్మికుల నిరసన

హైదరాబాదు, ఫిబ్రవరి 3 దక్షిణ కొరియాకు భారతదేశం నుంచి బొగ్గును ఎగుమతి చేయడాన్ని నిరసిస్తూ సింగరేణి బొగ్గు గని కార్మికుల సంఘంవారు మొన్న సమావేశమై తీర్మానించారు. వెంటనే ఎగుమతిని ఆపివేయవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

అంతర్జాతీయ వ్యాపార సుంకాల కమిటీ

జెనీవా, ఫిబ్రవరి 3 అంతర్జాతీయ వ్యాపార వాణిజ్యసుంకాల సంఘం ఈ వేళ యిక్కడ సమావేశమైంది. ఈ సంస్థలో జపానుకు ప్రవేశంయిస్తే, జపాన్‌మీద ప్రత్యేకమైన వాణిజ్య నిర్బంధాలు విధించి మరీ ఇవ్వాలని బ్రిటన్ పట్టుపడుతోంది, కాని అమెరికాపైఖరి యిందుకు పూర్తిగా భిన్నంగావుంది జపానుమీద అవసరమైన నిర్బంధాలేవీ విధించకుండా పాధ్యమైనంతవరకు త్వరలో దానికి సంస్థలో ప్రవేశం కల్పించాలనే అమెరికా కోరుతున్నది

ఆయా దేశాల ప్రతినిధుల ప్రారంభోపన్యాసాల అయినతర్వాత, పాకిస్థాన్‌మీద ఇండియా తెచ్చిన ఫిర్యాదునుగూర్చి కమిటీ విచారణ జరుపుతుంది

కాశ్మీర్ ఆర్థిక సమస్యలు

ప్రధాన న్యాయమూర్తి అధ్యయన పరిశీలన

జమ్మూ ఫిబ్రవరి 2: కాశ్మీరు ఆర్థిక సమస్యల విచారణకు కాశ్మీరు ప్రభుత్వం సంస్థాన ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతను ఒక సంఘాన్ని నియమించింది. సంస్థానమునందలి 'కాండీ' ప్రాంతంలో భూసంస్కరణలు యెలా పనిచేస్తున్నవి? మాజీ పైనికుల పునరుద్ధరణకు యెట్టి చర్యలు తీసుకోవాలి? దరల నియంత్రణ ఇతర నియంత్రణలు యెలా పనిచేస్తున్నవి? కరణాగతుల పునరుద్ధరణ యెలా సాగుతున్నది అనే విషయాలగూర్చి విచారించి సంఘంవారు రెండు నెలల్లో నివేదిక సంపూర్తాడు ఈ సంఘము జమ్మూ సమస్యలకు యెక్కువ ప్రాముఖ్యం యిస్తుందని తెలుస్తున్నది

భూసంస్కరణల ననుసరించి 22 ఎకరాలకంటె యెక్కువ భూమి వుండకూడదు కాని కొండప్రాంతాల్లో వంట దాలకు బుద్ధిగా వుండడంవల్ల భూమి పరిమితి విమర్శకు బయలుదేరాయి ఈ విషయాన్ని కమిటీ విచారిస్తుంది.

సేనను పునర్నిర్మించి భారత సేనలో కలిపివేయడంవల్ల దాలా మంది కాశ్మీర్ సైనికులను పంపివేయాల్సివచ్చింది ఇందువల్ల మాజీ సైనికుల సమస్య తేర్పడింది

అమెరికా నౌకాదళాన్ని ఉపసంహరించడంవల్ల చైనా భూభాగం మీద జాతీయ చైనాలు పెద్ద ఎత్తున యుద్ధానికి దండయాత్రలు ప్రారంభిస్తాయి: తాన అమాయకవని ఆయన వ్యాఖ్యానం చేశాడు

ఫార్మోజా విషయమై ఐసెన్‌హోవర్ చేసిన నిర్ణయాన్ని గురించి సమాలోచనలు జరిపే నిమిత్తం విదేశాంగ కార్యాలయానికి రావలసిందిగా అమెరికా ప్రభుత్వం జాతీయ చైనా రాయబారి డా॥ విల్లింగ్టన్ కూ కబురు చేసింది జాతీయ చైనా అధ్యక్షుడు చాంగ్ కై షేక్ ఈ ఉదయం ఆఘమేఘాల మీద తైపేకు తిరిగివచ్చి అధ్యక్షుడు ఐసెన్ హోవర్ చేసిన ప్రకటనను గూర్చి తన సలహా దారులతో సంప్రతింపులు ప్రారంభించారు

ఐసెన్ హోవర్ నిర్ణయాన్ని బలపరుస్తూ, చాంగ్ కై షేక్ త్వరలో ఒక ప్రకటన చేయగలడని తెలుస్తున్నది

జనరల్ డాగ్లాస్ మెకార్థర్ జనరల్ అల్బర్ట్ వెడ్‌మెయర్ కొద్దిరోజులలో ఫార్మోజా వచ్చి జాతీయ చైనా సైన్యాలను పర్యవేక్షించగలరని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: 1952 సంవత్సరంలో ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీలు 35,145 మందికి ఉద్యోగాలు కూర్చాయి.

ఐసెన్‌హోవర్‌తో పసిఫిక్ సేనాని సమాలోచన

సలహాదార్లతో చాంగ్ చర్చలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 2 పసిఫిక్ ప్రాంతంలోని అమెరికా సర్వసేనాని అడ్మిరల్ ఆర్థర్ రాడ్ఫోర్డ్ ఈవేళ అధ్యక్షుడు ఐసెన్ హోవర్‌తో 30 నిమిషాలసేపు సంప్రతింపులు జరిపారు ఐసెన్‌హోవర్‌తో మీరు అమెరికా సప్తమ నౌకాదళాన్ని యికముందు ఏవిలో నియోగించాలి అనే విషయం చర్చించారా? అని ప్రశ్నించగా ఆయన దానికి సమాధానం యివ్వడానికి నిరాకరించారు

అయితే ఫార్మోజా వద్దనుంచి అమెరికా సప్తమ నౌకాదళాన్ని ఉపసంహరించడంవల్ల చైనా భూభాగం మీద జాతీయ చైనాలు పెద్ద ఎత్తున యుద్ధానికి దండయాత్రలు ప్రారంభిస్తాయి తాన అమాయకవని ఆయన వ్యాఖ్యానం చేశాడు

ఫార్మోజా విషయమై ఐసెన్ హోవర్ చేసిన నిర్ణయాన్ని గురించి సమాలోచనలు జరిపే నిమిత్తం విదేశాంగ కార్యాలయానికి రావలసిందిగా అమెరికా ప్రభుత్వం జాతీయ చైనా రాయబారి డా॥ విల్లింగ్టన్ కూ కబురు చేసింది జాతీయ చైనా అధ్యక్షుడు చాంగ్ కై షేక్ ఈ ఉదయం ఆఘమేఘాల మీద తైపేకు తిరిగివచ్చి అధ్యక్షుడు ఐసెన్ హోవర్ చేసిన ప్రకటనను గూర్చి తన సలహా దారులతో సంప్రతింపులు ప్రారంభించారు

ఐసెన్ హోవర్ నిర్ణయాన్ని బలపరుస్తూ, చాంగ్ కై షేక్ త్వరలో ఒక ప్రకటన చేయగలడని తెలుస్తున్నది

జనరల్ డాగ్లాస్ మెకార్థర్ జనరల్ అల్బర్ట్ వెడ్‌మెయర్ కొద్దిరోజులలో ఫార్మోజా వచ్చి జాతీయ చైనా సైన్యాలను పర్యవేక్షించగలరని తెలుస్తున్నది.

ఈజిప్టులో కొత్త సుప్రీం స్టేట్ కౌన్సిలు

కైరో, ఫిబ్రవరి 2 జనరల్ నజీబ్ ఒక కొత్త సుప్రీం స్టేట్ కౌన్సిల్ను ఏర్పాటు చేయడానికి నిశ్చయించాడు ఈజిప్టుకు ఒక కొత్త రాజ్యాంగం తయారయేవరకు అదనా సుమారు ఒక 3 నిర్షాటాలు, ఈ కౌన్సిలే ఒక శాసనాధికార పార్లమెంటుగా వ్యవహరిస్తుంది ఈజిప్టు మంత్రివర్గం ఈ కౌన్సిలుకు బాధ్యతపై వుంటుంది

ఈజిప్టులోని బ్రిటిష్ సమాచార శాఖోద్యోగి ఆర్థర్ కెల్లాస్‌ను స్వదేశానికి పిలిపించి వేయ వలసిందిగా ఈజిప్టు ప్రభుత్వం కోరినట్లున్న దానిపై తాను కెల్లాస్‌ను ఆక్కణ్ణుంచి తొలగించవలసిందని కోరడానికి కారణాలేమీ తెలుపవలసిందని ఈజిప్టు ప్రభుత్వానికి వ్రాసినట్లున్న బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకడు ఈవేళ ప్రకటించాడు

ఉత్తర యూరప్ కోస్తాలో ఉప్పెనవల్ల 1000 మంది మృతి

మరొక 1000 మంది కనుపించడం లేదట

హేగ్, ఫిబ్రవరి 3 ఉత్తరయూరప్ కోస్తాను నిన్న తాకిన అతి భయంకర సుడిగాలి ఉప్పెన ఫలితంగా ఇప్పటి వరకూ హాలెండులో 1000 మంది చనిపోయినట్లు అందనా వేయబడ్డది మరి వేయిమంది కనిపించటంలేదు పనుల్రాన్ని ఆపే ఆడ్డుకట్టలు దాదాపు 80 కోట్ల తెగిపోయి అంతా జలప్రళయ మయిపోయింది దాదాపు 10 లక్షలమంది దీనిబాధకు గురి అయినట్లు తెలుస్తున్నది బ్రిటిష్, ఫ్రెంచి, డచ్చి, బెల్జియందేశాలు పరస్పరం తోడ్పాటు చేసుకుంటున్నవి

ఇంగ్లండులో 160 మైళ్లపొడుగున ఈ తుపానుదెబ్బ తాకింది అందులో కల్లా ఫెస్టివది ముఖద్వారాన ఉన్న కౌన్వేదీపం మరీ దెబ్బతిన్నది అక్కడ 100 కేవాలు ఇప్పటికే కనిపించనివి దాదాపు 500 మంది పత్తా దొరకటంలేదు సముద్రతీర పట్టణాల్లో అనేకం పూర్తిగా వరదనీటిలో మునిగిపోయినవి ఇళ్లకప్పులమీద తేలిఉన్న ప్రజలను పడవల్లో రక్షించటం జరుగుతున్నది

అయితే నిన్నరాత్రినుంచీ సముద్రపుధాటి కొంత తగ్గింది

జీలాండ్ (డచ్చిరాష్ట్రం) తీరాన ఉన్న మూలెన్‌దీవంలో సముద్రపు కట్టలు ఆనకట్టలు తెగిపోయి పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించిందని మెలెన్ రేడియో నిన్న ప్రకటించింది

బొంబాయి, ఫిబ్రవరి 3: ఫార్మోజాపై అమెరికన్ బలాల కాపుదలను ఐసన్ హోవర్ తొలగించడం వచ్చువన్న అనకాశాన్ని పురస్కరించుకుని బొంబాయి స్టాక్ మార్కెట్‌లో కొనుగోలు దారులతనాళ్ళ చాలా విజృంభించారు. అన్ని రకాల షేర్లూ ముఖ్యంగా టాటా ఉక్కు కంపెనీ షేర్లు పెరిగినవి. పాకిస్థాన్‌తో నూలు పన్నాలు, పొగ్గు వ్యాపార ఒప్పందం జరగవచ్చునన్న నూతనవలన అకంపెనీల షేర్లు పెరిగినవి.

ఐసెన్ హోవర్ నిర్ణయంపట్ల ఢిల్లీవర్గాల ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 ఫార్మోజా తటస్థ ప్రతిపత్తికి వ్యస్తి చెబుతూ అమెరికా కొత్త అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటన యిక్కడి అధికార అనధికారవర్గాలలో తీవ్రమైన ఆందోళన కిల్లించింది ఈనిర్ణయంలో వున్న అవుగాములనుగూర్చి, దానివల్ల కలుగగల ఫలిత పర్యవసానాలను గూర్చి భారతప్రభుత్వ విదేశాంగశాఖవారు ప్రకృతం పరిశీలన జరుపుతున్నారు

అధ్యక్షుని యీ నిర్ణయంవల్ల యుద్ధం త్వరలో సమాప్తికచ్చే అవకాశం నిజంగా ఏమన్నా వున్నట్లయితే, అది ఎల్లాసంభవమో ఐసెన్‌హోవర్ కు తెలియాలేగాని తమకుమాత్రం అట్టిఅవకాశమేమీ కన్పించడంలేదని ఇక్కడివారు అంటున్నారు అమెరికా నిర్ణయాన్ని గూర్చి భారత ప్రభుత్వం అభిప్రాయం ఏమిటో రేపు 11 తేదిన పార్లమెంటు సంయుక్త సమావేశంలో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ చేసే ఉపన్యాసంలో వ్యక్తం కావచ్చును లేదా ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ అంతకు ముందుగానే ఈ విషయమై తమ అభిప్రాయ ప్రకటన చేయవచ్చును

అమెరికా నౌకాదళాన్ని ఫార్మోజాప్రదేశంనుంచి ఉపసంహరించటం వల్ల చెంటనేమాత్రం పరిస్థితిలో మార్పేమీరాదని యిక్కడివారు అనుకుంటున్నారు. ఎందువల్లనంటే చాంగ్ కై షేక్ జాతీయచైనా సైన్యాలకు ప్రస్తుతం

(2-వ పేజీ చూడుడు)

బ్రిటన్ ఆందోళన

ఐసెన్ హోవర్ బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదించకుండా నిర్ణయించారట

వాషింగ్టన్, ఫిబ్రవరి 3 ఫార్మోజా విషయమై ఐసెన్ హోవర్ చేసిన నిర్ణయం రాజకీయంగానూ మిలిటరీ దృష్ట్యానూకూడా విషమ ఫలితాలకు దారితీయవచ్చునని బ్రిటిష్ అధికారులు అభిప్రాయపడుతున్నట్లు తెలియవచ్చింది

అధ్యక్షుని నిర్ణయం తమకు తెలియగానే బ్రిటిష్ అధికారులు అందుకు తమ ఆందోళనను వెలిబుచ్చుతూ అమెరికా ప్రభుత్వానికి సందేశం పంపినట్లు తెలుస్తున్నది

బ్రిటిష్ ప్రభుత్వానికి ఈ నిర్ణయం కిందటి వారాంతాన తెలియచేయబడిందనీ, కాంగ్రెసులోని ఆయా పార్టీల నాయకులకు తన యీ నిర్ణయాన్ని ప్రకటించేముందు, ఐసెన్ హోవర్ బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరపివుండలేదనీ కూడా తెలుస్తున్నది

అమెరికా ఈ నిర్ణయం మూలంగా పశ్చిమరాజ్య పక్షంలోనూ ఇండియా మొదలైన ఆసియా దేశాలలోనూ అమెరికా అంటే వైముఖ్యం ఏర్పడగలదనీ ఈ నిర్ణయంవల్ల మిలిటరీదృష్ట్యా తాత్కాలికంగా కొంతలాభం కలిగినా, మొత్తంమీద చూస్తే సమయం కలిగేట్టు వుండదనీ బ్రిటిష్ ప్రభుత్వాధికారులు అమెరికన్ అధికారులకు తెలియజేశారట

"ఫార్మోజా విషయంలో అమెరికా తన విధానాన్ని మార్చుకున్నదంటే, ఆ మార్పువిషయమై అమెరికా కొరియాలోని తన మిత్రరాజ్యాలతో ముందుగా సంప్రతించి తీరాలని ఎక్కడాలేదు ఇది ముఖ్యంగా అమెరికాకు సంబంధించిన స్వంతవిషయం ఫార్మోజాను తటస్థంగా వుంచాలని 1950 లో ట్రూమన్ నిర్ణయించినప్పుడు ఆయన మిత్రరాజ్యాలతో సంప్రతించి వుండలేదు అట్లాగే ఇదీనూ," అని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మైఖేల్ మూ కైర్మాట్ ఈ వేళ వ్యాఖ్యానించాడు

పైమ్సు వ్యాఖ్యానం

లండన్, ఫిబ్రవరి 2 ఫార్మోజాను గూర్చి ఐసెన్‌హోవర్ చేసిన నిర్ణయంవల్ల మంచిజన్నా, చెడే ఎక్కువ జరిగేట్టువుందనీ, కొరియా విషయమై పాశ్చాత్య రాజ్యాలకు గల అభిప్రాయభేదాలు రాను రాను మరింత స్పష్టస్వరూపం తాలుస్తున్నాయనీ, పైమ్సు ఈవేళ వ్యాఖ్యానించింది

ఫ్రెంచి ప్రధానికి ఐసెన్‌హోవర్ ఆహ్వానం

పారిస్ ఫిబ్రవరి 2 గూర్చి మూహాంతాన వాషింగ్టన్ రావలసిందిగా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఫ్రెంచి ప్రధాని రెనేమేయర్, విదేశాంగ మంత్రి జార్జి బిడాల్ట్‌లకు ఆహ్వానం పంపాడు.

హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీనుంచి నల్గురు సభ్యుల బహిష్కరణ

సికింద్రాబాదు ఫిబ్రవరి 3: హైదరాబాదు శాసనసభ కాంగ్రెసుపార్టీ నేడు 4 గురు హరిజన సభ్యులను పార్టీనుంచి బహిష్కరించ డానికి నిశ్చయించింది

శాసనసభ గత సమావేశంలో మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదింపబడినప్పుడు ఈ నలుగురూ ప్రతిపక్షులపక్షంచేరారు వీరు కాంగ్రెస్ తరఫున ఎన్నికైనారు కనుక ఇంతిటితో తమ పదవులకు రాజీనామా నివ్వాలనికూడా పార్టీ తీర్మానించింది. వీరిపేర్లు కె వి అరి వీరస్వామి గణపతిరావువాఘ్మారే, మాధవ పాటిల్, భాగం వీరాస్వామి.

నేటి సమావేశంలో ఎక్కువసేపు కాలదారీబిలు ముసాయిదాపై చర్చ జరిగింది. గత 11 మాసాలలో కార్యకలాపాలగురించి ప్రధాన కార్యదర్శి సమర్పించిన నివేదికపై కూడా చర్చ జరిగింది

ప్రదేశకాంగ్రెస్ అధ్యక్షు, కార్యదర్శుల స్వామి రామానందతీర్థ, బశీర్ అలీమీర్జా ప్రత్యేకాహ్వానంపై సమావేశంలో పాల్గొన్నారు సమావేశం 3 లేక 4 రోజులు జరుగుతుందని తెలిసింది

నేటి సమావేశంలో మంత్రుల రాజీనామాల సంగతి చర్చకు రాలేదు రేపే ఎల్లుండో రావచ్చునని తెలిసింది

ఈ నలుగురి బహిష్కారంతో శాసనసభలో కాంగ్రెస్‌పార్టీ సంఖ్య 91 అయింది శాసనసభ మొత్తంసంఖ్య 295. ఒకస్థానానికి రేపు 24-వ ఉపఎన్నిక జరుగనున్నది.

ఢిల్లీ నుంచి

పెరుగుతున్న ఆకలి

ఢిల్లీ, ఫిబ్రవరి 3 ఆకలి పెరుగుతున్నదని ఆహార మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ ఈ వేళ పార్లమెంటులో ప్రకటించారు

ఆహార పథకం

ఆహార పథకం ఆధారంగా ఆహారధాన్యాలు పంపిణీ చేయడానికి ఆలోచిస్తున్నట్లు ఆహార మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ ఈ వేళ పార్లమెంటులో ప్రకటించారు

ఆహార ధాన్యాలు

ఆహార ధాన్యాలు ఎగుమతి చేయడానికి ఆలోచిస్తున్నట్లు ఆహార మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ ఈ వేళ పార్లమెంటులో ప్రకటించారు

ఆహార ధాన్యాలు

ఆహార ధాన్యాలు ఎగుమతి చేయడానికి ఆలోచిస్తున్నట్లు ఆహార మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ ఈ వేళ పార్లమెంటులో ప్రకటించారు

శ్రేష్ఠమైన రెడీమేడ్ దుస్తులు
సరసమైన ధరలలో!

		మంచి	సరకు			మంచి	సరకు
షర్టులు	డ	2/5	18/1	టిపాయ్ కవర్లు	డ	8/5	
బుష్ షర్టులు	డ	4/10	13/14	చేతిగుడ్డలడజన్	డ	1/12	6/4
ట్రౌజర్లు	డ	4/7	10/11	బాదర్ షర్టులు	డ	1/12	9/2
హాఫ్ పాంట్లు	డ	2/18		బాదర్ పోల్కీ పాంట్లు	డ	2/8	4/8
పైజామాలు	డ	3/8	4/5				
జాకెట్లు	డ	1/12	5/10				
అండర్ వేర్సు	డ	1/8	1/8				
బెడ్‌షీట్లు	డ	2/10	12/12				
దిండు వరలు	డ	1/8	2/5				
స్లీపింగ్ సూట్సు	డ	11/1					

అతి మన్నికమైనవి డ 6/12
దోమతెరలు (చదరపుగట్లు) డ 7/ మరియు డ 12/

మునిసిపాలిటీలు, క్లబ్బులు, హోటళ్లు, ఆసుపత్రులు, ఆఫీసులు, ఇతర సంస్థలకు అవసరమైన ఉడుపులు మూడ్డ లభించును

ఢిల్లీ క్లాత్ & జనరల్ మిల్సు కంపెనీ లిమిటెడ్
రిటెయిల్ స్టోర్సు
228 గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు 1
80, జనరల్ పాటర్సు రోడ్డు, పూంటురోడ్డు, మద్రాసు 2

గంటల పంచాంగం

పందిత పంచి మూడు బిళి పంచమి
1953 పంచి ఫిబ్రవరి 4 బుధవారం
బుధి పంచమి సా 7 57 తా 8-18
వర్జ్యం లే 5-0 ల.
బుధి కృష్ణ ఫిబ్రవరి 5 గురువారం
బుధి కృష్ణ సా 7-57 చిత్ర రా 10-34
వర్జ్యం ఉ 6-45 కు రా తె 4-35
ల 6 18 కు

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మొదటిచిన తేదీనకు
యత్రియమగు తన మనుమంతో కలిగి
కొనుటకు నవిసేయుటకు కరాయుటకు
పత్రికాధర్మపత్రకటనల కెంపి (మహోదాకటము)

పందిత పంచి మూడు బిళి పంచమి
బుధవారం

ప్రమాద భరితమైన చర్య

ఫార్మోజాకు చైనాకు మధ్యనున్న అమెరికా నౌకాదళాన్ని ఉపసంహరించటంలో అమెరికా అధ్యక్షుడు జనరల్ ఐసెన్‌హోవరు బహు ప్రమాదంతో కూడిన చర్య కుపక్రమించాడు కొరియా యుద్ధాన్ని త్వరగా ముగించిదానిమూలంగా అమెరికా కలుగుచున్న జనష్టాన్ని తొలగించి, దేశాంతరంలో ఉన్న అమెరికను యువకులు శీఘ్రకాలంలో స్వగృహాలకు తిరిగివచ్చేటట్లు చేస్తానని అధ్యక్షుడు ఎన్నికప్రచార సమయంలో ఐసెన్‌హోవరు చెప్పాడు ఇపుడు ఆయన తీసుకున్న చర్య కేవలం ఆ ఉద్దేశంతో జరిపినదికాదు కొరియా బాధాభారం అమెరికా సైనికులకు ప్రస్తుతానికి కొంత తగ్గవచ్చు కాని కొరియాయుద్ధాన్ని శీఘ్రం ముగింపుకు తెస్తుంది అనటానికి వీలు లేదు.

అమెరికా నౌకాదళాన్ని ఉపసంహరించటంవల్ల అదివరకు దిగ్బంధంలో ఉన్న చైనా ఫార్మోజాల సంఘర్షణకు మార్గాలని తెరవటమే అవుతుంది ఇన్నాళ్లు అమెరికా నౌకాదళాన్ని అక్కడ ఉంచటంవల్ల, ఇటుచైనా ఫార్మోజా మధికి దండయాత్రచేయటానికి, అటు ఫార్మోజా చైనా మధికి దండయాత్రి చేయడానికి వీలు లేకుండా ఉభయులను యుద్ధానికి దిగకుండామాచింది సిద్ధాంతరీత్యా ఉభయులమధ్య తాటస్థ్యస్థితిని ఏర్పరిచింది కొరియా యుద్ధం విస్తరించకుండా మాచింది ఇపుడు నౌకాదళాన్ని ఉపసంహరించటంవల్ల ఆ తాటస్థ్య స్థితిని ఉద్దేశ పూర్వకంగా భంగపరచటం జరుగుచున్న దేమోననే అందరి భయం "ఈ తాటస్థ్య స్థితి కమ్యూనిస్టు చైనాకు రక్షణ ఇస్తున్నది" అని ఆయన అనటమే ఈ భయానికి కారణం అనగా కమ్యూనిస్టు చైనాపైకి ఫార్మోజా నుంచి చాంగైషేక్ దండయాత్రి జరుపకుండా మాచామని ఆయన భావం అయితే కమ్యూనిస్టు చైనా ఫార్మోజామీదికి దండయాత్రి చేయకుండా మాచినట్లు అవుతుంది దీన్ని ఉతిగా తీసుకొని చాంగైషేక కమ్యూనిస్టు చైనామీదికి దండయాత్రి చేస్తేగాని, లేక వారు ఫార్మోజామీదికి దండయాత్రి చేస్తేగాని, అమెరికా చాంగైషేకుకు సహాయం చేయకుండా ఊరుకుంటుందా? అలా ఊరుకుంటే యుద్ధ విస్తరణభీతి లేదు కాని అలా ఊరుకొనే అవకాశంలేదు అదే ప్రమాద భూయిష్టమైన విషయం

కొరియా యుద్ధం ఇన్నాళ్లు సాగటానికి చైనా పరోక్షంగా పాల్గొనటమే కాబట్టి చైనా మీద ఒత్తిడి తీసుకొనిరావటానికి చాంగైషేకుచేత రెండవ రంగాన్ని తెరిపించటం ఐసెన్‌హోవరు ఉద్దేశం కావచ్చు ఈ విషయంలో చాంగైషేక్ శక్తిని ఉన్నదానికన్న ఎక్కువగా అంచనా వేసుకుంటున్నారేమో? చాంగైషేక్‌కు ఉన్న 6 లక్షల సైన్యంలోనూ 2 లక్షల సైన్యమే తగినశిక్షణ పొందినదని అందనాలు వేయబడినవి కమ్యూనిస్టు చైనాకు అనేక లక్షల సైన్యమున్నది కాబట్టి ఐసెన్‌హోవరు దూరదృష్టి రహితమైన వైఖరిని ప్రదర్శించుచున్నాడని చెప్పవచ్చును అయినా పదభ్రష్టుడైన చాంగైషేకును పురికొల్పటంవల్ల, యుద్ధ విస్తరణ భీతి అలా ఉండగా ప్రపంచ రాజ్యాల భావము ఐసెన్‌హోవరు దర్యకు సుముఖంగా ఉండదు

ఐసెన్‌హోవరు తన నిర్ణయానికి వచ్చేముందు ఇతర రాజ్యాల నెవరిని సంప్రతించలేదని విశదమవుతున్నది బ్రిటనుతో సంప్రతించలేదని వాషింగటనులోని బ్రిటిష్‌అధికారులు తెలిపినా, దర్చిల్ అమెరికా వెళ్లినపుడు, ఆయనకు చెప్పియుంటారని అనుకుంటున్నారు విదేశమంత్రి ఈడెను మర్నాడు ప్రకటన చేస్తారని చెప్పటంతప్ప వేరే ఏమి చెప్పటానికి దర్చిల్ తిరస్కరించారు ప్రథమంలో నౌకాదళం నడిపేపుడు అమెరికా ఎవరిని సంప్రతించలేదు కాబట్టి ఇపుడూ అవసరము లేదనవచ్చును కాని అప్పటి పరిస్థితులు వేరు, నేటి పరిస్థితులు వేరు కొరియాలో ఒకవిధమైన యుద్ధ ప్రతిష్టంభన ఏర్పడినది శాంతికి సంధికి తోడ్పడే ప్రయత్నాలతో ఆ ప్రతిష్టంభనను తొలగించ ప్రయత్నించాలి గాని, యుద్ధ విస్తరణకు దోవ తీసే ప్రయత్నాలవల్ల కాదు ఢిల్లీ వర్గాలు అంటున్నట్లు ఐసెన్‌హోవరు దర్య యుద్ధ విస్తరణకు దారితీయదంటేఅదే లాగా అయినే చెప్పాలి

క్షామ పరిస్థితులు • హెచ్చాడీ నివేదిక

రివెన్యూ మంత్రి ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 3: క్షామ ప్రాంతాలను సూర్పి కమిషనర్ శ్రీ వి ఎస్ హెచ్చాడీ నివేదిక అందినదని, అందులోని కొన్ని సూచనలు, ముఖ్యంగా పన్నుల వసూళ్లు వాయిదా వేయుట మొదలగునవి, అమలు జరుపబడుతున్నవని, కొన్ని ప్రాంతాలలో ఫిబ్రవరి, మార్చి నెలలవరకు వాయిదా వేయబడినదని, ఎప్పుడూ లేనివిధంగామరికొన్ని ప్రాంతాలలో ఏప్రిలువరకు వాయిదా వేయబడినవని రెవెన్యూ మంత్రి శ్రీ మాణిక్యవేలువాయకరుగారు ఈ రోజు విలేకరులతో చెప్పారు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు

మద్రాసు, ఫిబ్రవరి 3: ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన ఒక మెడికల్ రాయబారం డా॥ హామ్యూల్ జడ్ ఎజైగారి నాయకత్వమున ఫిబ్రవరి 5 వ తేదీని మద్రాసుకు రానున్నది ఈ జట్టులో 3 దేశాల ప్రతినిధులున్నారు. వారు మద్రాసులో మార్చి 4 వ తేదీవరకు ఉండి వైద్య ఆరోగ్య విద్య యోజనలను సూర్పి స్థానిక నిపుణులతో చర్చలు జరుపుతారు.

కాంగ్రెస్—కృషికర్ పార్టీ సంబంధాలు

రంగాగారి ప్రకటన

మదరాసు ఫిబ్రవరి 3 కాంగ్రెసు కృషికార్ లోక్ పార్టీలు కలిసి పోవుటకు ఏర్పాట్లు జరిగాయని వస్తున్న వార్తలు యదార్థంకాదు అయితే ఈ రెండు పార్టీలమధ్య సామరస్యసహకారాలు ఏర్పరచుకొనుటకు మంచిదని నేను సెహెహూతో మాట్లాడినప్పుడు అనుకున్నాం తదనుగుణముగ వివిధ రాష్ట్రాలలోని మాపార్టీకార్యకర్తలకు ఇరుపక్షివారుకులు సంప్రదించుకొని సామరస్య సహకారము ఏర్పరచుకొనుటకు అవకాశం కల్పించినాను ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించి సంతోషకరకు సంప్రదించుకొని సామరస్య సహకారములు సాధించుటకు ఒక అనుసంధాన సంఘమును ఏర్పాటు చేశాను అవసరమైతే ఇక వారే అందుకు కృషి చేయగలరు అని శ్రీయన్ జి రంగాగారు ఆంధ్రపత్రిక విలేకరితో చెప్పారు

మేము మాపార్టీని సుసంఘటితము చేసుకొనే యత్నంలో పున్నాం కనుక కృషికార్ పార్టీ కాంగ్రెసులో లీనమవటం అనేదిలేదు సామరస్య సహకారం పరస్పర విశ్వాసం ఇచ్చి పుచ్చుకోవటం మీద ఆధారపడి వుంటుంది ఈవిషయాలను మా అనుసంధాన సంఘంతో సంప్రదించి నిశ్చయించుకొనవచ్చును" అని కూడ శ్రీ రంగాగారు అన్నారు.

రాష్ట్రంలో చేనేతవారి స్థితి చాలా హీనంగా వుంది ఈవిషయంలో పోర్డ వారు ఏవిధముగ సహాయం చేయదలచారనగా చేనేత పోర్డువారు ఇటీవల బొంబాయి సమావేశంలో మిల్లు వస్త్రములమీద పెన్సు వలన సుమారు 4½ కోట్లు వస్తుందని అంచనా వేశారు. అందులో మదరాసు రాష్ట్రమునకు సుమారు రు 1½ కోట్లు రావచ్చును ఈ సొమ్మును చేనేత పరిశ్రమాభివృద్ధికి ఎల్లా వుపయోగించాలనే విషయం పరిశీలించారు అదిగాక చేనేతవారికిసహాయం చేయుటకు నిధిని ఏర్పాటు చేయాలని కూడ ప్రతిపాదించబడింది రాష్ట్రంలో చేనేత వస్త్ర వ్యాపారము, దినమతి వ్యాపారములు గురించిన ఏర్పాటువిషయం కూడ ఆలోచించబడిందని శ్రీ యన్ జి రంగాగారు చెప్పారు

ఆంధ్రరాష్ట్రి రాజధాని

ఆంధ్ర రాష్ట్ర రాజధానిని గురించి ప్రస్తావిస్తూ రంగాగారు ఇల్లా అన్నారు-"తిరుపతి అన్ని విధాలా ఆంధ్ర రాజధాని వుండదగిన పట్టణము నేను ఈవిషయాన్ని బాగ్లేర్లు నుండి చెప్పుతున్నాను ఒకే పట్టణములో రెండు శిరోస్థానములు వుండవు తిరుపతి కొండమీద వెంకటేశ్వరుని వాతావరణమువుంది మంచినీటి సౌకర్యములకు కూడ లోపంలేదు తిరుపతిని ముఖ్య పట్టణము చేసిన శ్రీ కాగ్ ఒడంబడిక అమలుజరిగి కడప, చిత్తూరు, నెల్లూరు జిలాలవారికి తృప్తిగ వుంటుంది కర్నూలుకు కొంచెం విసికినట్లు వున్నా అనంతపురమునకు రైల్వేలైను వుంది కొత్తగ ఏర్పాటుచేసు కొనే రాజధానిదక్షిణంలో పలువురికి తెలిసి వుండాలి ఆంధ్రలో తిరుపతికంటె ఆబాలగోపాలమునకు తెలిసిన పట్టణం మరొకటలేదు ఇది యాత్రాస్థలమైనందున గాంధీ సిద్ధాంతాల అమలుకు తగిన వాతావరణం వుంటుంది భద్రతనుబట్టి చూచినా తిరుపతి రాజధానిగ వుండుటకు తగినస్థలం అని రంగాగారు అన్నారు

డా॥ మూల్పూరి రంగయ్యగారి విజ్ఞప్తి

ఏలూరు, జనవరి 31: "నూతన ఆంధ్రరాష్ట్రం సుస్థిరంగా ఉండాలంటే, పరిపాలన సక్రమంగా జరగాలంటే ఆంధ్రదేశంలో ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకంకావాలి ప్రజాస్వామిక విరోధశక్తులను, తీవ్రంగా ప్రతిఘటించాలి ఇది జరగాలంటే, ఇదివరలో కొన్ని కారణాలవల్ల కాంగ్రెసునుండి విడిపోయిన మిత్రులందరూ తిరిగి కాంగ్రెసును పటిష్టం చేయాలి" అని రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘకార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన శ్రీ డా॥ మూల్పూరి రంగయ్యగారన్నారు

ఉదయం 8 గంటలకు జిల్లాపోలీసు మైదానంలో జిల్లాకలెక్టర్ శ్రీ పి ఎల్ స్వీక్‌గారు జాతీయపతాకాన్ని ఎగురవేశారు తర్వాత పోలీసు పరేడు జరిగింది పలువురు పురప్రముఖులు హాజరయ్యారు.

తూర్పువీధిలో, శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు పతాకాన్ని ఎగురవేశారు పురపాలక సంఘభవనం పైని పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ దామరాజు వెంకట్రావుగారు పతాకారోహణం చేశారు (స్వ వి)

మదరాసు బార్ కౌన్సిలు ఎన్నికలు

మదరాసు, ఫిబ్రవరి 3: మదరాసు బార్ కౌన్సిలు ఎన్నికలు మూడేండ్ల అనంతరం రాబోవు ఏప్రిలు నెలలో జరుగవలసి యున్నది ఆంధ్రరాష్ట్ర విధిజ్ఞశాసు జరు నున్నందున యీ ఎన్నికలు 6 నెలల వరకు వాయిదా వేయవచ్చని బార్ కౌన్సిలు హైకోర్టుకు మనవి చేసినట్లు తెలియుచున్నది.

మోటారు కార్మికులకు ప్రథమ చికిత్సలో శిక్షణ

ఏలూరులో తరగతులు ప్రారంభం

ఏలూరు ఫిబ్రవరి 1 ఏలూరు డివిజనులోని మోటారు కార్మికుల ఉపయోగార్థం యిక్కడ ఏలూరు డివిజన్ మోటారు ఎంప్లాయీస్ యూనియన్ వారిచే ఏర్పాటు చేయబడ్డ ప్రథమ చికిత్సా శిక్షణ తరగతులు ఈ సాయంకాలం గాంధీ జాతీయ విద్యాలయంలో జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్ సాతూర్ గారిచే ప్రారంభింపబడినది

పథకం జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ కె ఎస్ రావుగారధ్యక్షతన వహించారు. యూనియను అధ్యక్షులు శ్రీ బి ఫీ మేశ్వరరావుగారు అతిథులకు స్వాగతం చెప్పతూ, ఈ డివిజనులో వి మోటారుకార్మికులందరూ, ముఖ్యంగా డ్రైవర్లు, కండక్టర్లు ఈ శిక్షణ తరగతులలో చేరి అర్హతిపొందే అవకాశం పోగొటుకోరాదన్నారు శ్రీ సాతూర్ గారు, పచ్చే జాలైనాటికి ప్రథమ చికిత్స శిక్షణలో అర్హత లేనివారి లైసెన్సులు తిరిగి పొడిగింపబడవని, కొత్తవారికి అసలే లైసెన్సులు యివ్వబడవనీ, ఈ లోగా పనే అందరూ అర్హతసంపాదించుకోవాలనీఅన్నారు అధ్యక్షులు శ్రీ జె ఎస్ రావుగారు ఈ శిక్షణ పొందేవారు కేవలం సర్టిఫికట్లు సంపాదించుకుసేందుకు గాక నిజంగా ఏ ప్రమాదమైన సంభవించినపుడు, ఆ ప్రమాదానికి గురియైన ప్రయాణీకులకు సేవచేసే పద్ధతి ప్రకారి సంపాదించి, ఆ విధంగా సేవ చేయాలని అన్నారు

ఈ శిక్షణ తరగతులు నడుపుచున్న సెంట్ జాన్సు అంబ్యులెన్సు అసోసియేషన్ తరపున కోర్ ఆఫీసర్ శ్రీ జి ఎస్ రాజారావుగారు మోటారు కార్మికులలో విద్య తక్కువ అన్న విషయం గమనించి, కాను ఈ శిక్షణ పొందేవారి కందరికీ ముఖతః గా శిక్షణ యిచ్చేందుకూ ఎరికుకూడా మాభికంగా సేవ చేసేందుకూ పై అధికారవద అనుమతి తెప్పించామనీ అందువల్ల మోటారు కార్మికులందరూ నిస్సంకోచంగా ఈ శిక్షణ పొందవలెననీ అన్నారు.

మోటారు వెహికిల్స్ యిన్స్పెక్టరు శ్రీ వి శేషగిరావుగారు కూడా ఉపన్యసించారు

సుమారు 60 మంది శిక్షణ తరగతులలో చేరారు. (స్వ వి)

మలాన్‌పై విశ్వాస రాహిత్య తీర్మానం

కాకినాడ, ఫిబ్రవరి 3: దక్షిణాఫ్రికా ప్రధానిమలాన్‌మీద విశ్వాసం లేదంటూ ప్రతిపక్షనాయకులు తెచ్చిన తీర్మానాన్ని పార్లమెంటు నేడు నిరాకరించింది అనుకూలంగా 68 ప్రతికూలంగా 78 వోట్లు వచ్చినవి.

సత్యాగ్రహోద్యమ వాదులకు కొరడాదెబ్బలు మొదలైన శిక్షలను ప్రతిపాదిస్తున్న బిల్లు మొదటి పాఠాన్ని నేడు ప్రతిపాదించబడ్డది ప్రతిఘటనోద్యమానికి దెబ్బపడుతున్నట్లు అనుమానించిన ఆసియాలుంగీలను పగలగొట్టి చూసే అధికారాన్ని కూడ ఈబిల్లు అధికారులకు ఇస్తున్నది

కాకినాడ మున్సిపల్ ఆయవ్యయాల ఆడిట్

ఆక్షేపణలను ప్రభుత్వం విచారించాలని కౌన్సిల్ విజ్ఞప్తి

కాకినాడ, ఫిబ్రవరి 1 1953 జనవరి 27 వ తేదీ సి. కోటేశ్వరరావు పైరుమన్ గారి అధ్యక్షతక్రింద జరిగిన కాకినాడ పురపాలక సంఘసమావేశములో 1946-47 నుండి 1951-52 సంవత్సరములవరకు ఆడిట్ అభ్యంతరములు 184 అయిటములవరకు పెరిగి డబ్బు మొత్తము రు 67 846 9-6 వరకు అయినట్లు ఆడిటు రిపోర్టులో చూపబడిన వాంతములకు యిచ్చిన సమాధానములను గవర్నమెంటు వారు విచారించవలసిందిగా కోరుతూ తీర్మానించారు

శ్రీ కోటూరి కృష్ణారావుగారు యీ తీర్మానం ప్రతిపాదించారు శ్రీ కొడి జగన్నాథరావుగారు బలపర్చారు ఓటింగుకు పెట్టగా 17 గురు కౌన్సిలర్లు అనుకూలంగానూ, 9 మంది వ్యతిరేకంగానూ ఓటుచేశారు (స్వ వి)

బందరు పురపాలక సంఘ చర్చలు

తెలుగులోనే జరుపుటకు నిర్ణయం

బందరు ఫిబ్రవరి 1 స్థానిక పురపాలక సంఘ సమావేశము నిన్న హాయంకాలము కౌన్సిలు హాలునందు పైరుమన్ కె వరసింహారావుగారి అధ్యక్షతను జరిగినది కౌన్సిలువారు కానిటరీ మేస్త్రీలకు యూనిఫారములు సప్లయిచేయుటకు ఖర్చు మంజూరు చేశారు. కౌన్సిలు సమావేశాలలో చర్చలన్ని తెలుగులోనే జరుపవలెనని తీర్మానించబడెను. (స్వ వి)

డల్లెస్‌ను ఇండియా రానివ్వరాదట

కమ్యూనిస్టునాయకుని సలహా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2: భారతదేశం రావద్దని అమెరికన్ విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డలెస్‌కు సలహా యివ్వవలసిందని కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ గారు భారత ప్రభుత్వాన్ని కోరుతున్నారు

ఒక ప్రకటనచేస్తూ అజయఘోష్ ఇలా చెప్పుతున్నారు విషయ నేపథ్యంగా ప్రపంచ పర్యటనచేస్తున్న అమెరికన్ విదేశాంగమంత్రి మార్చిలో భారతదేశం వస్తారని తెలుస్తున్నది

ఆయన యెందుకు వస్తున్నాడో ఇటీవల ఆయన చేసిన విధాన నిర్వచనలోపవ్యాసంవల్ల సుస్పష్టమవుతున్నది కాశ్మీరు విషయమై అమెరికా ఇంగ్లండులు ప్రతిపాదించిన తీర్మానమును బట్టి చూచినప్పటికీ మధ్య ప్రాచ్య రక్షణసంస్థలా పాకిస్థాన్ను చేర్చుకు వెత్తుతునుబట్టి చూచినప్పటికీ ఆయన మన దేశం రావడం సవాలువంటిది ఆయన రావడం మనకు అవమానకరము శాంతికి, ఆసియా స్వాతంత్ర్యానికి భంగకరము

కనుక నెహ్రూప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని పరిగణించి భారతదేశంరావద్దు అనిడలెస్‌కుసలహా యిస్తారని ఆశిస్తున్నాను ఇలా చేయకపోతే ఈ యుద్ధగొండెకు యెటువంటి స్వాగతం యివ్వాలో ప్రజలకు తెలుసు భారతిప్రజలు ఆతిథ్యమునకు పేరుపొందినవారు కాని స్వాతంత్ర్యానికి, ప్రజాసత్తాకు, శాంతికి శత్రువులైనవారికి భారత ప్రజలు ఆతిథ్యం యివ్వరు

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ్యుడు

ఎన్నిక రద్దు

నాగపూర్, ఫిబ్రవరి 2: బిలాస్‌పూర్ జిల్లానుంచి కాంగ్రెసు తరపున మధ్యప్రదేశ్ శాసనసభకు ఎన్నికయిన మహాదేవ్ పలివాల్, రామకృష్ణరావోర్ల ఎన్నిక రద్దయినట్లు ఎన్నికల ట్రిబ్యునల్ నేడిక్కడ ప్రకటించింది ప్రభుత్వంకింద ఆహార సేకరణ కాంట్రాక్టరుగా ఉన్న పలివాల్ గారి నామినేషన్‌ను స్వీకరించట మన్నది క్రమవిరుద్ధంగా జరిగింది కనుక,ఆయన ఎన్నిక రద్దయినది అయితే ఆయనకు తరవాతి ఎక్కువ వోట్లు పంపాదించిన తివను సభ్యుడుగా ప్రకటించాలని ప్రత్యర్థి పెట్టుకున్న దరఖాస్తును ట్రిబ్యునల్ తోసివేసింది

మద్రాసును కమిషనర్ రాష్ట్రం చెయ్యాలి

వాంచూకు ఆంధ్ర విజ్ఞానసమితి నివేదిక

మదరాసు ఫిబ్రవరి 3: రాయపేట యందలి ఆంధ్రవిజ్ఞానసమితివారు వ్యా॥ వాంచూగారికి ఆంధ్రరాష్ట్ర నిర్మాణముగూర్చి యీ క్రింది విజ్ఞప్తిని జనవరి 30 వ తేదీని అందజేసినారు

నిర్వివాద తెలుగు ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రమును ఏర్పరచే సంకల్పమును తెలియజేస్తూ భారతప్రధానిగా నించిన ప్రకటనను మేము మనః పూర్వకముగా అమోదిస్తున్నాము మదరాసులో ఘటభాషలవారు తెలుగువారు తమిళులు గుజరాతీలు, మార్వాడీలు సింధీలుపంజాబీలు ముస్లీములు క్రైస్తవులు యింకా తదితర భాషలవారు ఉండుటవల్ల యీ నగరమును చీఫ్ కమీషనరు రాష్ట్రంగా చేయాలని మేము యీ సందర్భమున సూచిస్తున్నాము అలాచేస్తే నగరంలో ఏయే భాషవారికికూడా యేలాటి యిబ్బంది యుండదు మదరాసు అభివృద్ధికి చాలావరకు కారకులైన ఆంధ్రులకు తమిళులకు ఉభయులకును యీ ఏర్పాటువల్ల అన్యాయం కలుగజాలదు

ఇలాగాక నగరమును రేపో ఒక రాష్ట్రానికి చేరిస్తే యింకో రాష్ట్రానికి తప్పక అన్యాయం చేయడమే అవుతుంది థార్ కమిషనుకూడా నగర విషయమై యీ విధమైన పరిష్కారమునే సూచించియున్నది

మదరాసు ఆంధ్రప్రాంతాలలో చాలా జిల్లాలకు సమీపంగా ఉంటున్నందున ఆంధ్రరాజధాని మదరాసులోనే ఉంచాలి పిమ్మట పంజాబు హిమాచలప్రదేశ్ రాజధానులు ఢిల్లీలో వలెకేంద్రరాష్ట్రి ప్రభుత్వాలకు ముఖ్య పట్టణములు ఉండేలాగున మదరాసులో పయితం రెండు రాజధానులు ఉండవచ్చును ఉభయ ప్రభుత్వాల రాజధానులు ఇక్కడ ఉండ వీలులేకపోతే హామునది పరిహద్దుగా మదరాసును తమిళులకు తెలుగువారికి పంచివేయాలి మదరాసును తాత్కాలికంగానాని, శాశ్వతంగానాని ఆంధ్ర రాజ్యమునుండి విడదీసేటయితే మదరాసు నగరం నిమిత్తం ఆంధ్రరాష్ట్రానికి నష్టపరిహారం తప్పక యివ్వాలి మద్రాసు ఉభయ రాష్ట్రాలకు సమష్టిరాజధాని పట్టణంగా ఉంటే కొత్త రాజధాని నిర్మాణం నిమిత్తం దాదాపు రూ 20 కోట్లకుపైగా వ్యయపరచాల్సిన అవసరం ఉండదు

ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకగవర్నరు ప్రత్యేక సెక్రటేరియటు, హైకోర్టు, పబ్లిక్ సర్వీసు కమిషను ఉండాలి వాటిని తాత్కాలికంగా నగరంలో ఉంచాలి సమష్టిరాష్ట్రి ఆస్తిపాస్తులు రెంటికీ మధ్య న్యాయంగా పంచాలి

తొర్రిగడ్డ పంపింగు స్కీము

పరిశీలనార్థం చీఫ్ ఇంజనీరు రాక

రాజమండ్రి ఫిబ్రవరి 1: తొర్రిగడ్డవద్ద గోదావరి నీటితోడి రాజమండ్రితాలూకా పెట్టబ్రాంతముల లో వ్యవసాయ పరుపాయ నువకు నీటిని పప్పయి చేసే స్కీమును పరిశీలించేందుకుగాను మద్రాసు ప్రభుత్వ యిరిగేషన్ చీఫ్ యింజనీరు శ్రీ యల్ వెంకటకృష్ణయ్యర్ గారు యీ ఉదయము మెయిలులో యిక్కడకు వచ్చారు- సూపరింటెండెంటు యింజనీరు శ్రీనివాసాచారు యున్నారు ఉదయం తీసుకొన్నట్లు తెలుస్తున్నది విరిద్దరు వియన్నా పథలో పాల్గొన్నారు అక్కడినుంచి రప్పావళ్లాయి కష్టమును తెలిపేవల్ల విమానం ఢిల్లీకి ఒక గంట ఆలస్యంగా బయలుదేరింది కేంద్రమంత్రి శ్రీ బి వి కేస్కరు గూడా ఢిల్లీవచ్చే విమానంకోసం ఒక గంట వేచివుండాల్సి వచ్చింది

డాక్టర్లకు సహాయం

ప్రత్యేక పథకాన్ని అమలు జరిపే ఆలోచన

మద్రాసు, ఫిబ్రవరి 3 డాక్టర్లకు వారి వృత్తిలో సహాయం చేయుటకు చెక్కీత్సియన్లు సహాయకులను తయారు చేయుటకు భారతిప్రభుత్వం ఒకప్రణాళికను అమలుజరుపుటకు ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది తగినంతి మంది ముఖ్యతులైన డాక్టర్లు లేనందునను, స్వల్ప కాల వైద్యశాస్త్ర ప్రణాళికకు వైద్య ప్రముఖులు మద్దతు తెలిపుతున్న కారణంగాను, ఈ ప్రణాళిక అమలువిషయమై ఆలోచించబడుతున్నదనికూడ తెలుస్తున్నది.

సెక్రటేరియట్ ఆంధ్రసంఘం

పృథ్వీరాజకపూర్ ఉద్బోధ

మదరాసు, ఫిబ్రవరి 3 పార్లమెంటు సభ్యుడు, ప్రఖ్యాత సినిమా నటుడు శ్రీ పృథ్వీరాజ్ కపూర్ నిన్న సాయంత్రం సెక్రటేరియట్ ఆంధ్రసంఘంలో ఉపన్యసిస్తూ నాటకకళ మానవుల లోని అహంకారమును చంపి సాహిత్య జీవనం జరుగుటకు తోడ్పడుతుందని చెప్పారు గ్రామోద్ధరణ మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు అధ్యక్షత వహించారు.

సంఘంవారికి ఒక నాటక సంఘం వున్నదని తెలుసుకొనుటకు సంతోషముగ వున్నదనీ ఆంధ్రులకు నాటకకళయందు అభిరుచి ఎక్కువగ వున్నట్లు కాకినాడ వెళ్లినప్పుడే గ్రహించానని కూడ పృథ్వీరాజ్ కపూర్ అన్నారు

"నాటకం విచారాన్ని మరిపిస్తుంది కనుక అందరూ నాటకమందు అభిరుచి కలిగించుకోవాలి మీరో పేమం చేసి మెప్పించినప్పుడు స్వంత దృక్పథం విశాలమౌతుందని" కూడ పృథ్వీరాజ్ కపూర్ చెప్పారు

శ్రీ పట్టాభిరామారావుగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు కళా, సంస్కృతిని పెంపొందించుకొనుటకు అవకాశం కలుగుతుందనీ అప్పుడు వారి ప్రతిభ కౌశల్యం చాటుటకు వీలవుతుందనీ అన్నారు సంఘ అధ్యక్షుడు శ్రీ వి హనుమంతరావుగారు వందనము లర్పించారు

విరుధునగర్ ఎన్నికపై విచారణ

మధుర, ఫిబ్రవరి 3: మదరాసు శాసనసభకు విరుధునగర్ నుంచి ఎన్నికయినవి వి రామస్వామినాడార్ (స) గారి ఎన్నిక చెల్లదని కాంగ్రెసు అభ్యర్థి శంకరపాండ్యనాడార్ దాఖలు చేసిన పిటిషన్‌మీద మధుర ఎన్నికల ట్రిబ్యునల్ నేడిక్కడ విచారణ ప్రారంభించింది.

పెప్సూలో కాంగ్రెసు అభ్యర్థులకు కాంగ్రెస్‌గుర్తు ఇవ్వలేదు

పాటియాలా, ఫిబ్రవరి 2: పెప్సూ శాసనసభకు కందాఘాట్ ద్విసభ్య నియోజకప్రదేశంనుంచి కాంగ్రెసు తరపున పోటీ చేస్తున్న గ్యాన్ దంత్, రోషన్‌లాల్ గార్లకు కాంగ్రెసు గుర్తును ఇవ్వటానికి డిప్యూటీ కమిషనర్ నిరాకరించాడు వారు తమ ప్రతినిధులని జిల్లా కాంగ్రెసుసంఘం అధికారి కోశాధ్యక్షుడు తెలుపలేదట

ఎం ఇ ఎస్ సివిల్ ఉద్యోగుల యూనియన్

మదరాసు, ఫిబ్రవరి 3: మదరాసు ఏరియా యం ఇ యస్ సివిలియన్ ఉద్యోగుల యూనియన్ (మదరాసు శాఖ) పథి గతి జన 31వ తేదీని శ్రీ కె రామనాథన్ అధ్యక్షతను జరిగింది ఆ సభలో యీ క్రిందివారు సంఘకార్య నిర్వాహకులుగా ఎన్నుకోబడ్డారు శ్రీ బుధవారపురంగారావు అధ్యక్షుడు, శ్రీ కైలాస్ వెంకటేశ్వర్ ఉపాధ్యక్షుడు శ్రీటి యం దక్షిణామూర్తి కార్యదర్శి శ్రీ ఆర్ జయరాముడు సహాయ కార్యదర్శి శ్రీ పి. యం రంగనాథన్ కోశాధికారి.

కమ్యూనిస్టు వాజ్మయ స్వాధీనం

బొంబాయి కస్టమ్సు అధికారుల చర్య

బొంబాయి, ఫిబ్రవరి 2: కమ్యూనిస్టుపార్టీ మాజీ కార్యదర్శి శ్రీ పి సి జోషీ, కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ సభ్యుడైన శ్రీ రమేశ్ చందర్ తోసహా పేడులండకొనుండి యిక్కడికివచ్చి యిక్కడినుంచి ఢిల్లీవళ్ళారు. వారివద్ద కమ్యూనిస్టుపత్రికలు, పుస్తకాలు మున్నగు వాజ్మయం చాలావున్నది వాటిని కస్టమ్సు అధికారులు ఆపివేశారు బొంబాయి పోలీసుల ఉత్తరులపై వారు ఈ చర్య తీసుకొన్నట్లు తెలుస్తున్నది విరిద్దరు వియన్నా సభలో పాల్గొన్నారు అక్కడినుంచి రప్పావళ్ళాయి కష్టమును తెలిపేవల్ల విమానం ఢిల్లీకి ఒక గంట ఆలస్యంగా బయలుదేరింది కేంద్రమంత్రి శ్రీ బి వి కేస్కరు గూడా ఢిల్లీవళ్ళే విమానంకోసం ఒక గంట వేచివుండాల్సి వచ్చింది

బ్రిటిష్ సైనికసహాయం జోర్డాన్ అభ్యర్థన

లండను, ఫిబ్రవరి 3 1948 వ సంవత్సరపు స్నేహ ఒడంబడికలో, జోర్డాన్ సరిహద్దులపై దురాక్రమణ జరగకుండా తాము సంరక్షిస్తామని బ్రిటిష్ ప్రభుత్వం జోర్డానుకు హామీ యిచ్చివుంది ఇజ్రేల్ జోర్డాను సరిహద్దువద్ద యిటీవల కొన్నిదురాక్రమణ దర్యలు జరిగినట్లు, బ్రిటిష్ ప్రభుత్వం 1948 వ సంవత్సరంనాటి ఒడంబడికను అనుసరించి ఆ చర్యలను అరికట్టడంలో తమకు తోడ్పడాలనీ, జోర్డాన్ రక్షణ కాముసంత్రి అన్వార్ ముసేజే జోర్డాన్‌లోని బ్రిటిషు రాయబారికి విజ్ఞప్తి చేశాడు

జెకోస్లావాకియామంత్రి వర్గంలో మార్పులు

లండన్, ఫిబ్రవరి 3 జెకోస్లావాకియా ప్రభుత్వంలో పెద్ద పెద్ద మార్పులు చేయబడినట్లు ప్రాగ్ రేడియో ఈ వేళ ప్రకటించింది విలియమ్ సిరోవిని విదేశాంగమంత్రి పదవినుంచి తొలగించి ఆయన స్థానానికి అపదవికి వాల్‌లాన్ జేవిడ్ అనే కమ్యూనిస్ట

హార్లిక్స్ కంపెనీ స్థాపనకు కృషి

మదరాసు, ఫిబ్రవరి 8 భారతదేశంలో 'హార్లిక్స్'ను తయారుచేయు కర్మాగారాన్ని స్థాపించుటకువీల్లట్లు జరుగుతున్నట్లు తెలుస్తున్నది ఈ సందర్భంగా హార్లిక్స్ కంపెనీ ప్రతినిధులు కొందరు మద్రాసువచ్చి ప్రముఖులతో సంప్రతింపులు జరిపినట్లు గూడ తెలుస్తున్నది

అమృతకౌర్ రాక

మద్రాసు ఫిబ్రవరి 8 కేంద్ర ఆరోగ్య శాఖామంత్రిణి రాజకుమారి అమృతకౌరుగారు ఈ ఉదయం విమానంలో యిక్కడికి వచ్చారు రాగానే అస్వస్థులుగాయున్న భారతరక్షణశాఖామాత్యులు శ్రీ ఎన్ గోపాలస్వామి అయ్యంగారిని చూచివచ్చారు తిరువాతి ముఖ్యమంత్రిని ఆరోగ్య శాఖామంత్రిని గూడ వారు కలుసుకున్నారు

నోటీసు

పరిశ్రమలకు మద్రాసుప్రభుత్వ సహాయదట్టము 1922 (1923 సం॥వు 5-వ అక్టు)

ఇందుమూలమున తెలియ పరచునదేమనగా, ఖరస్ సేపులు ఉక్కు అరమాలులు, కాప్‌బాక్సులు, ఆకుపత్రిమంచాలు వగైరాలు తయారు చేయు పరిశ్రమస్తుదారుని ఛ్యాక్టరీ బిల్డింగుకట్టుట పూర్తిచేయుటకున్నూ అదనపు మిషనరీ పరికరములు ఖరీదు చేసి అమర్చుటకున్ను, వ్యాపారమూల ధనముగా ఉపయోగించుట కున్ను, విజయవాడ, సుదర్శన్ కంపెనీ ప్రొప్రయిటరు శ్రీ వంగా లక్ష్మీనారాయణ రెడ్డి రు 50,000 ఋణమును కోరుచు, పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయదట్టము 1922 (1923 సం॥ పు ర-వ అక్టు) క్రింద, మద్రాసు ప్రభుత్వమునకు దరఖాస్తు పెట్టుకొనియున్నారు.

పదరు సహాయము మంజూరు చేయుటకు ఖరీదుకై ఆక్షేపణలున్నయెడల తా॥ ౧౦ లోపల ఆక్షేపించదలచినట్లు ఒక నోటీసును మద్రాసులోని ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డైరెక్టరుకు పంపవలెను పదరు నోటీసులో తన పేరు,అడ్రెసు,వృత్తి,తన ఆక్షేపణలకు గల కారణముల చిన్న స్టేటుమెంటులో తెలుపవలెను అట్టి నోటీసు మద్రాసులోని ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డైరెక్టరుకు ఈ నోటీసు ప్రచురణ తేదీ మొదలు నుప్పది రోజులలోగా చేరవలెను ఏవైనా ఆక్షేపణలున్నయెడల పరిమిలా తెలియ జేయబడు తేదిన ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరు గారిచే, మద్రాసు, కెథెడ్రల్ పోస్టు, మాక్స్ వార్డెన్సులోని వారి ఆఫీసువద్ద విచారింపబడును

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు

రాజమండ్రి మ్యునిసిపాలిటీ ప్రకటన

రాజమండ్రి మ్యునిసిపల్ కమీషనరుగారిచే 9—2—1953 తేదీ శోనువారం ఉదయం 8 గంటలకు 1953-54 సంవత్సరమునకు రాజమండ్రి మ్యునిసిపల్ కౌన్సిలు తీర్మానం ఉన్నదనుదహరించిన లీజులు లైసెన్సులు పట్టెంతీసుకునుబట్టి మ్యునిసిపల్ కౌన్సిలు లేక కంట్రాక్టు కమిటీవారి ఆమోదమునకు లోబడి మ్యునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలం వేయబడును కావలసిన పాటదారుడు పాట ఒక పాటకు దావియొదుకు తెలియపరచిన ధరావత్తు సొమ్ము మ్యునిసిపల్ ఖజానాలో పాటకావలసిందు గాని పాటకు ముందుగా గాని చెల్లింపవలెను. పాట షరతులు యితర వివరములు తెలుసుకొన గోరువారు మ్యునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో ఉ॥11 గంటలు లగాయితు సా॥ 5 గంటలలోగా వచ్చి పదరు నోటీసును చూచుకొనవచ్చును

మార్కెట్లు	ధరావత్తు
1 సెంట్రల్ మార్కెట్	రు 500
2 కాసుల చెరువు ,,	,, 500
3 జాంపేట ,,	,, 500
4 ఆలకట్టు తోట ,,	,, 80
5 పండమాంపేట అమ్మకం	,, 80
6. మునిసిపల్ అక్టు 270 క్రింద సుంకం వసూలు	,, 1000
7 గొడ్డు కతేరా	,, 200
8 మేకల కతేరా	,, 200
9 ఇన్సుపెటు బస్సుస్టాండు	,, 100
10 కంబాల చెరువు ,,	,, 100
11 పల్లికు కాట్టు స్టాండు	,, 500

యస్ కృష్ణయ్య చెట్టి,
27-1-1953 కమీషనర్
మ్యునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర పత్రిక, పచిత్ర వార, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

తేదీలు	జిల్లా
మచిలీపట్టణం తుని (Tuni)	తూ గోదావరి

మేనేజరు,ఆంధ్రపత్రిక

దూరప్రాచ్యవ్యవహారాల్లో సూతన పరిణామం

సమితివర్గాలలో తర్జనభర్జన

న్యూయార్క్, ఫిబ్రవరి 2 ఫార్మోజా 'తటస్థాన్ని' అమెరికా తొలగించి పందు వల్ల ఏర్పడే ఫలితాలను గురించి సమితి వర్గాలు చాలా గంభీర హృదయాలతో తిర్కించుకుంటున్నవి బ్రిటిష్ ప్రధాని ఈనెల మొదట్లో ఐసెన్‌హోవర్ డల్లెస్‌లను కలుసుకున్నప్పుడు ఈ విషయంమీదనే ముఖ్యంగా చర్చించి ఉంటారని కొందరు ప్రతినిధులు చెపుతున్నారు ఫార్మోజాతటస్థాన్ని రద్దు చేయటం దూరప్రాచ్య సమస్యలన్నీ ఒకటేనని భావించటం అనే నిర్ణయాలను సమర్థించటానికి కొరియాయుద్ధ ఇండియా తీర్మానపు ఓటమిని ఇక్కడ చాలమంది ఉదహరిస్తున్నారని పి టి ఐ విలేఖరి తెలిపేస్తున్నాడు

ఆసియా దేశాల ప్రతినిధులు ఏ అంశమూ చెప్పవలసింది తమ ప్రభుత్వలేనని అంటున్నప్పటికీ, ఫార్మోజా జలసంధిలో చైనా, అమెరికాలకు రాబోయే పోరాటంలో కొరియా పోరాటం వలె ప్రతిష్టంభన ఏర్పడితే, దానివల్ల చైనామీద అమెరికా ఆటంబాంబులు ప్రయోగించే అవకాశం ఎక్కువవుతుందన్న ఆందోళనను మాత్రం దాచుకోలేకుండా ఉన్నారు

దూరప్రాచ్యంలో పరిణామాలు

సమితి వర్గాలు వచ్చే సమితి సమావేశంలో ఇండియా తీర్మానాన్ని అనుసరించే కొత్తచర్యలు తీసుకోబడే విషయంలో చాలా నిరాశలో ఉన్నారు అమెరికాకు కొరియాలో సమితి సైనికాధిపత్యం కట్టబెట్టటానికిముందే ఫార్మోజాను అమెరికా తిటస్థం చేయటం జరిగింది కనుక, ఇప్పుడు ఎవరి ప్రసక్తి లేకుండానే అమెరికా కమ్యూనిస్టు చైనాను ఫార్మోజా జలసంధిలో సవాలు చేయవచ్చును అయితే ఈ సవాలు వల్ల, యుద్ధఖండీదల విషయమై చైనా వైఖరి మరింత బిర్రబిగుసుందనికూడా భావించ బడుతున్నది

ఇండియా తీర్మానం నిరాకరించబడినప్పుడు ఢిల్లీలోని అత్యున్నత వర్గాలు దనిబాధ వ్యాఖ్యానిస్తూ, దూరప్రాచ్యంలో సంభవించిన కొన్ని కొత్త పరిణామాలవల్ల చైనా వెఖరి అశక్తమైన దుగా మారి ఉండవచ్చునని అన్నారు

ఈ కొత్త పరిణామాలేమిటో వివరించటం జరగలేదు కాని తన తీర్మానమీద ఇండియా చైనాతో సంప్రదించినది మొదలు, ఆ తీర్మానాన్ని చైనా నిరాకరించే ముఖ్య వ్యవధిలో జనరల్ ఐసెన్‌హోవర్ కొరియా వెళ్లటం, అమెరికన్ దూరప్రాచ్య సైనిక నాయకుల మంతనాలు జరగటం, వాల్లో ఫార్మోజా ప్రతినిధులు పాల్గొనటం మొదలైన అంశాలు జరిగినవి

సోవియట్ వ్యూహంలో మార్పు అమెరికన నమ్మకం

సోవియట్ వ్యూహంలో మార్పు వచ్చినట్లు అమెరికన్ భాష (అప్పట్లో) విదేశాంగమంత్రి డలెస్‌కు అమెరికన్ రాయబారులు సూచించినట్లు న్యూయార్క్ టైమ్స్ విలేఖరి జేమ్స్ రెస్టన్ హైదరాబాదు సోవియట్ ప్రాభవంక్రింద దేశాల పరిహద్దుల్లో ఇంకా ఎక్కువ పోరాటాలు జరగవలసి ఉన్నదని క్రెమ్లిన్ భావిస్తున్నట్లూ, కమ్యూనిస్టు ప్రాంతాల భద్రతకు సైనిక రక్షణల మీద సోవియట్ ఎక్కువ నమ్మకం పెట్టుకున్నట్లు ఇండియా తీర్మానపు ఓటమి నిరూపిస్తున్నట్లూ అతడు వివరించాడు

ఈ కారణాలవల్ల ఈ తీర్మాన సమితి సమావేశం చాలా తీవ్రంగానే ఉండవచ్చును బ్రిటన్ ఇరుకున పడిఉంటుంది కనుక ఇండియా బాధ్యత యిందులో చాలా ఎక్కువగా ఉంటుందని భావించబడుతున్నది

చాంగ్ సేనలకు అమెరికా తోడ్పాటు ఉంటుంది

అమెరికా నిశ్చయం విషయమై సమితిలో చాంగ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానిస్తూ, ఒక ఏడాదివరకూ చెయివాపై దాడిచేసే శక్తి కొమిటాంగు సేనలకు రాదనీ, కాబట్టి యీనిర్ణయమువల్ల ఇప్పట్లో చెప్పేదర్థ లేదే ఉండబోదనీ అన్నట్లు యు పి ఐ ఫ్రాన్స్ ప్రెస్ విలేఖరి తెలియ జేస్తున్నాడు

ఫార్మోజా 'తటస్థం' చేయబడినప్పటికీ ఫార్మోజాను చెయివాకమ్యూనిస్టులనుంచి రక్షించటంలో అమెరికన్ నావికాబలం కొమిటాంగు బలాలకు తోడ్పడుతూనే ఉంటుందనీ టైపీ (ఫార్మోజా రాజధాని)లో విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నట్లు ఎ టి ఐ రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు

కొమిటాంగు నావికాదళాధిపతి ఎడ్మిరల్ సి సి మా ఈవారంలో వాషింగ్టన్‌వచ్చి అమెరికన్ నావికాదళాధికారులతో సంప్రదింపులు జరుపుతడని అక్కడ తెలుస్తున్నట్లు వాషింగ్టన్ పి టి ఐ విలేఖరి తెలియజేస్తున్నాడు

విజయవాడ ఫిబ్రవరి 1 ఈ ఉదయం 6 గంటలకు కృష్ణానది నీటిమట్టం ఆనకట్టకు 6 అంగుళాలు దిగువగా ఉన్నది

భాషా రాష్ట్రాల నిర్మాణ కృషి

హైదరాబాదు కాంగ్రెస్‌వారిపై ప్రదేశ్ కాంగ్రెస్‌వారి నిషేధాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 2 భాషా రాష్ట్రాల విషయంలో ఏ పార్టీ గానీ, వ్యక్తిగానీ తలపెట్టే ఉద్యమంలోగానీ కృషిలోగానీ, కాంగ్రెసువారు పాల్గొనరాదని హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిశ్చయించారు ఈ విధంగా కాంగ్రెసు వారందరికీ కాంగ్రెసు సంఘాలన్నిటికీ ఆదేశం పంపేందుకు అధ్యక్షునికి అధికారమిచ్చారు

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గసమావేశం నేడు ప్యామి రామానందతీర్థ అధ్యక్షతన జరిగింది కాంగ్రెసువాదులందరూ అఖిలభారత కాంగ్రెస్ సంఘం భాషా రాష్ట్రాలను గురించి వ్రాసిన తీర్మానానికి కట్టుబడివుండాలని తీర్మానంలో పేర్కొన్నారు కాంగ్రెసు వాదులు పాలూ నరాని వాటికి ఉదాహరణగా లంకా సుందరం గారి సర్వపక్ష మహాసభను పేర్కొన్నారు

భాషా రాష్ట్రాల సమస్యను సాకల్యంగా చర్చించేందుకు ప్రదేశ్ కాంగ్రెసు సమావేశ పరిచేందుకుకూడా అధ్యక్షునికి అధికారమిచ్చారు

ఫిబ్రవరి 12 లోగా ప్రతిజిల్లాలోని కాంగ్రెసువారూ ఒక్కొక్క ఉత్తమ జాతి అభివృద్ధికి కృషి చేయాలనీ, ప్రతిగ్రామంలో, తాలూకాలో కాంగ్రెసును బలపర్చడానికి దిట్టమైన కృషిజరగాలనీ, ప్రముఖ కాంగ్రెస్ వారులు విస్తారంగా పర్యటనలు చేసి స్థానిక సమస్యలను, ముఖ్యముగా కౌలుదారీ సమస్యను పరిష్కరించుకోవడంలోనూ, భూదాన యజ్ఞమునికి తోడ్పడడంలోనూ ప్రజలకు సహాయం చేయాలనీ కూడా తీర్మానాలు చేశారు



ఎట్స్‌బర్గ్ క్రూయిజర్

యూరప్‌లోని అమెరికా నావికా సేనల పతాకనౌక వైస్ అడ్మిరల్ జరార్డ్ రైట్ ఆగమన కారణంగా ఈ నౌక మద్రాసు రేవులో ఫిబ్రవరి 4 నుంచి 9 వరకూ మకాములో వుంటుంది 14000 టన్నుల పరిమాణంగల నౌకదీనిమీద వున్న సైనికదళం మొత్తము 1500 మందివరకూ వుంటుంది సర్వాయుధ సన్నద్ధమైన గొప్పయుద్ధనౌక

వైస్ అడ్మిరల్ జరార్డ్ రైట్

యూరప్ ప్రాంతంలోవున్న అమెరికా నావికాదళాలకు యీయన సర్వసేనాని, 'మెడిటరేనియన్—తూర్పు అట్లాంటిక్ అమెరికన్ నావికా సర్వసేనాని' అనే హోదాలో వ్యవహరిస్తూ వుంటారు ఈయన యీ వారంలో సుహృద్భావ సూచకంగా వదరాసు వస్తున్నారు వయస్సు 54 సంవత్సరాలు రెండవ ప్రపంచ యుద్ధంలో జనరల్ డ్వైట్ ఐసెన్‌హోవర్ నాయకత్వం క్రింద ఉత్తర ఫ్రెంచ్ దండయాత్రలో పాల్గొన్నారు అనంతరం ఉత్తర అట్లాంటిక్ పథక నిర్మాణ సంఘంలో పనిచేసి అట్లాంటిక్ ఒడంబడిక సాయుధదళాల నిర్మాణానికి కారకులయ్యారు

కాప్టెన్ హెరాల్ జె పోహల్

"ఎట్సు బర్గ్" అనే అమెరికన్ క్రూయిజరుకు కమాండరు ఈ నౌక, వైస్ అడ్మిరల్ జరార్డ్ రైట్ అధిపత్యంలో పతాకనౌక అయ వలగనుక కారణంగా ఈనౌక ఇక్కడ మద్రాసు రేవులో 5 రోజులు మకాములో వుంటుంది (ఫిబ్రవరి 4 నుంచి 9 వరకూ) కాప్టెన్ పోహల్ గతిప్రపంచ యుద్ధంలో కారోలైన్, మార్షల్, మారియానాదీవుల దండయాత్రలలో పాల్గొన్నారు ఫిలిప్పైయిన్ లేటీ, వోకిజావా మొదలైన సముద్రతీరాలలో జరిగిన నౌకాయుద్ధాలలో కూడా పాల్గొన్నారు వయస్సు 49 సంవత్సరాలు

'చాంగ్‌కైషేక్ దురాశలను బ్రిటన్ బలపర్చదు'

కొరియాయుద్ధం విస్తరించకుండాచూడవలసిన బాధ్యత బ్రిటిష్ ప్రజలదని బెవాన్ హెచ్చరిక

లండన్ ఫిబ్రవరి 2 బ్రిటిష్ కార్మికపక్షం నాయకులలో ఒకరైన అన్యూరిన్ బెవాన్ నిన్న బర్మింగ్‌హామ్‌లో ఒకబహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ, కొరియా యుద్ధం విస్తరించకుండా చూడవలసిన బాధ్యత బ్రిటిష్ ప్రజలమీద వుందనీ, పరస్పర సహకారం ద్వారా ప్రపంచం అంతటా జీవనప్రమాణాలను అభివృద్ధిచేసి మానవసమాజం సర్వతోభద్రం సుస్థిరం అయేటట్టు చూడాలనీ, హెచ్చరిక చేశారు

ఫార్మోజాలోని చైనా జాతీయ సైన్యాలు కమ్యూనిస్టు చైనా భూభాగం మీద దండయాత్ర చేయడానికి అమెరికా అంగీకరించిన మాట నిజమే అయితే, తనదృష్టిలో అంతకన్నా ప్రాముఖ్యమైన విషయం మరొకటి వుండబోదనీ, అమెరికా విదేశాంగ మంత్రిగా డల్స్ నియామకాన్ని గూర్చి తాను చాలా ఆందోళన చెందుతున్నానని బెవాన్ వ్యక్తం చేశారు

అమెరికా ప్రభుత్వం కాస్త యూరప్‌లోని తన మిత్రరాజ్యాల సలహాలను కూడా తెలిసి పెట్టటం అవసరం కొరియాలో యుద్ధం ఐక్యరాజ్య సమితి తరుమీగుగా జరుగుతోంది అయినప్పుడు సమితితో సంప్రతించకుండానే అమెరికా తాను కొరియాలో స్వతంత్రించి ఎట్టి చర్యగాని తీసుకోవటం భావ్యం కాదు, సమితితో సంప్రతించమని అడుగుతున్నామంటే, బ్రిటనతో మాత్రమే సంప్రతించమని నా ఉద్దేశ్యం కాదు, ఇండియా రష్యా మున్నగు దేశాల అభిప్రాయాలను గూడా అమెరికా పరిగణించవలసివుంటుంది అని ఆయన హెచ్చరిక చేశారు

కొరియాలో యుద్ధవిరమణ కుదరక పోవడానికి కారణాలేమిటో వివరిస్తూ, ఈ కుదరక పోవడానికి యుద్ధఖైదీల సమస్య ఒక్కటే కారణం అనుకోటం పొరపాటనీ, ఐక్యరాజ్యాల అసలు ఉద్దేశ్యాలను గూర్చి వారి చిత్తశుద్ధిని గూర్చి చైనాకు కింక కలగటం వల్లనే ఒడంబడిక సాధ్యం కాలేదనీ, ఆయన అన్నారు

చాంగ్ కైషేక్ దురాశయాలను బలపరచి తద్వారా తృతీయ ప్రపంచయుద్ధాన్ని ఆహ్వానం చేయడానికి బ్రిటన్ ఎంతమాత్రం అంగీకరించదు టోరీలు లిబరలు పార్టీ, కార్మికపక్షం అంతా ఈ విషయంలో ఏకీభవిస్తారని అనడానికి సందేహం లేదు అమెరికా నిర్ణయాన్ని బ్రిటిష్ ప్రధాని చర్చిల్ ఆమోదించలేదనీ అట్టి చర్యలకు దిగకపోవడం ఆయన అమెరికాకు సలహా యిచ్చారనీ అడుగుతున్నాను చాంగ్ కైషేక్‌కు చిటికెన వ్రేలెక్క సహాయం కూడా చేయడానికి బ్రిటన్ ప్రజలు అంగీకరించరు అయితే చాంగ్ కైషేక్ దురాక్రమణ ప్రయత్నాలను హర్షించనట్లే రష్యా దురాక్రమణ ప్రయత్నాలను గూడా బ్రిటన్ హర్షించదు చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడడానికి రష్యా హామీస్తున్న దురాక్రమణకీ సంబంధంలేదు రష్యా దురాక్రమణ తత్వానికి చైనా కారణం అనుకోవటం అవివేకం"

న్యూగినీలో ఆస్ట్రేలియా సైనిక స్థావరం

బ్రిస్బేన్ ఫిబ్రవరి 1 ఆస్ట్రేలియా ప్రభుత్వం న్యూగినీలో ఎరిహార్డు కు సమీపంలో ఒక మిలిటరీ స్థావరాన్ని ఏర్పాటు చేయదలచుకున్నట్లు సైనిక శాఖా మంత్రి ఫ్రాన్సిస్ ఈ వేళ ప్రకటించాడు ఈస్థావరాన్ని స్థాపించటంలో ఉద్దేశ్యం ఇండోనీషియా చర్యలను ఉక్కంట కనిపెడుతూ వుండడానికనీ తెలుస్తున్నది న్యూబ్రిటన్‌లో రాజాల్ లోకూడా ఆస్ట్రేలియా ప్రభుత్వం ఒక మిలిటరీ కోవ్‌ను ఏర్పాటు చేయదలచింది

స్వీడన్ అమెరికాల రహస్య ఒడంబడిక

పారిస్, ఫిబ్రవరి 1: స్వీడన్ అమెరికాలమధ్య రహస్యంగా ఒక సైనిక ఒడంబడిక చేసుకొన్నట్లు వి మాస్కో రేడియో చేసు ప్రకటించింది

సింహళ భారతీయ రాయబార వర్గం

కొలంబో, జనవరి 31 సింహళభారతీయుల సమస్యలను గూర్చి ఇండియా సింహళాల ప్రధానమంత్రులు ఇరువురు ముఖాముఖి చర్చలు జరిపడం అవసరమని పండిట్ నెహ్రూకు విజ్ఞప్తి చేయగలందులకై సింహళం నుంచి త్వరలో ఒక రాయబారవర్గం ఇండియాకు రానున్నట్లు తెలుస్తున్నది

గ్రామీణ జీవనాభివృద్ధికి కాంగ్రెసు కార్యక్రమం

పుత్తూరు నియోజకవర్గప్రజలకు నాయకుల వివరణ కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించండని విజ్ఞప్తి

పుత్తూరు, ఫిబ్రవరి 2 అవతరించనున్న ఆంధ్రరాష్ట్రమునకు సుస్థిరమగు ప్రజాస్వామ్య ప్రభుత్వ ఏర్పడేందుకై రాయలసీమ ప్రజానీకం ఐకమత్యంగా మిక్కిలి కొగలదని, కమ్యూనిజం నియంత్రిత్వాన్ని బరిత్రి భవిష్యత్తే లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకులు నిన్న యిక్కడ జరిగిన బహిరంగసభలో పుత్తూరు నియోజకవర్గ ప్రజలనుద్దేశించి హెచ్చరిక చేశారు

గ్రామీణుల జీవనాన్ని సర్వతోముఖంగా అభివృద్ధిచేయుటకు కాంగ్రెసు తలపెట్టిన ప్రణాళికలను వివరించి, యీ ప్రణాళికలు పూర్తిగా అమలుజరుగవలెనని, కాంగ్రెసు ప్రభుత్వానికి ప్రజలు సహకరించవలెనని ఫిబ్రవరి 15-వ తేదీన జరుగబోయే ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థియగు సుదర్శనవర్మగారిని గెలిపించమని విజ్ఞప్తిచేశారు

పుత్తూరుసభలో, ఒక వేదికపై ఆంధ్ర, తమిళ కాంగ్రెసు నాయకులు ప్రసంగిస్తూ, ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాతి, ప్రజలకు సంపూర్ణమైన న్యాయం జరుగగలదని, పరిహారు ప్రాంతీయుల వివాదాలను, స్థానికప్రజల అభిప్రాయముల ననుసరించి, ఆంధ్ర తమిళ కాంగ్రెసు సంఘములు పరస్పరం సమాధానపడి, సమరసంగా పరిష్కరించుకోగలవని హామీ ఇచ్చారు

లోగడ శ్రీ ఎం పి పార్థసారథి అభ్యర్థిగా మద్రాసుశాసనసభకు ఎన్నికైన కార్వేటినగరం రాజా మృతినొందుట వల్ల, పుత్తూరు నియోజకవర్గంలో ఈ ఉప ఎన్నిక జరపవలసి వచ్చింది

ఇక్కడ కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీలు తప్ప, మిగతాపార్టీలేవీ పోటీ చేయడం లేదు ఈ రెండుపార్టీలబలాబలాలకు యీ ఎన్నిక కొంతవరకు గీటురాయి కాగలదని చెప్పవచ్చు

తమిళ కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ నాడార్, ఉపాధ్యక్షుడు కరయాలర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి సత్యనారాయణ ప్రభృతులు, పరిహద్దు నిర్ణయసంఘంలో నిమిత్తం లేకుండానే, చిత్తూరు వంటి పరిహద్దు జిల్లాలలోని తెలుగు, తమిళప్రజలకు అవసరమైన రక్షణలు పదుపాయాలు కల్పిస్తామని హామీయిచ్చారు భాషాభిమానులు పట్టించుకోకుండా కాంగ్రెసు అభ్యర్థికి ఓటు యిచ్చి గెలిపించండని విజ్ఞప్తిచేశారు

ఉదుమంపేటలో జరిగిన అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి సత్యనారాయణ రాజుగారు ఉపన్యసిస్తూ "నిర్మాణ కార్యక్రమాన్ని అమలుపరచి, ప్రజానీకానికి సుఖసౌఖ్యాన్ని చేకూర్చవలెనే కాంగ్రెసు ప్రయత్నిస్తున్నదని, గ్రామ జీవనాభివృద్ధికి ముఖ్యావసరమైన రోడ్డుల మరమ్మతు రోడ్ల నిర్మాణం, వైద్య, విద్యాసౌకర్యాలు, వ్యవసాయాభివృద్ధి, మొదలగువాటికి పంచవర్షీ ప్రణాళికలో ప్రాధాన్యం యివ్వబడిందని చెప్పారు కమ్యూనిస్టుల విషయం ప్రస్తావించి, ప్రజాస్వామికంలో వారికి నమ్మకంలేదని వారికి ఓటుయిచ్చుట ప్రజాస్వామ్యమునకు వ్యతిరేకముగా ఓట్లిచ్చుటేనని అన్నారు

వ్యక్తి ప్రధానంగాదు

పల్లిపట్టు గ్రామంలో పుత్తూరు,పల్లిపట్టు తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సంజీవ రెడ్డిగారు ప్రసంగిస్తూ కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించుటలో కొంత చిక్కు యేర్పడిన మాట వాస్తవమే ఒకే రకమైనవారు యోగ్యులు మంచివారు అభ్యర్థులుగా నిలువదలచారు వారిలో ఒకరిని నిలిపాడు పార్టీ పార్టీప్రణాళిక ప్రధానముగాని, వ్యక్తి ప్రధానముగాదు వ్యక్తిగతమైన అభిప్రాయాలను విస్మరించి, కాంగ్రెసు అభ్యర్థి గెలుపుకొరకు, మీరంతా కృషిజరుపవలెనని కోరుతున్నాను

ఈ ఎథిల్లో అలూరి సత్యనారాయణ రాజుగారు ఉపన్యసిస్తూ "అశాంతిని రెచ్చగొట్టి, ఆరాచకం ద్వారా, అధికారాన్ని హస్తగతం చేసుకొనుటకు కమ్యూనిస్టు వాంఛిస్తున్నారు కాంగ్రెసు కార్యకర్తలు సకాలంలో మేల్కొని తగు కృషి చేసి, కమ్యూనిస్టు ఉపద్రవం నుండి దేశాన్ని, కాపాడవలెను అని హెచ్చరించారు.

పార్లమెంటు సభ్యులు కొత్తరఘురామయ్యగారు, కమ్యూనిస్టులు అన్నిదేశాలలో, వర్గములమధ్య జాతులమధ్య వైషమ్యాలను పెంచి, ఒకటొకటిగా అన్ని దేశాలను తమ పెత్తనము క్రిందికి తెచ్చుకోవాలని తాపత్రయ పడుతున్నారని చెప్పారు

ప్రజాస్వామ్య శక్తుల కలయకు నాంది

కొండిమూర్మన్నగారు ప్రసంగిస్తూ "నవ్యాంధ్ర రాష్ట్రావతరణ సందర్భమున జరిగే యీ ఉపఎన్నిక మిక్కిలి ప్రధానమైనది ప్రకాశం, రంగాగారలు, యీ ఎన్నికలో తమ అభ్యర్థులను నిలుపకుండా, కమ్యూనిస్టులతో పోటీ చేయుటకు కాంగ్రెసుకు అవకాశమిచ్చారు ప్రజాస్వామ్య శక్తులు కలయికకు యిది నాందికంటిది యావదాంధ్ర ప్రజానీకము, నవ్యాంధ్రలో యెట్టి ప్రభుత్వము నిర్మింపబడుతుందా అని ఎదురు చూస్తున్నది ఈ ఎన్నికలు కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించి, మార్గదర్శకులు కావలసిన బాధ్యత పుత్తూరు నియోజకవర్గ ప్రజలపైనున్నది ప్రజలను ప్రోత్సహించవలసిన బాధ్యత కాంగ్రెసు కార్యకర్తలైన మీపైనున్నది" అనివిజ్ఞప్తిచేశారు సుబ్రమణ్యరాజుగారి వందనాలతో సభ ముగిసినది

తిరువాతి యీనాయకులందరు కతేర

'బందరులో రోడ్ల అభివృద్ధికి శ్రద్ధచూపాలి'

మున్సిపాలిటీకి కలెక్టరు సూచన

బందరు ఫిబ్రవరి 1: ఈ పట్టణంలో రోడ్లపరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నదని, మున్సిపాలిటీవారు తగినంత శ్రద్ధ చూపకపోవడమే యిందుకు కారణమని, యికనైనా ఖర్చువిషయంలో మిగతా అన్నిపద్దుల కన్నా యీ పద్దుకే ఎక్కువ ప్రాముఖ్యం యివ్వాలని, కృష్ణాజిల్లాకలెక్టరు శ్రీనివాసన్ గారు, 1951 52 బందరు మున్సిపల్ పరిపాలనా నివేదికపై తమఅభిప్రాయములు వ్రాసుహెచ్చరించారు

పరిపాలనా నివేదికపై కలెక్టరు శ్రీనివాసన్ గారు యీ దిగువ అభిప్రాయాలు వ్రాశారు

కాన్సిలు సమావేశాలకు కౌన్సిలర్లు హాజరులో ఏవిధముగాను వృద్ధికాలేదు కమ్యూనికేషనులు, రోడ్లు రోడ్ల మరమ్మతులు చాలా చెడుగాయున్నవి ముఖ్యమైన రోడ్లకు కావలసిన కొద్దిమరమ్మతులు కూడా ఎక్కువగా నిర్లక్ష్యము చేయబడినవి అప్పటికిరోడ్లు చిలకలూడి స్టేషన్‌రోడ్డు చిల్లపల్లిరోడ్డు కలక్టరు ఆఫీసు నుండి జిల్లాపోలీసు ఆఫీసువరకు గల రోడ్లులో ఎటిగోతులు చాలావున్నాయి ఈగోతులు కొన్నిగజాల వెడల్పు గూడా ఉన్నాయి ఈ పనికి యెక్కువశ్రద్ధ చూపడమేగాక ఖర్చు విషయములో అన్ని పద్దులకన్న ఈ పద్దుకు ప్రాముఖ్యం ఇవ్వాల్సియున్నది విద్య మునిసిపాల్టీ ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులు హాజరు చాలా తక్కువగానూ అంతృప్తిగానున్నది కమీషనరు నోటీసు లేకుండాను, జాతాత్తుగాను హెచ్చు పాల్లు పాఠశాలలను తనిఖీ చేయాలి బాలికలకు కూడా నిర్బంధ విద్యావిధానము ప్రవేశపెట్టు అవసరము వచ్చినది విద్యార్థులకు వైద్యపరీక్షయింకా ఏర్పాటు చేయకపోవడం అసంతృప్తికరం మునిసిపాలిటీ పం॥మునకు కనీసము ఒక కంట కనిపెడుతూ వుండడానికి మునిసిపల్ పాఠశాలలు నెలకొల్పుటకు ప్రయత్నించాలి ఈవిషయంలో లోగడే సూచించబడినది ప్రజారోగ్యం ఇంగీషుపాఠశాలలోని మునిసిపల్ మాతా శిశురక్షణశాలలో స్థానిక గిల్డు ఆఫ్ సర్వీసువారు ఏర్పరుస్తానన్న అవకాశము ప్రకారం పెంటరు గ్రామాన్నుమంచాలకు ఏర్పాటు చేసుకోలేదని చెప్పట విచారకరముగా యున్నది రోడ్డు మార్జినుల ఖాళీ ప్రదేశములు పాయఖానులుగా వాడుటను మునిసిపాలిటీ నిర్బంధ పరచకపోయింది ఎతి యింటను ఒక పాయఖాన ఏర్పాటు చేసుకోవాలని రేటు పేయర్లను ఒత్తిడి చేసి ఆవిధంగా కట్టించుట, పబ్లిక్ పాయఖానాలను మునిసిపాలిటీ నిర్మించివచ్చో పైవిధముగా విధ్వంసపడిగా రోడ్డు మార్జినులు ఖాళీ ప్రదేశాలు పాయఖానాలుగా వాడుటకు తిప్పించుటకు వీలగును రిపోర్టు సంవత్సరములో పసిపిల్లల మరణాలు హెచ్చుగుట కలవరపరుస్తోంది డ్రెయినేజి ఆస్పత్రి ప్రాంతంలోను తాలూకా ఆఫీసుప్రాంతంలోను మురుగుడుపోయే పరిస్థితి చాలా దుర్భటముగా యున్నది నీటిసప్లయి 1950 సంవత్సరములోనే, అవాంతరపరిస్థితులు లేర్పడితే, అనగా విద్యుచ్ఛక్తి అడ్డాంతరముగా ఆగిపోయినప్పుడు, మంచినీటిని రిజర్వాయరులోనికి పంపుచేయుటకు ఒక ఆయిల్ ఇంజనును పోజరులో యుంచాలని చేసిన సూచనను మునిసిపాలిటీ పాటించకపోవడం చాలా విచారకరము బస్సుస్టాండు చుట్టూ యున్న డ్రెయినేజిని ఇంప్రూవు చేయాలి జనరల్ రోడ్డు మరమ్మతులు వి

మనోహ్లాదమైన చల్లదనం హాయి కలిగించును

బెంగాల్ కెమికల్‌వారి

గోల్డెన్ అమ్లా

తలనూనె

దాని ప్రత్యేక సువాసన మరియు లేనివి పుష్కలముగా శిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది

నేటి నుండి వాడటం మొదలు పెట్టండి పెద్దషాపులన్నిటిలోను దొరకును

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్పూర్

ఏజంట్లు:

ఎస్. దేశాయ్‌గౌండర్ & కంపెనీ, 41 బందరువీధి మద్రాసు

ఉచితము! ఉచితము!!

మీ దాంపత్యజీవితమును మిక్కిలి సౌఖ్య వంతముగచేసి మీకు ఉల్లాసము కలిగించు మార్గమును చూపగల పుస్తకము

"దాంపత్య వికాసము"

మదనమంజరి ఫార్మసీ, 184 నైనియప్పన్ రోడు మద్రాసు

కుష్ఠు * కొలగ

వర్గాలా మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటీచికిత్సకు ఖ్యాతి లాసుఉచితం జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర శ్రీనివాసము" గోపాలపురం, తూ. గోదావరి

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు

దావా నెం 7428 ఆఫ్ 1952

వాది: పద్మియా టాకీస్ డిస్ట్రిబ్యూటర్సు పేటలో వ్యవహరించిన వ్యాపారము చేయుచున్న సంస్థ మోతిమహల్ థియేటర్సు తరఫున పేర్కొన్న ప్రతివాది రంగా టూరింగ్ టాకీస్ రాజంపేట, కడప జిల్లా మేనేజింగ్ పార్టనరు పైదు అహమ్మద్ సాహెబ్ కు 885-9-11 లు రాబట్టుకొనుటకు దాఖలైన పై దావా ప్రతివాది హాజరు నిమిత్తము 7-2-1953 తేది శనివారము రోజు జడ్జిగారి యెదుట వాయిదా వేయబడినది. ప్రతివాది వాయిదాకు హాజరు కానందున దావా ఎక్స్‌పార్టీగా విచారింపబడునని ఈ నోటీసు యివ్వడమైనది. డి. సూర్యప్రకాశరావు, ఏ. సత్యనారాయణరావు, వాది అడ్వకేట్లు

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

దిగువ వివరించిన పుస్తకములను 1-4-1953 తేదినుండి ఈ సంవత్సరము పన్ను మద్రాసు కార్పొరేషన్ రెవిన్యూ ఆఫీసరుగారి కార్యాలయమందు 5-2-1953 తేది మధ్యాహ్నము 3 గంటలకు మద్రాసు పోర్టు ట్రస్టు, 8వ నెంబరు బిల్డింగు వద్దనుండి తమ ఆఫీసువారు బహిరంగ వేలములో విక్రయింపబడును

వేలము చదరపులకు రెవిన్యూ ఆఫీసరు గారికి వ్రాసి తెలిపికొనవచ్చును

(ఎ) ఫీసు కట్టులు చేసికొనవలసిన పుస్తకములు

1 పెరంబూరు పశువుల కళేబరాలు
2 పెరంబూరు పందుల కళేబరాలు
3 వల్ టాక్సు రోడ్డు వందలి డా॥ సుబ్బయ్య మార్కెట్టులోని తోళ్ళ పుస్తకాలు

(బి) ఫీసికొని పోవు పుస్తకములు

(ఎ నుండి బి) వరకు గల 9 కళేబరాల్నీ పశువుల డిపోల నుండి అవు పేడ తీసివేయుట

రిప్పన్ బిల్డింగ్సు, 31-1 1953 } సి. నరసింహం, కమిషనరు

పెండరు నోటీసు

ఇందువల్ల తెలుపునది ఏమనగా, ఒక హోర్డు పైన పేర్కొనబడిన రూపాలైన్ స్కీము పథకం పట్టింగ్సుతో పాటు ఈ ఆఫీసు వద్ద అమ్మకమున కున్నది దీనికి సీలు వేయడము 28-2-58 తేది మధ్యాహ్నము 4 గంటలవరకు కాకినాడ పోర్టు ఆఫీసువారిచే తీసికొనబడును

పంపుయొక్క వివరములు, అమ్మకము షరతులు పెండరుపత్రము కలవు పెండరు ధారములు ఒక పెట్టెకు రూ 2-0-6 (పేర్లు టాక్సుతో పాటు) చొప్పున కొనుగోలు చేసికొనవలెను కాకినాడ పోర్టు ఆఫీసు వారి వద్ద దొరకును

ఎ. ఎల్. టి. ఎట్టి, 28-1-1953. పోర్టు ఆఫీసరు కాకినాడ (తూర్పు గోదావరి జిల్లా)

'న్యాయ విచారణ త్వరగా జరగాలి'

హైకోర్టు న్యాయమూర్తి కృష్ణస్వామి నాయుడుగారి సలహా

గుంటూరు జనవరి 29 న్యాయమూర్తులు న్యాయవాదులు పరస్పర సహకార కృషితో న్యాయం త్వరగా చేకూరడానికి కృషి చెయ్యాలని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ డబ్ల్యు ఎస్ కృష్ణస్వామినాయుడు గారు నిన్న ఇక్కడ అన్నారు. స్థానిక న్యాయస్థానాల పరిశీలనకై శ్రీ కృష్ణస్వామి నాయుడుగారు ఇక్కడికి వచ్చారు ఆ సందర్భంలో స్థానిక న్యాయవాదుల సంఘంవారు రాయనపనుపనర్పించిన సమ్మాన పత్రానికి సమాధానం చెపుతూ ఆయన ఇంకా యిలా అన్నారు

"ఏ కేసులోనైనా విచారించవలసిన అంశాలను అవసరంగా ఎక్కువ చేసుకోవక, ముఖ్యాంశాలమీద దృష్టి కేంద్రీకరిస్తే కొంత కాలయాపన తగ్గుతుంది సివిల్ ప్రాసిజరు కోడును, క్రిమినల్ ప్రాసీజరు కోడును సంస్కరించి సుదీర్ఘమైన న్యాయ విచారణ పద్ధతిని సూక్ష్మీకరించాలి కుటుంబ విభాగం వంటి తగాదాల నిర్ణయానికి నిర్బంధ పంచాయతీ పద్ధతి ప్రవేశపెడితే బాగుంటుంది అటువంటిపద్ధతి అమలులోకివచ్చేవరకు న్యాయవాదులే ఆపని చెయ్యాలి"

న్యాయ కార్య నిర్వహణ శాఖల విభజనను గురించి ప్రస్తావిస్తూ తమకు తెలిసినంత వరకు విభజన జయప్రదంగా పనిచేస్తున్నదని శ్రీ నాయుడు గారన్నారు ఈవిషయము సమగ్రంగా పరిశీలించడానికి ఒక ఉపసంఘం నియమించబడిందనీ, సబ్ డివిజనల్ మేజస్ట్రేట్లు బాగానే పనిచేస్తున్నారనీ, జ్యూడిషియల్ మేజస్ట్రేట్ల పని అంత సంతృప్తికరంగా లేదనీ ఆ సంఘం తెలియజేసిందనీ శ్రీ నాయుడుగారు వివరించారు

ఆంధ్ర హైకోర్టును గురించి ప్రస్తావిస్తూ ఆ విషయంగురించి మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు శ్రీవాంచూ గారితో సమగ్రంగా చర్చించారనీ, న్యాయవాదుల కోరికలు, పార్టీల సౌకర్యాలు, మద్రాసులో ప్రస్తుతం వ్యాయవాద వృత్తి చేస్తున్న వారి అభిలాష శ్రీ వాంచూకు తెలియజేయబడినవనన్నారు (స్వ వి)

అమలాపురం జడ్జికి విద్యార్థులు విందు

అమలాపురం, జనవరి 29: అమలాపురం పబ్లిక్ జడ్జి శ్రీయువారాయణరావుగారు బళ్ళారికి బదిలీ అయిన సందర్భంలో స్థానిక న్యాయవాదుల సంఘంవారాయన గౌరవార్థం విందుచేశారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ పి. పద్మనాభం నాయుడు, శ్రీ బి. ఎస్. శాస్త్రిగారలు శ్రీ వారాయణరావుగారి గుణగణాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు క్రొత్తగా అమలాపురంజడ్జిగా నియమించబడిన శ్రీ బి. భాస్కరరాజుగారు కూడా యీ విందులో పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ బె. సత్యనారాయణమూర్తిగారి కృతజ్ఞతాభివందనలతో సమావేశం సమాప్తమయింది స్థానిక జూనియర్ కార్పొరేషన్ క్లబ్బువారుకూడా శ్రీ వారాయణరావుగారి గౌరవార్థం విందు చేశారు ఆందర్భాన జరిగిన సమావేశంలో శ్రీ వారాయణరావుగారి శక్తి సామర్థ్యాలను గురించి డాక్టరు ఎ పెరిశాస్త్రిగారు ప్రసంగించారు క్లబ్బు కార్యదర్శి శ్రీ ఎమ్. వెంకటరాజాగారి కృతజ్ఞతాభివందనలతో సమావేశం ముగిసింది (స్వ వి)

సత్తెనపల్లి తాలూకా కోఆపరేటివ్ యూనియన్ డైరెక్టర్ల ఎన్నిక

సత్తెనపల్లి, జనవరి 26 ఈ నెల 24 వ తేదీన శ్రీ లక్ష్మీటాకీసులో శ్రీ దొడ్డా గంగిరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సత్తెనపల్లి తాలూకా కోఆపరేటివ్ సమావేశంలో క్రొత్త సంవత్సరానికి అధ్యక్షులుగా డాక్టర్ రత్నాకరం శ్రీనివాసాచార్యులు, కార్యదర్శిగా శ్రీపాటిబండ్లగిరిరావు, డైరెక్టర్లుగా శ్రీయుతులు దొడ్డా గంగిరెడ్డి, బొందలపాటి వీరయ్య అవుల పిచ్చిరెడ్డి, జేగల చినకోటయ్య చిల్కా ఇసాక్ గారలు ఎన్నికయినారు సమావేశానంతరం కార్యదర్శి, బ్యాంకు డైరెక్టరను శ్రీ కత్తెరరాములుగారు పుష్పమాలాలంకృతులంజేసి గౌరవించారు (స్వ వి)

తిరుపతి తమిళ సంఘం

తిరుపతి, జనవరి 30: చిత్తూరు జిల్లా తమిళ వాయకులు ఈ వేళ తిరుపతి వచ్చారు ఆంధ్రరాష్ట్రం విషయంలో తిరుపతిలోని తమిళుల అభిప్రాయాలను ప్రకటించడానికై ఇంతకుముందిక్కడ యేర్పడ్డ తమిళ సంఘ వాయకులతో వారు సంప్రతింపులు జరిపారు. ఆ తమిళ సంఘానికి శ్రీ ఆర్ జి మునిరత్నం ముదలియార్ అధ్యక్షులు పురపాలక సంఘ సభ్యులు శ్రీ కె. వి. ఆర్ వీరప్పన్ కార్యదర్శి, శ్రీ ఎస్ వి ఎస్ తింకలింగాలు సహాయకార్యదర్శి స్వ వి.

వినుకొండ తాలూకాలో క్షామం

జిల్లా కలెక్టరుకు పలువురు ప్రముఖుల సంయుక్త విజ్ఞాపన

వినుకొండ, జనవరి 27 వినుకొండ తాలూకాలో కరువు పరిస్థితులను స్వయంగా తెలుసుకునే నిమిత్తం గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎ కృష్ణస్వామి గారు ఇటీవల యిక్కడికి వచ్చిన సందర్భంలో కమ్యూనిస్టేతర పక్షాల తరపున శ్రీయుతులు భాస్కరుని జగన్నాథరావు, కుడుపెల్ల సీతారామాంజనేయులు, ముత్తినేని కోటయ్య బండా సుబ్బారావు, పాలడుగు ఆదినారాయణమూర్తిగారలు యీ తాలూకాలో వర్షాభావంవల్ల యేర్పడ్డ కరువు పరిస్థితులను రైతులు అగచాట్లను వివరించి శ్రీ కలెక్టరుగారికి ఒక సంయుక్త విజ్ఞాపన అందచేశారు

ఈ తాలూకాను కరువు ప్రాంతంగా పరిగణించి, శిస్తు రెమిషన్ ఇప్పించాలనీ, బాకీల వసూలు వాయిదా వెయ్యాలనీ, గంజికేంద్రాలు ఇతోధికంగా నెలకొల్పాలనీ, కరువు పనులు ప్రారంభించి కూలీలకు సహాయపడాలనీ ఆ విజ్ఞాపనలో వారు కొన్ని సూచనలు చేశారు ఆయా విషయాలను సావధానంగా పరిశీలించి తగు సహాయం చేయగలనని శ్రీ కలెక్టరుగారు వారికి సమాధానం చెప్పారు

దర్శి తాలూకాలో కరువు

ప్రభుత్వానికి రైతుసంఘం సహాయ కార్యదర్శి విజ్ఞప్తి

దర్శి, జనవరి 30 దర్శితాలూకాలో ఈ సంవత్సరంకూడా కరువుపరిస్థితులు విపరీతమవుతున్నవేగాని తగ్గడం లేదనీ, పంటలు బాగాదెబ్బతిని ప్రజలు చాలా బాధపడుతున్న పరిస్థితులలో కరువు నివారణ పనులను ఆపివేయడం చాలా అన్యాయంగా వున్నదంటూ దర్శి తాలూకా రైతుసంఘం సహాయ కార్యదర్శి శ్రీ ఎన్ బయ్యపరెడ్డి గారొక ప్రకటనచేశారు

ఈ తాలూకా పరిస్థితులను ప్రభుత్వంవారు వెంటనే సక్రమంగా పరిశీలించి రైతులకు శిస్తురెమిషన్ ఇప్పించాలనీ, గంజికేంద్రాలు ఆలస్యమవ్వడం నిందగా లోగడ ఇచ్చిన ఉత్తరువులను అమలుపరిచి ఇతోధికంగా గంజికేంద్రాలు నెలకొల్పాలనీ, కరువునివారణ కార్యక్రమాలను అమలు జరపడంద్వారా ప్రజలకు సహాయపడాలని శ్రీ బయ్యపరెడ్డిగారు ఆ ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

గుంటూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంకు

తెనాలి, జనవరి 28 గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పర్యవేక్షణ సమావేశం మద్రాసు శాసన సభ్యులు శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతన ఈ నెల 25 వ తేదీన జరిగింది 1951-52 వ సంవత్సరపు పరిపాలనా నివేదికను ఆ సమావేశంలో ఆమోదించారు. (స్వ వి)

రొంపేరు బంజరు భూముల పంపిణీ

హరిజనులకు ప్రాధాన్యం ఇవ్వాలని అభ్యర్థన

గుంటూరు, జనవరి 29: రొంపేరు బంజరుభూములను రైతులకిచ్చే సందర్భంలో జిల్లాలో భూమిలేని హరిజనులకు తగినంత ప్రాముఖ్యమివ్వాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ జిల్లా హరిజన సంక్షేమసంఘం సమావేశంలో యీరోజ తీర్మానించారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎ కృష్ణస్వామిగారు ఈసమావేశానికి అధ్యక్షతవహించారు.

ప్రభుత్వాధీనంలోని హిందూదేవాలయ ధర్మాదాయశాఖ యాజమాన్యంలోగల దేవాలయాలకు చెందిన భూములను జీరాయితీకిచ్చే సందర్భంలో జిల్లాలోని హరిజనులకు ప్రాముఖ్యం ఇవ్వవలసిందిగా అయా దేవాలయాలకు చెందిన ధర్మకర్తలను ఆదేశించవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు.

పట్టాభూములను ప్రభుత్వంకొని ఇండ్లు కట్టుకొనేనిమిత్తం తిరిగి వాటిని హరిజనులకు ఇవ్వనున్నది అటువంటి స్థలాలలో ఇండ్లుకట్టుకు సేటందుకుగాను హరిజనులకు కొంత ధనం మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ వేరొకతీర్మానం చేశారు

వరదబాధితుల సహాయసంఘం

వరదబాధితులకు ప్రభుత్వంచేసే సహాయ కార్యక్రమాన్ననుసరించి పెదకొండూరు గ్రామంలో 229 మందికి తెనాలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు ఇటీవల నివేశస్థలాలనిచ్చిన చర్యను జిల్లా వరదబాధిత సహాయ సంఘ సమావేశంలో యీరోజ అభినందించారు ఈ సమావేశానికుడాజిల్లా కలెక్టరు శ్రీ ఎ కృష్ణస్వామిగారు అధ్యక్షత వహించారు ప్రస్తుతం ఇండ్లులేక ఇబ్బందిపడుతున్న మరి 29 మందికి తలకు 250 రూపాయలు ఇవ్వాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించారు. వరదబాధితుల సహాయానికిగాను ఈ సంఘాధ్యక్షులు ఇంతవరకు చేసిన మరికొన్ని పనులనుకూడా యీ సమావేశంలో అభినందించారు (స్వ వి)

కావలి కళాశాలలో వైజ్ఞానికోత్సవాలు

విద్యార్థులచే నాటికల ప్రదర్శనలు

కావలి, జనవరి 28 కావలి కళాశాలలో యీనెల 23 వ తేదీనుంచి 26 వ తేదీవరకు విజ్ఞాన శాస్త్రోత్సవాలు జరిగినవి వివిధ హైస్కూళ్లు కాలేజీలకు చెందిన విద్యార్థులు ఈపుత్సవాలలో పాలుగొన్నారు 23 వ తేదీన కావలి కళాశాల విద్యార్థులు 'ఎవరి దొంగ' అనే నాటికను, నెల్లూరు కళాశాల విద్యార్థులు 'వాస్తవం' అనే నాటికను ప్రదర్శించారు 24 వ తేదీన బుచ్చిరెడ్డిపాళెం విద్యార్థులు 'వాపస్' అనే నాటికను, కావలి హైస్కూలు విద్యార్థులు 'పేదమనిషి' అనే నాటికను ప్రదర్శించారు 25 వ తేదీన సూళ్లూరుపేట హైస్కూలు విద్యార్థులు 'భీమ' అనేనాటికను ఒంగోలు విద్యార్థులు 'ప్రగతి' అనే నాటికను ప్రదర్శించారు 26 వ తేదీన కావలి కళాశాల విద్యార్థులు 'ఎస్ జి వో' అనే నాటికను 'సర్వంట్స్ ఆఫ్ పబ్లిక్' అనే ఇంగ్లీషు నాటికను ప్రదర్శించారు

ఈనాటక ప్రదర్శనలలో తమవంతు నాటికలను బాగా ప్రదర్శించినందుకు పేషధారణ అద్భుతంగా వున్నందుకు నాటికలను బాగా డైరెక్టు చేసినందుకు సూళూరుపేట హైస్కూలు విద్యార్థులకు మూడుకప్పులు బహూకరించారు

తెనాలి బట్టలవర్తక సంఘం

కొత్త కార్యవర్గం ఎన్నిక

తెనాలి జనవరి 28: ఈనెల 24 వ తేదీన శ్రీ ఊటుకూరి ఉపేంద్ర గుప్తగారి అధ్యక్షతన తెనాలి బట్టలవర్తక సంఘం వార్షిక సమావేశం జరిగింది సంఘ కార్యదర్శి శ్రీ పెనుగొండ రంగారావుగారు ఆయ వ్యయాలను సమావేశంలో చదివి వినిపించిన తరువాత, సంఘాభివృద్ధిని గురించి బట్టల వాణిజ్యానికి సంబంధించిన కష్టనిష్టురాలను గురించి శ్రీయుతులు పందిపాటి వెంకటనారాయణ, గొల్లపూడి సత్యనారాయణ, కూచిమంచి కోటేశ్వరరావు ఇన్‌కంటాక్సు ఆఫీసరు శ్రీ పి ఆర్ లోకనాథం, గాలి కృష్ణమూర్తి, కొత్తపల్లి రంగారావు, బి పానకాల రావు గారలు ప్రసంగించారు తదుపరి క్రొత్త సంవత్సరానికి శ్రీయుతులు ఇమ్మడి వెంకటనరసయ్య, చుండూరి సత్యనారాయణగారలను అధ్యక్షులుగాను, శ్రీయుతులు పెనుగొండ రంగారావు, కొత్తూరి వెంకటేశ్వర్లు గారలను కార్యదర్శి సహాయ కార్యదర్శులుగాను, శ్రీయుతులు కొత్తపల్లి రంగారావు, నూనె వాసుదేవమూర్తి, దేవతి వెంకటస్వామి, కూచిమంచి వేద్రి, కూనిశెట్టి వెంకటరావు, గ్రంథి సుబ్బారావు, కోట పుల్లయ్యగారలను కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకొన్నారు (స్వ వి)

తెనాలి పురపాలక సంఘ నిర్ణయం

ప్రభుత్వంవద్దకు ప్రత్యేక రాయబారం

తెనాలి, జనవరి 28 తెనాలి పురపాలకసంఘం అధ్యక్షతన అత్యవసరంగా జరుగవలసిన వివిధ కార్యక్రమాలకు కావలసిన ధనంకోసం లోగడ యీ పురపాలక సంఘంవారు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్నారు వాటితోపాటు మరికొన్ని ప్రజా సౌకర్యాభివృద్ధి కార్యక్రమాలకు కూడా కావలసిన అప్పుకు నిమయమై యీ పురపాలకసంఘం తరపున ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికై శ్రీయుతులు అవుల గోపాలకృష్ణమూర్తి, చైర్మన్ పన్నపనేని వెంకట్రావు, రాచిచిన అమ్మయ్య టి ఎస్ బారాయణమూర్తి గారలను మద్రాసు పంపించాలని ఇటీవలజరిగిన పురపాలకసంఘం అత్యవసర సమావేశంలో తీర్మానించారు (స్వ వి)

రాజమండ్రి తాలుకాలో నీటిఎద్దడి

రాజమండ్రి, జనవరి 28 జీవనదియైన గోదావరి పారుతున్న రాజమండ్రి తాలూకాలోకూడా రాజమండ్రి నీళ్ళకు ఎద్దడి ఏర్పడుతున్నది వర్షాభావం వల్ల పంటలు పాడైపోయినవి పెద్దపెద్ద చెరువులు అప్పుడే ఎండిపోయినవి పాగాసుపంట కూడా దెబ్బతినిపోయింది పచ్చిగడ్డి మచ్చుకు కూడా కనిపించడంలేదు విశాఖపట్నం జిల్లాలలో లోగడ వచ్చిన కరువు వంటి కరువు రాజమండ్రి తాలూకాలో ప్రస్తుతం రగల ప్రమాదం కనిపిస్తున్నదని, వెంటనే తగు పరిస్థితులను పరిశీలించి తన్నివారణకు కృషి చేయవలసిందిగా ప్రభుత్వానికి శ్రీయుతులు డి కనకదుర్గం, సిచ్చిపాల కొండయ్య, సుబ్బారావు గారలు గోకవరం నుంచి విజ్ఞప్తిచేస్తున్నారు

న్యూఢిల్లీ, జనవరి 31 భారత ప్రభుత్వం దాల్మియా సిమెంటు కంపెనీకి రూ 1,36,620/ గ్రాంటు ఇచ్చారు ఇందులో రూ 54 640/ లు పబ్లిసిటీ మినహాయింపు తిరుచిరాపల్లి జిల్లాలోని దాల్మియాపురంలో కార్మికులకు నివాసాలు కట్టించేందుకు ఇది మంజూరు చేశారు

ఆంధ్రులకు ఎందులోను లోటులేదు

ఆంధ్రాభ్యుదయోత్సవాలలో పలువురు ప్రముఖుల ఉద్బోధ

గుంటూరు, జనవరి 29: ఆంధ్రులకు గత చరిత్ర మహోజ్వలమైనది భవిష్యత్తులోకూడా వారిచరిత్ర గతంలో కంటే ఉజ్జ్వలంగా వుండగలదు అని స్థానిక హిందూ కళాశాలలో జరుగుతున్న ఆంధ్రాభ్యుదయోత్సవాలకు విన్న పాయంకలం అధ్యక్షతవహిస్తూ ఆంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ సుళ్ళపల్లి పున్నయ్యశాస్త్రిగారన్నారు.

మద్రాసు శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ విజయరాజకుమార్ గారు కూడా ఆంధ్రాభ్యుదయాన్ని గురించి ఆ సమావేశంలో తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు

ఆంధ్రులకు వస్తుసంపద, శక్తిసామర్థ్యాలు పుష్కలంగా వున్నవనీ, ఆంధ్రజాతి భవిష్యత్తు నిశ్చయంగా మహోజ్వలంగా వుండగలదనీ శ్రీ పున్నయ్యశాస్త్రిగారు తమ ప్రసంగంలో ఉద్బోధించారు ఆంధ్ర రాజధాని విషయంగురించి ప్రస్తావిస్తూ ప్రస్తుతం ఆంధ్రలో రాజధానికి తగ్గ పెదపట్టణం యేమీలేదని ఆంధ్రులు బాధపడి వలసరంలేదనీ, కృష్ణానదికి దక్షిణాన గుంటూరు వరకు ఆంధ్ర రాజధానికాతగ్గ పట్టణం నిర్మించుకోవచ్చునని శ్రీశాస్త్రిగారు తమ ప్రసంగంలో సూచించారు ఇందుకు తాము కూడా సుముఖులమేనని రాయలసీమవారు అన్నట్లు శ్రీశాస్త్రిగారు తమ ప్రసంగంలో అన్నారు

ఆంధ్రసంస్కృతికి కేంద్రమైన ఒక చోట ఆంధ్రులకే ఆంధ్ర రాజధాని నిర్మించుకుంటే మన సంస్కృతి విరాజిల్లే అవకాశాలు పెంపొంద గలవనీ, బోధనాక్రమము, పరిపాలన తెనుగులో జరుగకపోతే ఆంధ్రరాష్ట్రం వచ్చినా ప్రయోజనం లేదనీ, పారిశ్రామికంగా ఆంధ్రదేశం అభివృద్ధి చెందకపోతే ఆంధ్రరాష్ట్రం నిరుపయోగకరమనీ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తమ ప్రసంగంలో వివరించారు విద్యార్థులద్వారా ఎప్పుడూ పుష్కలాలమీద పడిండటం మంచిది కాదనీ, తాము తెలుసుకొన్న శాస్త్ర విజ్ఞానాన్ని దేశాభ్యుదయానికి విద్యార్థులు వినియోగించాలనీ కూడా శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఉద్బోధించారు

తరువాత శ్రీ విజయరాజకుమార్ గారు ప్రసంగిస్తూ పరిశ్రమలతో పాటు వ్యవసాయాన్ని కూడా అభివృద్ధిచెయ్యాలనీ, పల్లెలకూ, పట్టణాలకు నడుమ నేడున్న అంతరాలను సమన్వయం చెయ్యాలనీ అన్నారు నేడు నిత్యజీవితంలో ఆశనిపిస్తున్న వైరుధ్యాలన్నిటినీ సమన్వయం చెయ్యడానికి విద్యార్థులు కృషి చెయ్యాలని కూడా ఆయన ఉద్బోధించారు (స్వ వి)

పశ్చిమ గోదావరిజిల్లా గ్రామాభివృద్ధి సంఘం

రాజుపోతేపల్లికి రోడ్డు వేయడానికి నిర్ణయం

ఏలూరు, జనవరి 30 పశ్చిమగోదావరిజిల్లా గ్రామాభివృద్ధిసంఘ సెలవరి సమావేశం నిన్న పాయంకాలం గోపన్నపాలెంలో డిప్యూటీ కలెక్టర్ జనాబ్ కె ఎం పర్దార్ ఖాన్ గారి అధ్యక్షతన జరిగింది

దెందులూరు కేంద్ర గ్రామాభివృద్ధి శాఖాధికారి శ్రీ పి కాలకృష్ణగారు, పోలవరం కేంద్ర గ్రామాభివృద్ధిశాఖాధికారి శ్రీ పి కృష్ణమూర్తిగార్లు తమ తమ అధీనంలోని బ్లాకులలో గత మాసంలో జరిగిన కృషిని వివరించారు

అధ్యక్షులు, జిల్లా కలెక్టరు తమ డిసెంబరి గ్రాంటులోనుండి రు 800 హరిజన బాలురకు పలకలు, పుస్తకములూ పంచే నిమిత్తం మంజూరు చేశారని తెలిపారు

శ్రీ ఇందుమూరి సత్యనారాయణగారి నూతనమోద కమిటీవారు, యిదివరలో పడ్డపట్లకు నూతనముగా వేయ నిర్ణయించిన రోడ్డుకు గ్రాంటు చేయబడిన మొత్తం రద్దుచేసి, ఆమొత్తాన్ని రాజుపోతేపల్లికిరోడ్డు వేయడాని కుపయోగించడానికి నిర్ణయించారు స్వ వి

చింతూరు ప్రాంతంలో పెదపులి వధ

భద్రాచలం, ఫిబ్రవరి 1: మారేడుమాంసానికి అలవాటుపడ్డ ఒక పెద్దపులిని, స్థానిక షికారీ సహాయంతో స్పెషల్ పాయధ పోలీసువారు యిటీవలే ఓగిలోటబడ్డ చంపేశారు ఈ పులి ఘటనూరు పెలకోలలు గా యీ తాలూకా చింతూరు ప్రాంతంలో జనజీవితాన్ని భీతిల్లచేస్తున్నది ఇంతవరకూ 6గురు మనుష్యులను పొట్టను పెట్టుకొన్నదట. ఈ పులిని చంపిన వారికి 300 లు బహుమానం యివ్వబడునని కూడా ప్రభుత్వంవారు ప్రకటించినట్లు తెలుస్తున్నది ఇంతోటుగురు మనుష్యులను కూడా పులి భక్షించినట్లు తెలియవచ్చింది అందువల్ల ఆంధ్రలోపులి కూడా ఆ ప్రాంతంలో తిరుగుతున్నట్లు అనుమానిస్తున్నారు.

అన్నవస్త్రాల సమస్య ప్రాధాన్యం

హైద్రాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారి ఉద్బోధ

హైదరాబాదు, ఫిబ్రవరి 1: ప్రభుత్వం తలపెట్టే ప్రజాయోగక్షేమ ప్రణాళికలో దేనిలోనైనావరే, అన్నవస్త్రాల సమస్యకు తక్కిన అన్నిటికన్నా ప్రాముఖ్య మివ్వాలని హైదరాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు ఇవాళ ఇక్కడ ఉద్ఘాటించారు గోపనపల్లి మైదానంలో ఇవాళ ఉదయం జరిగిన ఒక ఉత్సవాన్ని ఆయన ఉపక్రమించారు. బిదలకూ, వికలాంగులకూ 10 వేల పాతిబట్టలు పంచిపెట్టారు

మేయరు కూడపాటి భాగుమంతరావుగారు ఈ వస్త్రప్రధాన సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్పొరేషన్ పభ్యుడైన యస్ గంగారాంగారి పూనికపై పురజనులు ఈ పాతిబట్టలన్నిటినీ పేరికించారు

నడిచే ఓపికకూడా లేకపోగా రిక్షాలో తీసుకొని వచ్చిన ఒక వికలాంగ వృద్ధురాలికి ఒక చీరదానం చేయడంతో ముఖ్యమంత్రి యీ ఉత్సవానికి ఉపక్రమణ జరిపారు అటు తర్వాత అల్కీరు ముఖ్యమంత్రి హరిభాయ్ ఉపాధ్యాయగారూ, తక్కిన మరి కొందరు పురప్రముఖులూ ఆయన వరవడిని అందుకున్నారు

ఆకలి గొన్నవానికి కడుపునిండా అన్నమూ, కట్టుబట్టలేని దిగంబరునికి ఒంటినిండా బట్టా లభించేటంతవరకూ మన స్వాతంత్ర్యం సంపూర్ణం కాజాలదని ముఖ్యమంత్రి చెప్పారు. పాతిబట్టలు సేకరించి నిరుపేదలకు పంచిపెట్టడానికున్న ఈ యోచన చాలా బాగున్నదని మెచ్చుకొన్నారు. ఈ వస్త్ర సమస్యను ఇది అంతా తీర్చలేకపోవచ్చునుగానీ మరీ అవసరమున్న కొందరికైనా ఇది కొంతమట్టుకన్నా సాయపడగలదని చెప్పారు హైదరాబాదు ప్రజలు చూపెట్టిన ఈ దృష్టాంతాన్ని జిల్లాలలోని ప్రజలున్నూ అనుసరింపగలరని ఆశిస్తున్నట్లుకూడ ఆయన చెప్పారు. (స్వ వి)

దేశాభివృద్ధి కృషిలో ప్రజలు తోడ్పడాలి

వరంగల్లు కోయజాతి సభలో దుర్గాబాయిగారి ఉద్బోధ

వరంగల్లు, ఫిబ్రవరి 1: ప్రజలు వారివారిబాధ్యతలను గ్రహించి, దేశాభివృద్ధి కార్యక్రమాలలో శక్యానుసారం తోడ్పడితేనే రామరాజ్య స్థాపనకు వీలుపడుతుందని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ గారు అశోక వరకు-పురవరావాప కేంద్రంలో నేడు జరిగిన కోయలసభయందు ఉపన్యసిస్తూ చెప్పారు

ప్లానింగుమంత్రి వల్లూరి బసవరాజు, హోంమంత్రి దిగంబరరావు బిందూ గార్లుకూడ ఆ మీటింగుకు వెళ్లారు జిల్లా కలెక్టరు శ్రీ జేకపాండే, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ బి పి నాయుడు, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి మొదలైన అధికారం అనధికార ప్రముఖులు ఆయనకు స్వాగతమిచ్చారు

దుర్గాబాయిగారు గ్రామ ప్రైమరీ పాఠశాలకువెళ్ళి పరిశీలించారు పాడుబడిలో ఉత్తములనిపించుకొన్నవారికి బాగుకట్లను బహూకరించారు ప్రజల్లో వ్యాపించియున్న నిరక్షరాస్యతనూ, దారిద్ర్యాన్నీ రూపుమాపుటకు ప్రభుత్వం దృఢనిశ్చయం చేసుకొన్నారని చెప్పారు ఇప్పుడున్న పంథు దురాచారాలూ, అన్యాయాలూ పోతేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు ఇలాంటి కాలనీలు ఇంకాకొన్ని నిర్మించడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని ప్రజలకు హామీయిచ్చారు ప్రజలు చెప్పుకొన్న కష్టనిష్ఠురాల నన్నిటనీ సావధానంగా విన్నారు వాటిలోనైనా పాయం తిప్పకచేస్తానన్నారు తిరువాత ఒక జానపదనాట్యాన్నికూడ తిలకించారు అటులేపిమ్మట వల్లభనగరమునే మరొక పాంథిక సేవా కేంద్రానికికూడ వెళ్లి చూచివచ్చారు (స్వ వి)

మందులధరలు

మదరాసు, జనవరి 31: దిగువ పేర్కొన్న మందులు గరిష్ఠ చిల్లర ధరలు ఈ విధంగా సవరింపబడినవి

1 సికాఫార్మా లిమిటెడ్, బొంబాయి ఫార్మాసిబజాల్ 30 బిళ్లలు రూ 2 14-0 ఫార్మాసిబజాల్ 200 బిళ్లలు రూ 34 10 0

2 అలెన్ అండ్ హంబరీస్ లిమిటెడ్ పెనిసిలిన్ జోజాడ్ రబ్బర్ 72" × 4" (1 స్ట్రిప్) రూ 6 0 0

3 బరోస్ వెల్‌

హైద్రాబాదులో భూసంస్కరణల బిల్లు

మంత్రివర్గం చర్చ తుదిస్వరూప నిర్ణయం

హైద్రాబాదు ఫిబ్రవరి 1 హైదరాబాదు మంత్రి వర్గంవారు నిన్నటి దినం సమావేశమై భూమి సంస్కరణల కలుకు తుదిస్వరూపం ఇచ్చారు ఈ బిల్లు ఈ నెల కడపటి వారంలో ప్రారంభం కానున్న హైద్రాబాదు శాసనసభ బడ్జెట్ సమావేశంలో చర్చకు వస్తుంది

పాలీనా యా 8600/ రాబడి ఇచ్చే భూమి ప్రమాణాన్ని గరిష్ఠ మతంగా నిర్ణయించడం ఈ బిల్లులోని ముఖ్య విశేషం ఎన్ని కరాలయి లేక ఆదాయాన్ని వ్యగలదో నిర్ణయించడానికి ఈ బిలు ప్రకారం ఒక భూమి విచారణ సంఘం కూడ నియమింపబడుతుంది

రేడియో

గురువారం, ఫిబ్రవరి 5 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15నుద రాగు (బి) పలె 7 30 మద్రాస్ పలె తి ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) పలె 1 30 మద్రాసు (ఎ) పలె 1-40హిందీలో వార్తలు 1 50 తెలుగున వార్తలు 2 మద్రాసు (బి) పలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థు కు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 ట కె యశోదాదేవి (గాత్రం) 5-50 ఈమని వెంకటసుబ్బారావు వీణ 6 10 పౌనిక ప్రకటనలు వాతావరణం 6-15 సంగీతశ్రుతి 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7 15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 గానసుధ (రి) 7 45 హాముదాయ కాళివృద్ధి కార్యక్రమం (ప్రసంగం) మూగంట భాషిసిదు 8 టి కె యశోదాదేవి (గాత్రం) 8-30 ఈమని వెంకటసుబ్బారావు వీణ 9 ఆంగ్లమున వార్తలు 9 15 గీతావళి ఎం దుర్గాప్రసాద్

మద్రాసు (ఎ)

ఉ॥ శాస్త్రీయసంగీతం 7-15 తమిళమున వార్తలు టి కె రంగనాథన్ కి ఆంగ్లమున వార్తలు

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మహిళామండలి 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వార్తలు 2 10 మద్రాసు(బి)పలె 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4 30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5 30 కె బి మలయ్య వాద్యవృందం 6-0 ఆంగ్లమున వా 6-5 పౌనిక ప్రకటనలు వాతావరణం వాణిజ్యవార్త (ఆంగ్లం) 6-15 ఎస్ జయలక్ష్మి 7 0 శాస్త్రీకచేరి నిలయ విద్వాంసుడు 7 15 తమిళమున వా 7 30 ఇండియా మిల్ సైరదు (తమిళ ప్రసంగం) 7 45 మద్రాసు (బి) పలె 8-15 రాగం తానం పల్లవి మహారాజపురం విశ్వనాథయ్యర్ 9 0 ఆంగ్లమున వార్తలు 9 15 "వింటర్ స్ప్రింగ్" ప్రేమగీతాలు హరిం ద్ర నాథ్ చటోపాధ్యాయ (ఆంగ్లం) 9 30 మద్రాసు (బి) పలె 10-0 పాశ్చాత్య సంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ॥ 7-0 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (ఎ) పలె

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 0 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా 1 40 గీతమాలిక (రి) 1-50 తెలుగున వా 2-0 డిబ్రూబా నిలయ విద్వాంసుడు 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు 4 0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు 4-30 మద్రాసు (ఎ) పలె

సా॥ 5-30 మద్రాసు (ఎ) పలె 6 15 వీణ (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 0 తెలుగున వా 7-15 గ్రామసుల కార్యక్రమం 7-30 విదేశీ పెట్టుబడుల ద్వారా భారతదేశంలో తయారైన (ప్రసంగం తెలుగు బొమ్మయాటలు) 7-45 7 45 పాప్ అల్బమ్ (రి), 8 తరళ జానపదగేయాలు, 8 15 మద్రాసు (ఎ) పలె, 9-30 ఎస్ రామమూర్తి (గాత్రం) 10 శ్రోతలు కోరిన పాటలు

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 శాస్త్రీయసంగీతం, 7-30 కె పటరాజన్, 8 ఆంగ్లమున వా॥, 8-15 హిందీలో వా॥, 8 30 మా రిక్రియేషన్ మాత్యూస్: గీత్ 8 40 శ్యామలాదేవి ఖయాల్ ఠుమ్రీ, 9 జహూర్ అలీ, సాఫీ కవాలీ

మ॥ 12-30 భక్తిరస (రి), 12-50 మరాఠీలో వా॥, 1 శ్రీసంహార్ (శ్రీల కార్యక్రమం), 1 30 లాలీ పాటలు (రి), 1 40 బడ్జుబచ్చం (రి) 1 50 తెలుగున వా॥

సా॥ 5-30 బాలవినోదం (పిల్లల కార్యక్రమం), 6 జహూర్ అలీ, సాఫీ, కవాలి, 6-10 పౌనిక ప్రకటనలు 6-15 గ్రామసీమ, 7 తెలుగున వా॥, 7-15 జహూర్ అలీ, సాఫీ, కవాలీ, 7 25 శ్యామలాదేవి ఖయాల్ దుర్గ, 7 45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥, 8 15 ప్రసంగం (ఉర్దూ) 8-30 మా రిక్రియేషన్ మాత్యూస్ గీత్ 8-40 శ్యామలాదేవి ఖయాల్ బసంతం, 9 ఆంగ్లమున వా॥, 9-15 టి. జి. నీత

ధర్మవరం దొమ్మీ కేసు

ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ

అనంతపురం ఫిబ్రవరి 1: జిల్లా సెషన్స్ జడ్జి, డి. ఆర్ వెంకటకృష్ణయ్యర్ గారు విచారిస్తున్న ధర్మవరం దొమ్మీ కేసులో యింతవరకూ, ప్రాసిక్యూషన్ తరపున 29 మంది సాక్షులను విచారించారు (9 మంది సాక్షుల విచారణ లోగడ ప్రకటించారు) ఈ సాక్షులు చెప్పిన విషయాల సారాంశం ముదాయాలు, నామా లక్ష్మీనారాయణగారి ఆరాంటు పుస్తకాలను కాశీయటకు ఋణాలు పరిష్కారమైనట్లు ఆయన వద్దనుంచి రశీదులు పొందుటకు, కడపట ఆయనను హత్య చేయుటకు,అనంతపురంలోనూ,మాల్యవంతం గ్రామంలోనూ కుట్రపన్నినారని ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, ప్రాసిక్యూషన్ మొదటిసాక్షి అయిన, నామా లక్ష్మీనారాయణగారికి దొమ్మీ సందర్భంలో కలిగిన గాయాలను గురించి చెప్పారు మరికొందరు ప్రభుత్వోద్యోగులు రోడ్డు ట్రాఫిక్ బోర్డు సమావేశం మినిట్స్ను ప్రాసిక్యూషన్ మొదటిసాక్షి ఎముకలు విరిగినట్లు చూపుటకుతీసిన ఎక్స్‌రేఫిల్మ్‌లను ఫైలు చేశారు

ప్రాసిక్యూషన్ మొదటిసాక్షియగు నామా లక్ష్మీనారాయణగారి పినతండ్రి చిన్న నరసింహం, దొమ్మీ సందర్భంలో, ఆడవాళ్లు, తదితరులు కేకలు వేస్తుండగా, ఆ కేకలువిని, తాను కొందరితో కలిసి కేకలు వేస్తు బయటకు వచ్చానని, లోపలకు వెళ్ళిచూడగా, నామా లక్ష్మీనారాయణగారికి నారాయణ తిరిగినట్లు చూచానని, 2, 3 ముద్దాయిలను తాము చూచినట్లు, యింట్లో ఆడవాళ్లు తనతో చెప్పారని, కోర్టువారికి తెలియజేశారు.

అనంతపురంలో కుట్ర

జ్వాలా పెద్దిరెడ్డి తిరపాత్యంలో బస్సుసూటుకు తిను పెట్టుకొన్న ధరఖాస్తు 11 2 52 సమావేశంలో చర్చించబడునని, రోడ్డు ట్రాఫిక్ బోర్డువారి నుండి నోటీసురావడంచేతి ఫిబ్రవరి 10 వ తేదీ సాయంకాలమే అనంతపురం వచ్చానని, రోడ్డుట్రాఫిక్ బోర్డు సభ్యుడు ఈ కేసులో మొదటిముద్దాయి అగు జి వెంకటరెడ్డిగారి ఇంటికి యీ దరఖాస్తుసందర్భంలో వెళ్ళానని వెంకటరెడ్డిగా రింటివద్ద బస్సుసూటు కోసం దరఖాస్తు పెటుకొన్న ఎ కిష్టప్ప అను మరొకవ్యక్తిని కలుసుకున్నానని తాను అర్ధరాత్రి 2, 4, 10 ముద్దాయీలతో కలిసి వెంకటరెడ్డిగారింట్లో భోజనంచేశానని, గన్నా సుబ్బయ్య అనేవ్యక్తికూడా ఆ ఇంటికి వచ్చాడు కాని ఆయన లింగధారికాకపడం వల్ల అక్కడ భోజనంచేయలేదని భోజనానంతరం సినిమాకుబయ్ 3 గంటల సేపట్లో తిరిగివచ్చానని చెప్పాడు మొదటిముద్దాయి అగు వెంకటరెడ్డిగారి ఇంటివరండాలో పడుకొనబోతుండగా తనకు లోపలపూజ వినిపించిందనీ, ఎన్నికలో ఓడిపోవుటకు ప్రాసిక్యూషన్ మొదటిసాక్షి నామా లక్ష్మీనారాయణ కొరకుడని, అప్పులు చెల్లించాలని లేకపోతే జావాలు వేస్తానని బెదిరిస్తున్నానని ఒకరికొకరు చెప్పకొంటు, నామా లక్ష్మీనారాయణబాధ వదిలించుకొనడానికి మార్గాలనుగురించి వాళ్ళు ఆలోచించుకొంటున్నారని సాక్షి తెలియజేశాడు అక్కడంటు పుస్తకాలను కాశీనీ, అప్పులు చెల్లించినట్లు రశీదులుపొంది, అమ్మట ఆయనను చంపివేయాలని, ఈపని యాభైరోజు శివరాత్రి ఉత్సవంలోపుగా పూర్తి కావాలని, వారు కుట్రపన్నినట్లు, ఉదయం కలెక్టరుబంగళాకు వెళ్ళి గతరాత్రి తానువిన్నదంతా ఎ కిష్టప్పకు చెప్పి, ఈ సంగతి ఎవరికీ తెలుపవద్దని హెచ్చరించినట్లు సాక్షి తెలియజేశారు

క్రాస్ పరీక్షలో సాక్షి తానుఎన్నికలలో మొదటిముద్దాయికి సహాయపడినట్లు చెప్పాడు ప్రాసిక్యూషన్ తరపున ఎ కృష్ణప్ప అనేసాక్షి జ్వాలా పెద్దిరెడ్డి సాక్ష్యాన్ని తాధృవపరచాడు దొమ్మీ నేరం జరిగిన మరుసటాడు తను 2వ ముద్దాయిని, 10వ ముద్దాయిని జీపులో వస్తుండగా కలుసుకున్నానని, 2వ ముద్దాయిని తిను ముందలించానని, అతను ఏమీ మాట్లాడకుండా వెళిపోయాడనిచెప్పాడు క్రాస్ పరీక్షలో తను, ఎలెక్షన్ సమయంలో మొదటి ముద్దాయియైన జి వెంకటరెడ్డికి ఎన్నికలలో సహాయం చేసినట్లు చెప్పాడు

డా॥ నరసింహార్య, డా॥ అన్నపూర్ణాదేవిగారలు, దొమ్మీ సందర్భంలో నామా లక్ష్మీనారాయణ ప్రభృతులకు కలిగిన గాయాల విషయం తెలిపారు నామాలక్ష్మీనారాయణకు ఒక ఎముక రెండుచోట్లవిరిగినట్లు చెప్పారు ఇక కంటాక్టు అడిటర్ యస్ వెంకట్రామన్, సాక్ష్యమిస్తూ, తను నామా లక్ష్మీనారాయణకు, 1 వ ముద్దాయికి స్నేహితుడనని, 1 వ ముద్దాయి ఎన్నికలప్పుడు తనను, నామా లక్ష్మీనారాయణవద్దకు తిరిగి మిత్రులవద్దకు ఎన్నికలలో సహాయపడమని తనచే చెప్పించుటకు ధర్మవరం తీసుకొనివెళ్లాడని, ఆ ప్రకారం తను వాళ్లతో చెప్పానని తెలియజేశాడు ఎ కిష్టప్పద్వారా, మొదటి ముద్దాయింట్లో జరిగిన కుట్రసంగతి తెలిసినట్లు ఆ విషయం పోలీసు సర్కిల్ ఇన్ స్పెక్టరుకు తెలియపరచినట్లు సాక్షి చెప్పాడు

ధర్మవరం తహసీల్దారు ఎస్ వెంకటేశకవి గారు తను సాక్ష్యంలో 8 వ ముద్దాయి అయిన మాల్యవంతగ్రామ ముసలవు కేలుపాందకుండా, మరొక కేసు భార్జీ ఒప్పగించకుండా 28-2-52 తేదీ లగాయతూ గైరు హాజరులో ఉన్నారని చెప్పారు. మేజిస్ట్రేట్ కోర్టు సమాస్తా కంకరప్పగారు ఎకిల నరసప్ప అను ముద్దాయిని జిల్లా ఆడిషనల్ మేజిస్ట్రేటుగారి యొదుట హాజరు పరచగా, మామూలు వ్యవహారకాండ అంతా జరిగిన తరువాతి అతనికి తుమూపణ యిచ్చినసంగతి తిరుపాత్యములో వివరించారు

జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి రేడియోలజిస్టు డా॥ నరసింహారావు గారు, ప్రాసిక్యూషన్ మొదట సాక్షియైన నామా లక్ష్మీనారాయణగారి చేతి ఎముకు విరిగినప్పుడు తీసిన ఫోటోలను ప్రొఫెసరావు 52 ఫిబ్రవరి 11 వ తేదీన 52 మార్చి 5 వ తేదీన జరిగిన రోడ్ ట్రాఫిక్ బోర్డు సమావేశముల మినిట్స్ను కోర్టులో పైలుచేశారు. కలవల రామయ్య జిల్లాబోర్డుసభ్యుడు కలవల రామయ్యగారు కుట్ర ఉద్దేశ్యాన్ని గురించి సాక్ష్యమిచ్చారు జొన్నసుబ్బారాయుడుగారు మొదటి ముద్దాయియింట విన్న సంభాషణగురించి, అతరువాత ఒక ముదాయి, దొమ్మీనాటి రాత్రి, కుట్రను అముల జరుపుటకు జీపులో వెళ్లిన విషయం వివరించారు

వసంత చెన్నప్ప, తను 11 వ ముద్దాయి వెంకట్రామప్ప నాకరువని శివరాత్రి కి నాలుగైదు రోజులు ముందు తిను తన యజమానితో కలిసి, మూడవముద్దాయి యింటికి వెళ్లానని, అక్కడి మిగతా ముదాయీలను చూచానని, వాళ్లందరూ భోజనానంతరం మూడవ ముద్దాయి తోటలోకి వెళ్లారని, అక్కడే ఎకిల నరసింహులు (అజ్ఞాతవు) గూడా ఉన్నాడని, తిను గేటులో కూర్చొని ముద్దాయిలందరూ, తను పన్నాగాన్ని పెరవేర్చవలసిన విధానంగురించి చర్చించుకొన్నారని, నామా లక్ష్మీనారాయణగారి నిడివడికి ఆటంకి కలిపెదుతుండవలసిందిగ, 6, 7, ముద్దాయీలను ఆదేశించడం జరిగిందని, ప్రాసిక్యూషన్ మొదటిసాక్షి నామా లక్ష్మీనారాయణగారిని దిహనం చేయడానికి, కొట్టడం గూడా సిద్ధంగా ఉండబడినదని సాక్ష్యమిచ్చాడు

విజయవాడ, ఫిబ్రవరి 2: అఖిల భారత కాంగ్రెసు సంఘ యువజన శాఖాధిపతి శ్రీహీరాలాల్ బోస్ ఈ నెల రెండవ వారంలో దక్షిణాదిపర్యటన చేస్తూ విజయవాడకు వస్తానని లేఖద్వారా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీతుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారికి తెలియజేశారని, ఆంధ్రలో పర్యటన కార్యక్రమ వివరాలు త్వరలో మే ప్రకటన కానలనని కాంగ్రెసు కార్యాలయం ప్రకటించింది. (స్వ వి)

రాజకుమారి అమృతకౌర్ గారి అధ్యక్షతను హైదరాబాదునందు జనవరి 29వ తేదీన జరిగిన కేంద్ర ఆరోగ్య సంఘ ప్రథమ సమావేశంలో డాక్టరు ఎ లక్ష్మణస్వామి ముదలియారుగారు ఉపన్యసిస్తున్న దృశ్యము. వారి కిపతల కూర్చొనియున్నవారు యం కె వెల్లోడీ, రాజకుమారి అమృతకౌరు, బూర్గుల రామకృష్ణరావు, పూల్బండే గాంధీగార్లు

విజయవాడ డ్రైనేజి స్కీము

ద్రవ్యసేకరణ విషయంలో మున్సిపాలిటీని ఎదుర్కొంటున్న సమస్యలు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఫిబ్రవరి 2 ఈ పట్టణంలో అమలుజరుపుటకు అలోచనలో ఉన్న అండర్ గ్రౌండు డ్రైనేజి స్కీమువల్ల ముందుగా గాంధీనగరం, పూర్ణానందపేట, ముక్త్యాలంపాడు, సత్యనారాయణపురం, గవర్నరుపేట, దుర్గాపురం, దుర్గాఅగ్రహారం, మొగలరాజపురంకు లాభం కలుగుతుందనీ అయితే లబ్ధిపేట, మాచవరం, కృష్ణలంకలకు మాత్రం ఈ స్కీములో లేవని తెలుస్తున్నది

ఈ స్కీము పూర్తి కావటానికి ఎనిమిది ఏళు పడుతుందనీ, మొదట రెండేళ్లలో పదిలక్షలూ, మిగతా సంవత్సరాలలో ఏడాదికి పదిలక్షలు ఖర్చు చేయవలసి ఉంటుందనీ ఇంజనీరు సూచించారట మొత్తం స్కీముకు 75 లక్షలు ఖర్చు అవుతుంది ఇదివరకు అమలులో ఉన్న పద్ధతి ప్రకారం మొత్తం ఖర్చులో సగం ప్రభుత్వం గ్రాంటుగా ఇవ్వటం, మునిసిపాలిటీలకు మిగతా సగం వంతు అప్పుక్రింద ఇవ్వటం ఆచారంగా ఉంది ఈ అప్పును 8½% వడ్డీతో 30 ఏళ్లమీద తీర్చాలి అయితే, ఇటీవల ప్రభుత్వం మునిసిపాలిటీ ఎంత భరిస్తుందో తెలుసుకుని, మిగతా మొత్తాన్ని గ్రాంటు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది పాత పద్ధతి ప్రకారమైతే విజయవాడ మునిసిపాలిటీ ఏడాదికి 1 లక్ష 90 వేలు అప్పుక్రింద తీరుస్తూ, మరో 90 వేలు దాకా మెయింటెనెన్సు పు ఖర్చు చేయవలసిరావచ్చట అంటే, మొత్తం ఏటా డ్రయినేజి స్కీము క్రింద దాదాపు 3 లక్షల 80 వేలుదాకా ఖర్చుకావచ్చు

ఈ మొత్తాన్ని మునిసిపాలిటీ ఎలా సంపాదించాలనేది చర్చనీయాంశం కొంతకాలం నుంచీ విజయవాడ మునిసిపాలిటీ 1% లేక 1¼% దాకా డ్రయినేజి పన్నును వసూలు చేస్తున్నదనీ, ఆ మొత్తాన్ని మరోవిధంగా ఖర్చు చేస్తున్నదనీ తెలుస్తున్నది ఈ పన్ను ద్వారా ఏడాదికి దాదాపు మునిసిపాలిటీకి 1 లక్ష 28 వేలుదాకా ఆదాయం వస్తున్నదట ప్రతిఏటా మురుగు కాలువ క్రింద దాదాపు 75 వేలు దాకా ఖర్చు ఉంటుందట అంటే దీనిలో మిగిలేది 58 వేలు మాత్రమేనని తేలుతున్నది అప్పుక్రింద, మెయిన్ టెనెన్సు ఖర్చుక్రింద కావలసిన 2 లక్షల 80 వేలుకు గాను 58 వేలే ప్రస్తుతపన్ను ద్వారా లభించవచ్చు

అంగుళల, రాబడికి సూచనలు చేస్తూ ఈ స్కీమువల్ల ముఖ్యంగా సౌఖ్యం పొందేవారినుంచి వెలకు రు 1-8 0 చొప్పున పన్నులు చేయాలనీ అలా కనక వెసులు ఉండేవారు దాదాపు 8000 దాకా ఉండవచ్చనీ, వారివల్ల ఏడాదికి దాదాపు 54 వేలు ఆదాయం రావచ్చనీ ఇంజనీర్లు పేర్కొన్నారట

అక్కడికి సుమారు ఒక లక్ష చిల్లర మాత్రమే పన్నుల ద్వారా వస్తుంది క్రమేపీ స్కీము అమలుజరుగు తున్నకొలదీ, మురుగు కాలువల మరమ్మతు చేసేవారి ఖర్చు, పాకీపనివారి ఖర్చు తగ్గడల మూలంగా కొంత సొమ్ము ఖర్చులో తగ్గటంవల్ల కూడ తీయవచ్చనీ, అంతే కాకుండా 800 ఎకరాల ఫామ్ ఈ మురుగుతో ఏర్పడగలదనీ, దానివల్ల ఎంతో ఆదాయం కావటానికి ఆస్కారమున్నదనీకూడా సూచించారని తెలుస్తున్నది

ప్రస్తుతం ఉన్న 40 ఎకరాల ఫామ్ వల్ల దానపాని విజయవాడ మునిసిపాలిటికి 17000 రూపాయలు ఆదాయం వస్తున్నట్లున్నది ఈ ప్రకారం చూస్తే 800 ఎకరాలకు దాదాపు ఏడాదికి 1 లక్ష 20 వేల దాకా రాబడి రావచ్చు

ఈ విషయాలన్నీ విజయవాడ మునిసిపాలిటీ రేపు సమావేశంలో కూలంకషంగా చర్చించి ఇంజనీరు లేఖకు సమాధానం పంపవలసి ఉన్నది.

విజయవాడలో ఇళ్లపన్నులు

తగ్గింపు కోరుతూ 8 వేల దరఖాస్తులు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఫిబ్రవరి 2 ఇటీవల ఇళ్ళపన్నులు హెచ్చు చేయటంవల్ల, తగించమని కోరుతూ మునిసిపల్ కమీషనర్‌కు 8 వేల దరఖాస్తులు వచ్చినవనీ, ఇప్పటికి సగం వరకూ విచారణ జరిగిందనీ మునిసిపల్ కమీషనర్ శ్రీ సూర్యనారాయణరావుగారు తెలియజేశారు

శ్రీ సూర్యనారాయణ రావు గారు ఎన్నికలు పూర్తిఅయిన దిగ్గరనుంచీ దాదాపు ప్రతివిత్యం రెండుపూటలా ప్రతి దరఖాస్తు దారునూ విచారిస్తున్నారు

విజయవాడ మునిసిపల్ పన్నులు రికార్డు కావలసినపుడు, పెక్కుమంది మునిసిపాలిటీ సిబ్బందిని వేయటం కన్నా రికార్డుల అధికారులకు అప్పగించాలని సూచిస్తూ దరఖాస్తులు పెట్టారనీ, చివరకు కృష్ణాజిల్లాకలెక్టరు ఇద్దరు డిప్యూటీ తాసిల్దార్లను నియమించటం జరిగిందనీ, వారు ఇంటింటికి వెళ్ళి లెక్కలు తయారు చేశారనీ తెలుస్తున్నది

పన్నులు తగ్గించాలని పెట్టిన పెక్కుమంది దరఖాస్తుదార్లు వివరాలు సేకరించకుండానే పన్నుల నిర్ణయం చేశారని ఆరోపించారనీ, ఈ విషయంలో చాలా అతిశయోక్తిగా పేర్కొనటం జరిగిందనీ, ప్రతి ఇంటిలో ఎవరెవరు అద్దెకు వున్నదీ కూడా వివరంగా అధికారులు పేర్కొన్నారనీ, ఏదో కొద్ది లోపాలున్నవారు సరిగానే చేసి ఉంటారనీ వీలున్నంతవరకూ తగ్గింపుకు పూనుకుంటున్నామనీ కమీషనర్ శ్రీ సూర్యనారాయణరావుగారు తెలియజేశారు

ప్రభుత్వ లెక్కల ప్రకారం ఉదాహరణకు ఏడాదికి రు 60 0 0 అద్దె చెల్లించేవారికి, మరమ్మతులకై 10% తగ్గించి, పన్ను విధించటం జరుగుతుందనీ, అంటే నెలకు రు 5/-ల అద్దె చెల్లించేవారు అరునెలకు రు 6 9-6 చెల్లించవలసివస్తుందనీ స్పష్టపరిచారు

ఈ దరఖాస్తులపరిశీలన ఈ నెలాఖరులోగా పూర్తికాగలదనీ, ఇంకా కౌన్సిల్ పన్నును అవసరమైతే తగ్గించవచ్చనీ కూడా అన్నారు

వ్యవసాయ కూలీల కనీసవేతనం

విజయవాడ, ఫిబ్రవరి 3: మద్రాసు ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు నిర్ణయించనున్న కనీస కూలీ పరిమాణం ప్రకారం ధాన్యం బస్తా పదిరూపాయిలు ఉంటే, రోజువారీ కూలీ రు 1-14 0 ఇవ్వాలని డాక్టరు కటికల మూజెస్ గారిఅధ్యక్షతన జరిగిన ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతుల పర్యవేక్షణ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు

ఈ సమావేశంలో వివిధజిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు

ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతుల సమాఖ్య కార్యాలయం పాలకొల్లులో ఉంచటానికి "సమశక్తి" అనే పార్టీపత్రికను ఫిబ్రవరి ఆఖరునుంచీ ప్రచురించటానికికూడా తీర్మానించారు

డాక్టరు కటికల మూజెస్ గారిని ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతుల సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నుకున్నారు శ్రీ ఎస్ వర్మ, వేమయ్య ఎమ్ ఎల్ సీ (ఉపాధ్యక్షులు), కంటా అరుణ కుమార్ (ప్రధాన కార్యదర్శి), ఎమ్ గనిరాజు (సంయుక్త కార్యదర్శి), కాడె రామస్వామి (కోశాధికారి), పి ఎస్ రావు, ఉర్లపాటి వెంకన్న, ఎస్ గోపాలరావుగార్లతో కార్యవర్గాన్ని అధ్యక్షులు నియమించుకున్నారు (స్వ వి)

రాష్ట్రవార్తలు

విజయవాడ

శ్రీ పాటిబండ్ల అప్పారావు అధ్యక్షతన ఎస్ కె పి వి హిందూ హైస్కూలులో "మానవ స్వత్వాల హక్కుల దినోత్సవం" జరిపారు బాలబాలికలు మానవ హక్కులను గురించి తమ అభిప్రాయాలను వెల్లడించారు.

శ్రీ ఎ వి నరసింహారావు "మానవ హక్కుల"ను గురించి వివరించారు కేమగిరిరావు గోపాలకృష్ణమూర్తి, పీతారాములుగార్లు "బుర్రకథ" చెప్పారు. "జనగణమన" గీతంతో సమావేశం ముగిసింది

తోట్రేడు

రాజమండ్రితాలూకా తోట్రేడులో శ్రీ గద్దె బుల్లెబ్బాయిగారి అధ్యక్షతన శ్రీ హితార్థిగారిచే స్థాపించబడిన "ఆంధ్ర బాలానంద విద్యాలయం"లో రెండవపారిగా జనవరి 27 వ తేదీన జరిగిన విద్యార్థి పోటీ ఎన్నికలలోమిస్టర్ దండమూడి వెంకటకృష్ణారావు 12 వోట్లల మెజారిటీతో విద్యాలయ విద్యార్థి నేతగా ఎన్నుకొనబడాడు అంతకు పూర్వం జరిగిన క్లాస్ లీడర్ ఎన్నికలలో కూడా మిస్టర్ వెంకట కృష్ణారావు క్లాసు లీడర్ గా ఏకగ్రీవంగా యెన్నుకొనబడ్డాడు

భీమవరం

సానిక పురపాలక ఉద్యోగుల సంఘ సభ్యులు, యీ నెల 22 వ తేదీ సమావేశమై, పురపాలక సిబ్బందిలో ఒకరగు పి సత్యనారాయణమూర్తి గారి అకాలమరణమునకు సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు కమీషనర్ ఆర్ రామానుజులు నాయుడు గారు మున్సిపాలిటీకి ॥ శ్రీ॥ పి సత్యనారాయణమూర్తిగారు చేసిన సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు

పిఠాపురం

ఈ పట్టణంలో శ్రీ వాసవ కన్యకాపరమేశ్వరీ ప్రతిష్ఠాపనోత్సవాలు యీ నెల 17 వ తేదీనుంచి 22 వ తేదీవరకూ జయప్రదంగా జరిగాయి శ్రీయుతులు కొత్తి కామరాజు, కొత్తలక్ష్మి వెంకయ్యగారలు ఈ ఉత్సవాల సందర్భంలో విశేషంగా తొడ్డాడు విద్వాన్ గజ్జి సత్యనారాయణ గుప్తగారు తిమ్మకవ్యకా పురాణంలో రసవత్తరమగు కొన్ని ఘట్టాలను చదివి వినిపించారు

బందరు

ఈ పట్టణ పత్రికా రచయితల సంఘంవారు, క్రితం ఆదివారంనాయింత్రం సమావేశమై, ప్రెస్ కమీషన్ ప్రశ్నావళిని, సమాధానములనుతయారు చేయుటకు సంఘ అధ్యక్షుడు ఎం శేషాచలం, ఉపాధ్యక్షుడు కె వి శ్రీనివాసన్, కార్యదర్శి బి బాగేశ్వరరావు గార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు ఫిబ్రవరి 15 వ తేదీనాటికి సమాధానములు తయారు చేయాలని ఈ ఉపసంఘమువారిని ఆదేశించడమైనది

బర్మాలో తిరుగుబాటు దారుల దౌర్జన్యాలు

రంగూన్, ఫిబ్రవరి 1: బర్మాలో ధాన్యం మహాసూలుమంచి ముమ్మరంగా జరుగుతున్నది ఈ తరుణం చూసుకొని తిరుగుబాటు దారులు మళ్లీ దౌర్జన్య చర్యలు ప్రారంభించారు గ్రామీణ ప్రాంతాలలో తుపాకులు చూపి బెదిరించి వారు ధాన్యం, డబ్బు తస్కరిస్తున్నారు ధాన్యం ప్రభుత్వానికి దక్కకుండా చేయడమే వీరి లక్ష్యం

నేపాలు పరిస్థితులు

పాట్నా ఫిబ్రవరి 1 నేపాల్ కాంగ్రెసు అధ్యక్షుడు బి పి కోయిరాలా, నేపాల్ మాజీ ఆరికళాఖాతా మంత్రి సువర్ణ మంషేర్ విన్నవించిన సమావేశమై, నేపాలు ప్రస్తుత స్థితిగతులను సమీక్షించి, యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంటుకు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతనుగూర్చి చర్చలు జరిపారు ఉభయులు ఈ ఉదయం ఇక్కడినుంచి విమానంమీద ఖాట్మాండుకు బయలుదేరారు.

నాణ్యము తెలిసినవారు వాడు సబ్బు

పరిశోధించి ఎన్నబడిన టానిక్ వెజిటబుల్ నూనెలతోను, మరియు తదితర పదార్థములతోను ప్రత్యేకముగా అత్యుత్తమమగు మార్పులేని శ్రేష్ఠతను కలిగి యుండునట్లు తయారైనది మిక్కిలి పెద్దదైన ఈ టాయ్‌లెట్ సబ్బు నురుగును వాడిన పిమ్మట ఆహ్లాదకరముగాయుండి ఎంతోనేపు సుగంధ పరిమళము విలిచి యుండును

గోద్రెజ్‌వారి శ్రేష్ఠమగు ఇతర వస్తువులు హెయిర్‌లాన్—యూరి కోన్—షేవింగ్‌స్టిక్—గుడ్డల సబ్బు (పొడుము)—సబ్బు ముక్కలు (ఫ్లేక్స్)

ఇతర సుగంధమును కోరువారికి గోద్రెజ్ నెం 2

జ్ఞాపకముంచుకొనుడు

మనోహరమైన ఈ సబ్బు పరిశుభ్రము లాభదాయకము అని శాస్త్రీయముగా రుజువు చేయబడినది

★ చూచుటకు గాజువలె నిష్కళంకముగా యుండు వస్తువులు పరిశుభ్రతనుగాని శ్రేష్ఠతనుగాని ఎంత మాత్రము సూచించనప్పటికీ కొన్ని సబ్బులను చూచి చాలా మంది పొరపడుచున్నారు

★ యునైటెడ్ స్టేట్స్ బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్ వారి సర్క్యులర్: "సబ్బులను పరీక్షించుటకు పద్ధతులు మూడవలు"

గోద్రెజ్ సోప్స్ లిమిటెడ్
బొంబాయి కలకత్తా మద్రాసు కొచ్చిన్ దిల్లీ అహమ్మదాబాదు హైదరాబాదు.

GET THE BEST

in Plow Performance

with JOHN DEERE EQUIPMENT



జాన్ డీర్ యంత్ర సాధనంతో ప్రశస్తంగా దున్నండి
జాన్ డీర్ ట్రస్ దక్షత్వపు నాగలితో మీకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలవంతిగా పని జరుగుతుంది
ఈ ట్రాక్టర్లు నాగళ్లు అధునిక డిజైనుసందు విశిష్టమైన తరగతికి చెందినవి ఈ నాగళ్లు అనితరమైన సరిక్రొత్త లక్షణములు గలిగినవి ప్రతి రకపు నేలకు ఎక్కువ శక్తి సామర్థ్యములతో వినియోగ పెట్టుటకుగాను జాన్ డీర్ వారిచే సాధనముగ నిర్మింపబడి అభివృద్

క్రీడారంగం

నేషనల్ బాడ్మింటన్ పోటీలలో దివాన్ పై సేథ్ గెలుపు

3 ఫైనల్సులో సుశీలారేగే విజయం

వెయిట్ లిఫ్టింగ్‌లో 4 కొత్త రికార్డులు

లక్నో, ఫిబ్రవరి 2 1951 నుంచీ బాడ్మింటన్ ఆటలో ఇండియా నంబర్ వన్ గాఉన్న ఎ ఎల్ దివాన్ ఈ వేళ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీలలో ఇదివరకు ఇండియా నంబర్ 2 గాఉన్నటి ఎన్ సేథ్ చేతిలో ఓడిపోయినాడు జాతీయ చాంపియన్ గౌరవాన్ని అందుకు నేందుకు ఉత్సాహంతో ఎంతో పట్టుదలతో ఆడారు కాని సేథ్ రెండు ఆటలలోనూ గెలిచాడు (15 12, 15 5)

దివాన్ ఆటలో చాలా తెలివితేటలు చూపించాడు డ్రాప్‌షాట్ కొట్టటంలోనూ, సర్వీసులోను నైపుణ్యం చూపించాడు కాని 24 సంవత్సరాల సేథ్ ప్రతిదానికీ జవాబిచ్చాడు అతడు ఎత్తివేసి బాల్ ఆటూడున్నదా అని పించింది రెండవ ఆటలో దివాన్ శరవేగం దెబ్బకాచుకుని పరిస్థితి జారిపోయి, చాలా పాయింట్లు తేడాతో ఓడిపోయినాడు త్రిలోక్ బాద్ సేథ్ ఉత్తరప్రదేశ్ వాడు

స్త్రీలలో సుశీలారేగే సామర్థ్యం

22 సంవత్సరాల బొంబాయి కాలేజి విద్యార్థిని మిస్ సుశీలారేగ స్త్రీల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ చాంపియన్ షిప్పులను సాధించింది సింగిల్సులో ఆమె ఢిల్లీ ప్రతినిధి మిస్ కృష్ణవంగియాను వోడించి (11 1, 12 11, రెండు గేములు కింద అంతర్ ఇన్ స్ట్రీయ పోటీలలో ఆమెచేతిలో తనకు లభించిన ఓటమికి బదులు తీర్చుకున్నది స్త్రీల డబుల్స్ మైనల్సు మిస్ కాథిట్ (బొంబాయి)తో కలిసి ఆమె విన్న గెలిచింది

ఈ వేళ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్సులో మిస్ సుశీలారేగ, ఫెరీరా బొంబాయి బొంబాయి ప్రతినిధులే అయిన మిస్ కాథిట్, సందూనాటేకర్‌లను ఓడించారు

పురుషుల డబుల్స్ ఫైనల్సులో ఈ వేళ దేవిందర్ మోహన్, హెచ్ ఫెరీరాలు సందూనాటేకర్, డి ఎస్ ఫోండేలను ఓడించారు(15-5, 15 6)

ఆలిండియా హార్డ్‌కోర్ట్ టెన్నిస్

బొంబాయి, ఫిబ్రవరి 2 జనవరి 31 నుంచీ ఇక్కడ జరుగుతున్న ఆలిండియా హార్డ్‌కోర్టు టెన్నిస్ పోటీలలో లీ కాండ్లి పోటీలు జరుగుతున్నవి మద్రాసు అంబర్ 2 ఆర్ కృష్ణన్ అతడి తండ్రి టి కె రామనాథన్‌లు సింగిల్సు, క్వార్టర్ ఫైనల్సులో ప్రవేశించారు

కలకత్తాలో ఏటా జరిగే లాన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలను బొంబాయి, మద్రాసు, బొంబాయిలో ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క చోట జరిగే హార్డ్ కోర్టు టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలను బట్టీ అఖిల భారత తిరగతులను నిర్ణయించటానికి ఆలిండియా లాన్ టెన్నిస్ ఎసోసియేషన్ నేడు మద్రాసు నిర్ణయించింది

వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త రికార్డులు

జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీలలో జరిగిన సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 4 కొత్త ఆలిండియా రికార్డులు కొల్పబడ్డవి పూనా ప్రతినిధి ఎం పి ఘూ లేఅందులో 8 రికార్డులను స్థాపించాడు అతడు మిడిల్ హెవీవెయిట్ తరగతిలో ప్రెస్, స్నాచ్, జెర్క్‌లతో వీటిని స్థాపించాడు

మిడిల్ హెవీవెయిట్- ప్రెస్ 31 ½, స్నాచ్ 195, జెర్క్ 260 మొత్తం 685½

లైట్ హెవీవెయిట్- ఇ రొజారియో- ప్రెస్ 195, స్నాచ్ 215 పౌ (-లిండియా రికార్డు), జెర్క్ 265 మొత్తం 675

హెవీవెయిట్- ఎస్ కె ఇరానీ 205, 195, 260, 660

మిడిల్ వెయిట్- ఎస్ బి ఇరానీ 195, 190, 240, 625

లైట్ వెయిట్- ఆర్ ఇ లింకన్ 165, 190, 220, 595.

బాంటం వెయిట్- ఎస్ కె ఆప్టే 165, 155, 195, 515

ఫెదర్ వెయిట్- ఎం బి నాడేకర్ది- 165 190 255, 610

ఖర్గపూర్ ఆటల పోటీలు

ఖర్గపూర్, ఫిబ్రవరి 1 జనవరి 26వ తేదీన వెస్ట్ ఆఫ్ బెంగాల్ సొసైటీ వారు ఇక్కడ 18వ ఆంధ్రా ఎథెలిటిక్ పోటీలను జరిపారు జంషెడ్పూరు (టాటానగర్ నుంచీ, ఇక్కడనుంచీ అనేకభాషల ప్రజలు వీటిల్లో పాల్గొన్నారు చాంపియన్ కప్పును టాటానగర్ ఆంధ్రా ఎథెలిటిక్ ఎసోసియేషన్ వారు సాధించారు ఈ ఛాంపియన్ కప్పును ఈ సంస్థ సాధించటం 8 సార్లు ఇది మూడవసారి స్వ వి

బిల్పాడాస - ఇండియా క్రికెట్ మొదటి ఇన్నింగ్స్‌లో వీక్స్ ప్రతిభ

బ్రిడ్జిటౌన్ (బార్బాడాస్), ఫిబ్రవరి 2: వెస్టిండీసులో పర్యటిస్తున్న ఇండియా క్రికెట్ జట్టుకూ, బార్బాడాస్ రాష్ట్రజట్టుకూ నిన్న ప్రారంభమయిన రోజులపోటీలో బార్బాడాస్ జట్టుతో వేళ మొదటి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లకు 606 పరుగులనుచేసి డిక్లేరు చేసింది వీక్స్ 258 పరుగులను చేశాడు ఇండియా మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించి ఆటముగింపు వేళకు 3 వికెట్లనష్టానికి 86 పరుగులు మాత్రం చేసింది

మొదటి ఇన్నింగ్స్ బార్బాడాస్ మార్షల్ (రన్ అవుట్) 25 హంట్ 29 వాల్కాట్ 51, వీక్స్ 258, విలియమ్స్ 60 అట్కిన్సన్ 51, గోర్డాన్ (అవుటు కాలేదు) 50, డెజీర 26, పోబిర్స్ (అవుటు కాలేదు) 7 ఎక్స్ ట్రాలు 24 మొత్తం 7 వికెట్లకు 606

ఇండియా బౌలర్లలో రాయ్ వీక్స్‌ను అవుటు చేశాడు అతడు 58 పరుగులకు 2, హజారే ఘడ్కార్ కన్నాయిరామ్ గాడ్కారీలు తలా ఒక వికెట్ నూ తీసుకున్నారు

ఇండియా ఆట 5, రాయ్ 4 హజారే (బాటింగ్) 5, మంత్రికర్ (బాటింగ్) 16, ఎక్స్ ట్రాలు 2, మొత్తం 2 వికెటుకు 32

మార్షల్ ఆప్టేనీ, బార్కర్ రాయ్ నీ బాల్ చేశారు

గోదావరి రీజియన్ స్కూళ్ల పోటీలు

బందరు, ఫిబ్రవరి 1: గోదావరి రీజియన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెకండరీ స్కూళ్ల పోటీ ఆటలు, పందెములు ద్వితీయ సంవత్సరమునకు బందరులోని హిందూకాలేజి హైస్కూలు ఆవరణలో జనవరి 30, 31 తేదీలందు జరిగినవి విశాఖపట్టణం, తూర్పు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలోని వివిధ సెకండరీపాఠశాలలవారు పోటీచేశారు శ్రీ డి యస్ రెడ్డిగారి పేర పోటీలలో పాల్గొనిన వ్యక్తులలో ప్రథమముగా వచ్చినందుకు బంగారు మెడలును పశ్చిమ గోదావరిజిల్లా పి సూర్యనారాయణ రాజుకు, రెండవవారిగా వచ్చిన పి జేవిడ్ లివింగుస్టన్ (పశ్చిమ గోదావరి) రెండవ బంగారు మెడల్సు బహుమతి చేయబడెను జిల్లా ఛాంపియన్‌షిప్పు బహుమతులలో తూర్పు గోదావరిజిల్లాకు (రన్నర్సు అప్) పశ్చిమ గోదావరిజిల్లాకు గెల్చినందుకు నివ్వబడినవి ఈ బహుమతులలో ప్రతి అయిటములోను ప్రథమముగా వచ్చినవారికి పట్టికలు గాక మెడల్సును నివ్వబడెను

కృష్ణా జిల్లాబోర్డు అధ్యక్షులు కాకాని వెంకటరత్నంగారు బహుమతులను పంచిపెట్టారు వివరములు దిగువ తెలుపబడినవి

100 మీటర్లు—(1) పి సూర్యనారాయణరాజు (ప గో) 2. పి యం మోహనరావు (తూ గో) బ్రాడ్ జంపు (1) సూకారాజు (తూ గో) 2 డి నారాయణ అప్పారావు (తూ కృ) 200 మీటర్లు 1 పి డి లివింగ్‌స్టన్ (ప గో) 2 యం పి హెచ్ సుబ్బరామయ్య (ప కృ) హైజంప్ 1 జి వి రెడ్డి (తూ గో) 2 పి సూర్యనారాయణరాజు, కె రామరాజు (ప గో) 100 మీటర్ హర్డిల్స్ 1 డి యస్ అప్పారావు (తూ కృ) 2 కె కామరాజు (ప గో) డిస్కస్ త్రో- యం కర్నసింగు (తూ గో) 2 పి సూర్యనారాయణరాజు(ప గో) బోల్ బాల్టు 1 యస్ కోదండ రామయ్య (తూ గో) 2 కె హుశేన్ 5 (ప కృ) షాట్ పుట్-1 యం కామ్యూల్ (తూ కృ) 2 ఆర్ యల్ ఏ భూపాలరావు (ప కృ) 400 మీటర్ల డాష్ 1 కె సోమన్న (ప గో) 2 పి డి లివింగ్‌స్టన్ (ప గో) హాప్, స్టాప్, జంప్-1 యం పి హెచ్ సుభాకరరెడ్డి (ప కృ) 2 పి డి లివింగ్‌స్టన్ (ప గో) జావెలిన్ త్రో-1 పి సుబ్బేశ్వరరావు (తూ గో) 2. యం, కర్నసింగ్ (తూ గో) 800 మీటర్లు 1 కె సోమన్న (ప గో) 2 కె రామరాజు (ప గో) 4×100 మీటర్ల రిలే 1 యస్ సూకారాజుపార్టీ(తూ గో)జి డి యస్ అప్పారావుపార్టీ (తూ కృ) ఈ పథకు స్కూళ్ల డివిజనల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి రంగారావుగారు అధ్యక్షతన వహించిరి స్వ వి

శ్రీ యస్ శంకరరెడ్డిగారు

మదరాసు, ఫిబ్రవరి 2 స్థానికపాలన మంత్రి శ్రీ బి యస్ శంకరరెడ్డి గారు 8 తేదీ బొంబాయి మెయిల్లో కర్నూలువెళ్లి అక్కడనుండి కారులో గూడూరువెళ్లుతారు. 5 తేదీ సంధ్యాల 6 తేదీ కంభం, మార్కాపురం చూచు కొని 7 తేదీ రెంగుగూరు మచిలీపట్నం పామర్రుజిల్లాలో కొత్తపల్లి వెళ్లి పంచాయతీబోర్డు మార్కెట్ భవనములకు శంకుస్థాపనచేస్తారు. విజయవాడలో మునిసిపలు ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనమునకు ప్రారంభోత్సవం చేసి 9 తేదీ మదరాసు చేరుతారు.

ఉత్తమ చిత్రాలకు సర్టిఫికెట్లు

డా॥ కేస్కర్‌కు విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 1 కళాప్రాశస్త్యమూ, సమాజక ప్రయోజనముల దృష్ట్యా ఉత్తమచలన చిత్రాలు మూడింటి చొప్పున ప్రతి సంవత్సరమూ ఎంచి బహుమతులనో లేక సర్టిఫికెట్లనో ఇచ్చే ఏర్పాటును భారత ప్రభుత్వం చేసినట్లయితే భారతీయ చలనచిత్ర నిర్మాణానికి ప్రక్రమమైనదో హదం లభించగలదని పిసి ఇన్ఫర్మేషన్ ఎసోసియేషన్‌వారు యూనియన్ మంత్రి డా॥ కేస్కర్ గారికిచ్చిన సమ్మాన సందర్భంలో ఎసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె రామనాథ్ గారు సూచించారు. సమ్మానం చేటి ఉదయం చిత్రాలాకీ ప్లే లో జరుపబడింది ఆలిండియా రేడియోవారు సినిమా పాటలను ప్రసారం చేసే విషయమై ప్రసంగిస్తూ, ఎటువంటిపాటలు అధికారులకు ఆమోదయోగ్యంగా ఉంటాయో తెలుసుకోడానికి గాను ఏయే చిత్రాలలో ఏపాటలను, ఏ ప్రయోజనాలను బట్టి ఎంచుకుంటారో ప్రభుత్వం తెలియచెయ్యడం అవసరమనిహుడా శ్రీ రామనాథ్ గారు అన్నారు.

సినిమా పరిశ్రమపై పన్నులను గురించి డా॥ కేస్కర్ గారు ప్రసంగిస్తూ ప్రభుత్వానికి విరుద్ధంగా ఆందోళన తీవ్ర విమర్శలను కొనసాగించినందువల్ల ప్రయోజనం లేదనీ, పరిశ్రమకు సంబంధించిన వారందరూ రాష్ట్ర ప్రభుత్వంతో, సహకారం నెరపగల వైఖరిని అవలంబించి రాష్ట్రప్రభుత్వం యొక్క సుముఖభావాన్ని సంపాదించి తమ తమ కష్టాలను వారిదృష్టికి తేవడం వల్ల పరిష్కారాలను పరిశ్రమించగోవాలనీ చెప్పారు వినోదాలపన్ను గురించి రాష్ట్రప్రభుత్వంతో కొనసాగించినట్లు డా॥ కేస్కర్ తెలిపారు

"పత్రికారచన ఒక పరిశ్రమ"

చలపతిరావుగారి ప్రసంగం

పూనా, ఫిబ్రవరి 1: భారతీయ పత్రికా రచయితల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎమ్ చలపతిరావు ఈ వేళ యిక్కడ మరాఠా వాణిజ్యమండలి వారు ఏర్పాటుచేసిన సమ్మానసభలో ఉపన్యసిస్తూ, పత్రికా రచనావృత్తిని గురించి దక్షిణాదిన తూర్పు కోస్తాలోనూ యింకాకొంత సమాజిక దృక్పథం శేషించివున్నా, ఇండియాలో ఈ వృత్తి నిస్సందేహంగా ఒక పరిశ్రమ అనీ అందులో పనిచేసే తమంతా పత్రికా రచనా కార్మికులమనీ, అన్నారు అమెరికన్ పత్రికలనుగూర్చి ప్రస్తావిస్తూ, ఆ దేశంలో వాణిజ్యం పరిశ్రమలు ఎంతో అభివృద్ధి చెందివున్న కారణంచేత, పత్రికలమీద వాటి ప్రాబల్యం చాలా అధికంగా వుందనీ ఆదేశం పత్రికలలో నూటికి 80 వంతులు భాగం వార్తలూ తక్కిన 70 వంతులలోగా ప్రకటనలు ఆక్రమించుకుంటున్నాయంటే అందుకు అక్కడి పారిశ్రామికాభివృద్ధే కారణం అనీ అన్నారు యూరోపీయ దేశాలలోను చైనాలోను పరిస్థితి యిట్లాకాక యిందుకు పూర్తిగా భిన్నంగావుంది పెకింగు కీపుల్స్ డైలీ, అడ్వర్టయిజ్మెంట్లు మితిమీరి వచ్చినప్పుడు వాటిని తిరస్కరించడం కూడాకద్దు క్రిందటి సంవత్సరం నేను చైనావెళ్లినపుడు అట్లా తిరస్కరించటం స్వయంగా చూచాను ఇండియాలో పత్రిక నిర్వహణం అంతా ప్రకటనలు సంపాదించటంమీద ఆధారపడి వుంటోందనీ, కాబటి పత్రికల అభివృద్ధిగూడా పారిశ్రామికాభివృద్ధితో ముడిపడివుందనీ శ్రీ చలపతిరావుగారు అన్నారు మనలో ఎందువల్లనో స్వదేశీయత్వం వచ్చిపోతోంది ఇది చాలా శోచనీయమైన విషయం అని ఆయన హెచ్చరిక చేశారు

వర్కింగ్ జర్నలిస్టులకు చలపతిరావుగారి హితవు

పూనా, ఫిబ్రవరి 1: వర్కింగు జర్నలిస్టులంతా ప్రెస్ కమీషనుకు తమ స్థితిగతులను తెలుపుకొని ప్రయోజనం పొందాలని అ భా వ జ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం చలపతిరావుగారు నేడిక్కడ అన్నారు

ఫెడరేషన్ వార్షిక మహాసభలో ఉపన్యసిస్తూ, ప్రజలు కూడా పత్రికలంటేనూ, ఆ సంబంధ సమస్యలంటేనూ తమకుగల అభిప్రాయాలను ప్రెస్ కమీషనుకు తెలపడం అవసరమనీ, వారి సహకారం పూర్తిగా లభిస్తుందనే తమ ఆశఅనీ చలపతిరావుగారన్నారు

జర్నలిజం ప్రమాణాలను కాపాడడంలోనూ, పెంపొందించడంలోనూ ఫెడరేషన్ తన పాత్రని నిర్వహిస్తుందనీ, ఈ విషయంలో మొదటినుంచీ కూడా తమ బాధ్యతను గుర్తెరిగి వున్నదనీ అన్నారు జర్నలిస్టులు ట్రేడ్ యూనియన్ పద్ధతిని అనుసరించాలనీ ఈరోజులలో ముఖ్యంగా పారిశ్రామికరంగంలో అదే సజావైన పద్ధతినీ, ప్రస్తుతం ఈ అభిప్రాయంతో ఏకీభవించనివారు కూడా క్రమేణ ఈ అభిప్రాయానికి వచ్చి బలపరచగలరని తమ ఆశఅనీ ఆయన అన్నారు జర్నలిస్టులు తమ సంఘాల సభ్యత్వం పెంచుకొని బలపడాలన్నారు.

అనంతపురం మున్సిపల్ బడ్జెట్: లక్షన్నర మిగులు

అనంతపురం, ఫిబ్రవరి 2: స్థానిక పురపాలక సంఘంవారు నిన్న వైర్కులో సుబ్బయ్యశెట్టిగారి అధ్యక్షతన జరిగిన ప్రత్యేకసమావేశంలో 52-53 సం॥ పు బడ్జెటు రివైజ్డు అంచనాలను 53-54 సం॥ రపు బడ్జెటు అంచనాలను ఆమోదించారు సెలవారీ 86/- లు అడ్డెమిందని యిర్లకు పన్నుమినహాయించాలని, ప్రస్తుతం అమలులో ఉన్న, ఒకప్రమాణపు పన్నువిధానానికి బదులు గ్రేడెడ్ ఎద్దతిన పన్నువిధానాన్ని అమలుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

కమీషనర్ జి వరసింహమూర్తి గారు బడ్జెట్ అంచనాలను ప్రదిపాదిస్తు 52 53 బడ్జెట్ రివైజ్డు అంచనాల ప్రకారం, సాధారణ ఎద్దు క్రింద ప్రారంభనిల్వ 1,80,674 రూ లనీ, ఆదాయం 389742 ఖర్చు 322150 రూ లు మిగింపునిల్వ 198266 రూ లని తెలియజేశారు 1953-54 బడ్జెట్ అంచనాలో ప్రారంభనిల్వ 1,98 266 ఆదాయం 865975 రూ లు, ఖర్చు 8,89 920 రూ లు పోగా మిగులు 164321 రూ లు

ప్రాథమిక విద్యాపద్దు వివరిస్తూ, 52 53 రివైజ్డుబడ్జెట్ ప్రారంభనిల్వ 2899, మిగింపునిల్వ 399 రూ లు ఆదాయం 43630 రూ లు ఖర్చు 46180 53 54 బడ్జెట్‌లో యీ పద్దు క్రింద ప్రారంభనిల్వ 399 రూ లు మిగింపునిల్వ 5639 రూ లు ఆదాయం 52760 రూ లు ఖర్చు 47520 అని కమీషనర్ చెప్పారు 53-54 బడ్జెట్‌ను వివరిస్తూ మున్సిపాలిటీకి ప్రధానంగా యీ దిగువ ఆదాయాధారాలను పేర్కొన్నారు:

ఆస్తిపన్ను వృత్తిపన్ను వగైరాలక్రింద 104372 రూ లు మోటారువాహనాల పన్ను రాష్ట్రంక్రింద ప్రభుత్వం యిచ్చే మొత్తం 15642 రు లు సెకండరీ విద్య 44500, ప్రజారోగ్యం 38400 రూ లు, లాభదాయకమైన యితర కార్యక్రమములు మీద 44000/- విద్యుద్దీపాలమీద 19000, నీటి సరఫరా డ్రైనేజి 85900 రూ లు

ఖర్చు వివరాలు: ఆఫీసు నిర్వహణకు 40250/ రోడ్లు, 28800/- కాలువలకు విద్య 49000/ ప్రజారోగ్యము, పారిశుధ్యము 108140, మార్కెట్ల మరమ్మతులకు 4900/- విద్యుద్దీపాలు 10620/ నీటి సరఫరా డ్రైనేజి 81000/-

బడ్జెట్ అంచనాలోని ముఖ్యాంశాలను తెలుపుతూ వైర్కుల సుబ్బయ్యశెట్టి గారు, రోడ్ల నిర్మాణానికి సంబంధించిన పంచవర్ష ప్రణాళికకు తదితర అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచుటకు బడ్జెటులో డబ్బు కేటాయించబడినట్లు చేప్పారు మున్సిపల్ ఆఫీసు భవనానికు 30 వేల రూ లు దుమ్ముగేలేరి రోడ్లకు 40 వేల రూ లు, రాజేంద్ర హైస్కూలు భవనమునకు 30 వేల రూ లు, కొత్త మిడిల్ స్కూలుకు 18 వేల రూ లు, పాయిఖానాలకు 8 వేల రు లు, మార్కెట్ కొత్తభవనాలకు 8 వేలు, మురుగుపారుదలకు 8 వేల రూ లు బీదల యింటికి 8 వేల రూ ల ప్రత్యేకింపబడినట్లు తెలియజేశారు

పెట్టుబడి పనులకు ఎక్కువ డబ్బు ప్రత్యేకించవలసిన వైర్కుల, కమీషనర్లను, కౌన్సిలర్లు అభినందించారు సినిమాహాలు పునర్నిర్మాణానికి ప్రత్యేకించిన డబ్బును, మున్సిపల్ ఆఫీసు భవనానికి కేటాయించినట్లయితే చాలా బాగుండునని సూచించారు కౌన్సిలర్ల సూచన అంగీకరింపబడిన పిమ్మట బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదించబడినది

మున్సిపల్ పరిపాలనానిర్వహణలో కౌన్సిలర్ల సహకారమునకు ఛైర్మన్ కృతజ్ఞత తెలిపారు

జనసంఘ్, హిందూ మహాసభల పట్ల కాశ్మీర్ ప్రభుత్వ వైఖరి

లోధియానా, ఫిబ్రవరి 1: జమ్మూ ప్రజాపరిషత్ ఉద్యమాన్ని పురస్కరించుకొని 'పరిస్థితి విచారణ' అనేది జరపటానికి భారతీయ జనసంఘ్, హిందూమహాసభల ప్రతినిధులను ఆహ్వానించేందుకు కాశ్మీర్ ప్రభుత్వం ఎన్నడూ సన్నద్ధంచదని కాశ్మీరు అభివృద్ధిశాఖ మంత్రి శ్యామ్‌లాల్ శరఫ్ నేడిక్కడ అన్నారు భారతీయులు మతతత్వవాదులు ప్రచారం చేసే ప్రవాదలను లక్ష్యపెట్టరాదని ఆయన అన్నారు అంతర్జాతీయ రంగంలో భారతదేశం పొందుతున్న ప్రసిద్ధినీ, ఈ దేశ స్వతంత్ర ధోరణినీ చూసి ఓర్వలేని బడా సామ్రాజ్యవాద దేశాలు కొన్ని ఈ స్వాతంత్ర్యానికి భంగం కలిగించేందుకు పుట్టలు పన్నుతున్నాయని కనుక ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో ఏ వ్యవస్థాపూడా దేశద్రోహంగా పనిచేయరాదనీ శరఫ్ అన్నారు

ఢిల్లీలో నల్ల జెండాల ప్రదర్శనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 జనసంఘ్ వలంటీర్లు కొన్నివందలమంది నేడు, జమ్మూలో శుక్రవారంనాటి కాల్పులకు నిరసనగా ఒక ప్రదర్శనం జరిపారు నల్లజెండాలు పుచ్చుకొని, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు వీరి ప్రదర్శనం ప్రారంభిం కాగానే, దానిని నిషేధిస్తూ జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువు చేశారు దానిమీదట ప్రదర్శనం ఆపుచేసి పోలీసులింది గా పోలీసులు వలంటీర్లను తోశారు. వారు విన లేదు. కాని దరిమిలాను జనసంఘ్ కార్యదర్శివచ్చి చెప్పగా విని వెళ్లిపోయారు

బాష్పవాయు ప్రయోగం

జమ్ము, ఫిబ్రవరి 1 తండా అనే దింబడినది

మున్సిపల్ పరిపాలనానిర్వహణలో కౌన్సిలర్ల సహకారమునకు ఛైర్మన్ కృతజ్ఞత తెలిపారు

డెలిగేట్ల ఎన్నికలో అక్రమాల విచారణ

పాట్నా, ఫిబ్రవరి 1: బీహారులో డెలిగేట్ల ఎన్నికలలో అక్రమాలు జరిగినట్లున్నా బిహారీ పభ్యులను అనేకమందిని కాంగ్రెసులో చేర్చుకున్నట్లున్నా ఇటీవల వచ్చిన ఆరోపణలను విచారించడానికి ఖుందూ భాయ్ దేశాయిగారిని జిల్లాకు ఒకరు చొప్పున ఇరవై 18 మంది యితర ప్రతినిధులను తాము పంపబోతున్నట్లు ఏ ఐ సి సి కార్యదర్శి అకర్వాల్ గారు ఐ సి సి సి కి వర్తమానించారు ఈ విచారణలో ఈ ప్రతినిధులతో కలిసి పనిచేసేనిమిత్తం ఐ సి సి జిల్లాకాంగ్రెసు కమిటీలను తలా ఒక ప్రతినిధిని నామినేట్ చేయవలసిందిగా ఆయన కోరారు దానిమీద ఐ సి సి వారు ఏ ఐ సి సి సూచించిన ఈ పద్ధతి లోనడ ఈ విషయమై కార్యవర్గం చేసిన తీర్మానాలకు విరుద్ధంగా వుందనీ, ఏ ఐ సి సి పర్యవేక్షణక్రింద ఏ సి సి యే దర్యాప్తు జరిపించాలని కార్యవర్గం అభిప్రాయంగా తాము భావిస్తున్నామనీ, ఏ ఐ సి సి కార్యాలయానికి సమాధానం పంపారు

పోట పెయ్యిమంది పైచిలుకు ప్రజలు స్థానిక రిపబ్లిక్ ఉద్యోగి ఒకనిని శిక్షణ పనులు చేయకుండా నిరోధింపబోగా పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి చెదర గొట్టారు

శుక్రవారంనాటి కాల్పులకు నిరసనగా నేడు జమ్ములోనూ, మరికొన్ని పట్నాలలోనూ హర్తాళ్ జరిగింది

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 3: నేడు బొంబాయి వెండి బంగారం మార్కెట్ సుధ్యాహ్నం ఒంటిగంటకు మూసివేయబడ్డది అప్పటి ధరలు:

వెండి(100 తు)	161-10-0
బంగారం (1 తు)	87-8-0
సూపరిన్	60-4-0
కలకత్తాధరలు	159-12-0, 88 14 0,
సూపరిన్	60-6 0.

మదరాసు ధరలు

మదరాసు ఫిబ్రవరి 3:

బంగారం-వెండి నేటిసుధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎడ్వర్టుబొమ్మ సేల్సుటాక్సుతో సహా	తు. 61-2-0
పెట్రోబంగారు తులం	తు. 89-2-0
మూస బంగారు	తు 87-14 0
వీసువెండి తులం100 కి రెడి	161 8 0
వెండి తులం 1-8	తు 1-10-6

వేరుశనగ:

(531 పౌ॥ 1-8 ఎక్సుతోపాటు గిడ్డంగులు మెషీన్ సేల్సుటాక్సుతో సహా)

కొత్త పరపు	తు 160-161
వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ బిలో8% (500పౌ) రెడి చిల్లరధర	తు 327-0-0
టెంకాయనూనె (87½ పౌనులు గల అంబుసూర్యు	తు 81-4-0
ఎం ఎస్ (బ్రాండ్ డబ్బా)	81-4-0
ఎవరెస్టు ,,	తు. 81-0-0

పసుపు ధరలు

ఉయ్యూరు	
ఎళాపురం	తు 92 0 0, 93-0 0
సీతానగర్	

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్య గారి వెంకటేశం)

హైద్రాబాద్, ఫిబ్రవరి 3:

బంగారం తు 1-8	108-8-0
వెండి 100 తు.	188-0-0
పసుపుపల్లా	50-66-0-0
పెసలు	64-0-0-65-7-0
కందులు	41-0-0, 46-0-0
మినుములు	60 0-0, 64-0-0
లంకెలు	53-0-0-58-8 0
ఉలవలు	28-8-0-29
కందిపప్పు పెద్దది	60 0-0 68
కందిపప్పు చిన్నది	56 0 0-57
పెసరపప్పు	68 84 0-0
మినప పప్పు	88 90
పేరుశెనగపప్పు	85 86
అనుదాలు	68 9 0
చింతపండు	52 8 0-91 8-0
మిర్చి	85-0-0-90 0-0
పసుపులు	46 49
సనియాలు	8-11-0-12 0-0
ఆవాలు	9 8-0-11 8-0
ఉల్లిగడ్డలు	13-0-0-18-0-0
నువ్వులు	80 0-0-90

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.